RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



19 జూన్ 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:17

### జీవితం అంతా డిజిటల్‌తో ముడి..డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యం

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జూన్ 18 గూగుల్ ఆవిర్భావం నుంచి ప్రపంచం మారిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు మన జీవితం అంతా డిజిటల్‌తో ముడిపడిపోయిందని, డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమైన అంశమని వివరించారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మన ఎకానమీ, గవర్నమెంట్ అన్ని డిజిటల్ అయ్యాయన్నారు. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ ఫస్ట్ ఛాయిస్ గా మారిందని, 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్‌గా మారుతుందని జోస్యం చెప్పారు. దేశ జిడిపికి తెలంగాణ 5 శాతం వాటా అందిస్తోందని, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలను చేపట్టామని, మహిళా సాధికారతకు గూగుల్ సహకారం ఆశిస్తున్నామని పేర్కొన్నారు.జీఎస్ఇసి హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని స్పష్టం చేశారు. గూగుల్ అనేది ఇన్నోవేటివ్ కంపెనీ అని, మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం అని, నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశామని రేవంత్ వివరించారు. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని, తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారని కొనియాడారు. తమ ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చామని రేవంత్ స్పష్టం చేశారు.

## సవాల్ గా మారిన సైబర్ సెక్యూరిటీ

## మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ (ఊఇఅ) ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు

మంత్రి మాట్లాడుతూ “భవిష్యత్తు కోసం ఎదురు చూడకూడదు. భావితరాల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తును నిర్మించాలి” అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పం. ఆ దిశగానే మా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందనిఅన్నారు.

తెలంగాణ “ఎథికల్ ఇన్నోవేషన్” లో ఇతర రాష్ట్రాలకు టార్చ్ బేరర్ గా దిశా నిర్దేశం చేస్తుంది. “మాగ్నెట్ ఫర్ గ్లోబల్ కేపిటల్ గా” ఎదిగింది. “మోడల్ ఆఫ్ ఇన్క్లూసివ్ డిజిటల్ గవర్నెన్స్” గా మార్గదర్శకంగా నిలుస్తుంది. హైదరాబాద్ అంటే ఒక నగరం కాదు. ఒక భవిష్యత్తు. 2024-25లో హైదరాబాద్ నుంచి రూ.2.68 లక్షల విలువైన ఐటీ/ఐటీఈఎస్ సేవలు ఎగుమతి అయ్యాయి. 40వేల మందికి కొత్తగా ఐటీ ఉద్యోగాలు లభించాయి. అంతర్జాతీయ టాప్ 10 టెక్ దిగ్గజ కంపెనీల్లో 7 ఇక్కడ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నాయని అన్నారు.గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్(జీఎస్ఈసీ) హైదరాబాద్ ఐటీ రంగాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని బలంగా విశ్వసిస్తున్నాను. విశ్వ యవనికపైహైదరాబాద్ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఈ కేంద్రం దోహదపడుతుందని నమ్ముతున్నా. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కే కొలదీ అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇంటర్నెట్ వినియోగం సవాలుగా మారింది.క్షణం అప్రమత్తంగా లేకపోయినా సైబర్ మోసాల బారిన పడే అవకాశముంది. తప్పుడు సమాచారంతో ముప్పు వాటిల్లే ప్రమాదముంది. ఈ ఉపద్రవం మన వ్యక్తిగత జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఈ ఏఐ యుగంలో సైబర్ సెక్యూరిటీ అనేది సవాలుగా మారింది. ఇలాంటి తరుణంలో భారత్ లో... అది కూడా హైదరాబాద్ లో ఆసియాలోనే మొదటి జీఎస్ఈసీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిమాణం. ఇప్పుడున్న పరిస్థితుల్లో అవసరమని అన్నారు."గ్లోబల్ సెక్యూరిటీ హబ్”గా ఈ కేంద్రం ఇంటర్నెట్ ను సురక్షితంగా వినియోగించేలా భారతీయుల్లో ముఖ్యంగా తెలంగాణ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. . హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు గూగుల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు. మా ప్రభుత్వ లక్ష్యం డిజిటల్ తెలంగాణ 2.0 మాత్రమే కాదు. “సేఫ్ డిజిటల్ తెలంగాణ 2.0” మా లక్ష్యం. అందుకు అనుగుణంగానే పాఠశాల స్థాయి నుంచే సురక్షిత ఇంటర్నెట్ వినియోగం పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ ప్రయాణంలో గూగుల్ మాదిరిగానే మిగిలిన టెక్ దిగ్గజ సంస్థలు తెలంగాణ తో కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా.

## సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

## -శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు సన్నిహితులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 18** :తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ శాఖ మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా. గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం కుటుంబ సమేతంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మినిస్టర్ ఛాంబర్ నం. 20, 21 అండ్ 22 లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, చెన్నూరు నియోజకవర్గానికి చెందిన పలు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి పూల బోకెలు అందించి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బుధవారం అధికారిక పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని కార్మిక వర్గ అభ్యున్నతితో పాటు, ఉపాధి అవకాశాల సృష్టిని లక్ష్యంగా తీసుకుని, పారదర్శకమైన పాలన అందిస్తానని ఆయన తెలిపారు.



# వచ్చే నెలలోనే స్థానిక ఎన్నికలు

# సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ

**హైదరాబాద్‌వారం..పది రోజుల్లో మంత్రి వర్గ సమావేశంలో తుది నిర్ణయం**

**కేబినెట్లో నిర్ణయం జరిగేదాకా బయట మాట్లాడొద్దని సూచన**

**బనకచర్లపై కేంద్రం దగ్గరే తేల్చుకుందామని వెల్లడి.**

**ఇందుకోసం బుధవారం గురువారం ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయం**




వచ్చే నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని, ఇందుకు సిద్ధంగా ఉండాలని మంత్రులకు సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. వారం, పది రోజుల్లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుందామన్నారు. స్థానిక ఎన్నికల విషయంలో కొందరు మంత్రులు చేస్తున్న ముందస్తు ప్రకటనలపై సీఎం అసహనం వ్యక్తంచేశారు. కేబినెట్?లో ఎలాంటి నిర్ణయం తీసుకోక ముందే ఎన్నికలపై మాట్లాడడం కరెక్ట్ కాదన్నారు. పైగా ఈ అంశం హైకోర్టులో ఉన్న విషయం గుర్తు పెట్టుకుంటే మంచిదని సూచించారు.

మంత్రులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేయకుండా.. స్థానిక ఎన్నికలపై ప్రకటనలు చేయడం ఏంటి? ముందు ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేస్తోందో చెప్పుకోవడంపై దృష్టి పెట్టండి, అంటూ సీఎం అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్కంట్రోల్ సెంటర్?లో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికలకు వెళ్లేముందు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుందన్నారు. లీగల్సమస్యలు వస్తే పార్టీ పరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలపై ముందుకు వెళ్లాల్సి ఉంటుందని మంత్రులకు సూచనప్రాయంగా తెలిపారు.

హైకోర్టులో స్థానిక ఎన్నికలపై ఇప్పటికే విచారణ కొనసాగుతోందని, అది త్వరలోనే క్లియర్ అవుతుందని సీఎం పేర్కొన్నట్టు తెలిసింది. ఈ నెల చివరి వారంలో కేబినెట్ సమావేశం ఏర్పాటుచేసి లోకల్బాడీ ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుందామని స్పష్టం చేశారు. ముందు సర్పంచ్ ఎన్నికలా? లేదంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలా? అనేదానిపై ఆ రోజే డిసైడ్ చేయాలనే అభిప్రాయానికి వచ్చారు.

**మంత్రులు పనితీరు మెరుగు పర్చుకోవాలి:**

మనది రైతు సంక్షేమ ప్రభుత్వం. ఈసారి వానాకాలం సీజన్ ముందే వచ్చినందున పెట్టుబడి సాయం కూడా ముందే ఇద్దాం. అందుకే రైతు నేస్తం కార్యక్ర మం ద్వారా రైతు భరోసాను కూడా సోమవారం నుంచే ప్రారంభించాం. అని మంత్రులకు సీఎం తెలిపారు. గతానికి భిన్నంగా ఈ సారి జూన్ నెల పూర్తయ్యేలోపే రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు చెల్లిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలను మంత్రులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మంత్రులు వారి శాఖల్లో అమలవుతున్న స్కీములు, ఇతర సంస్కరణలు, కార్యక్రమాలపై నెలవారీగా టార్గెట్లు పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం సూచించారు.

అప్పుడే పనితీరు మెరుగుపడుతుందన్నారు. డిపార్ట్మెంట్లలో ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేయాలన్నారు. కొత్తగా వచ్చిన ఇన్చార్జి మంత్రులతో.. ఆయా జిల్లాల మంత్రులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. జోడెడ్ల మాదిరి అభివృద్ధి పనుల్లో ముందుండాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇక ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం దగ్గరే తేల్చుకోవాలని డిసైడ్ అయినట్లు సీఎం మంత్రులకు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి తెలంగాణ అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తామని.. ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్మెంట్ కోసం కూడా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అపాయింట్మెంట్రాగానే ఆయనను కూడా కలుస్తామని సీఎం మంత్రు లకు వివరించారు.

**ప్రజా పాలన ప్రభుత్వం లో పంటలు వేసే కంటే ముందే**


**పంట పెట్టుబడి సహాయం**

**9 వేల కోట్లు విడదల చేసింది**

వార్తా 2 లో

## ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు హతం

## మృతుల్లో ఉదయ్, అరుణ





అల్లూరి రంపచోడవరం అడవుల్లో ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. పోలీసులు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు ఉదయ్, అరుణ మృతి చెందినట్లు సమాచారం. మృతులు మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు ఉదయ్, మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ. కాల్పుల్లో మరో మావోయిస్టు మృతిచెందినట్టు సమాచారం. పోలీసులు మూడు ఏకే-47 గన్లు స్వాధీనం చేసుకున్నారు.

## గాంధీ భవన్లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం



హైదరాబాద్ బుధవారం నాడు గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి బుధవారం గాంధీ భవన్లో జరుగుతున్న మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో ఈరోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డా. కల్వ సుజాత గుప్తా పాల్గొన్నారు. ప్రజలు, స్థానికుల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారం కోసం ఆయా శాఖ అధికారులతో మంత్రి మాట్లాడారు.

ప్రజాబలం

19 జూన్ 2025 గురువారం

# నరమేధంపై గ్రేటా తెగువ

హిట్లర్, ముస్సోలినీలను మించి నరమేధం సాగిస్తున్న నెతన్యాహు సర్కారుపై, దానికి సమస్త వనరులను కట్టబెడుతున్న అమెరికా తీరుపై ప్రపంచవ్యాప్తంగా యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. పసిబిడ్డలు, మహిళలనుసైతం శత్రువులుగా చూస్తూ సహాయ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన వారిని సైతం చంపుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం యువతను కదిలించివేస్తోంది. ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్, పాలస్తీనా సంతతికి చెందిన యూరోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమాహసన్‌తోపాటు పన్నెండు మంది యువ కార్యకర్తల బఅందం ఈ నెల ఒకటిన సిసిలీ నుంచి బ్రిటీష్ నౌక మాడ్‌లీన్‌లో గాజాకు బయల్దేరింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఆ స్థాయికి మించి 55 వేలమందికిపైగా అమాయ కులను, అందులోనూ అత్యధికంగా మహిళలు, చిన్నారులను ఇజ్రాయిల్ పొట్టన పెట్టుకుంది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ నాశనం చేసింది. ఇరవై లక్షలకుపైగా నివాసాలను భస్మీపటలం చేయడంతోపాటు డేరాల కింద తలదాచుకుంటున్న వారిని మాటిమాటికీ ఖాళీ చేయిస్తోంది. గాజాలోకి ఆహారం, ఇతర నిత్యావసరాలు తీసుకొచ్చే మానవతా సాయాన్ని సైతం అడ్డుకుంటోంది. పాలస్తీనా జాతి నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో మానవతా విపత్తులోకి నెట్టిన ఇజ్రాయిల్ దుర్మార్గం మత, జాతి ఉన్మాదులకు మానవత్వం ఉండదనడానికి మరో రుజువు.ఈ ఘాతుకాలన్నీ అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేయాలని, ఇజ్రాయిల్ సముద్ర దిగ్బంధనాన్ని ఛేదించి పిల్లల కోసం పాలు, ఆహార పదార్థాలు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర జీవనావసరాలను అందజేసేందుకు ఫ్రీడమ్ ఫ్లోటిల్లా ఆధ్వర్యాన బ్రిటీష్ నౌక మాడ్‌లీన్ బయల్దేరింది. గాజాకు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లోనే ఈ నౌకను ఇజ్రాయిల్ నిర్బంధించడం, సహాయం అందకుండా చేయడం అమానుషం. నిర్బంధంలోకి తీసుకున్న గ్రెటా థన్‌బెర్గ్‌తో సహా నలుగురిని స్వదేశాలకు పంపివేసింది. ఇజ్రాయిల్ నిర్బంధంలోనే ఉన్న మిగిలిన వారు స్వదేశాలకు వెళ్లడానికి నిరాకరించి, ఆందోళన చేస్తున్నారు. తనను, తన సహచరులను అంతర్జాతీయ జలాల్లో కిడ్నాప్ చేశారన్న గ్రేటా ఇజ్రాయిల్ అధికారులు తమ పట్ల వ్యవహరించిన అమానవీయమైన తీరు పాలస్తీనియన్ల వేదనతో పోలిస్తే లెక్కలోకి రాదన్నారు. దిగ్బంధనాన్ని ఛేదించడం దేశాల చట్టపరమైన బాధ్యత, మనందరి నైతిక బాధ్యత అన్న ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ఫ్రాన్సెసా అల్బనీస్ మాటలను లెక్కచేయని ఇజ్రాయిల్, అమెరికాల తీరు దుర్మార్గం. ఈ ప్రతిఘటన ద్వారా ఇజ్రాయిల్ నరమేధాన్ని మరోసారి అంతర్జాతీయ సమాజం ముందుంచిన గ్రెటా థన్‌బర్గ్ బృందం కృషి అభినందనీయం. ఇంతటి రాక్షసకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు నేటికీ అమెరికా వంత పాడుతూనే ఉంది. గ్రెటాకు కాస్త కోపం ఎక్కువనుకుంటా, ముందుగా ఆమె కోపాన్ని తగ్గించుకునే క్లాసులకు వెళ్లాలంటూ ట్రంప్ ఉచిత సలహా ఇచ్చారు. 'ఎముకలు క్రుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి! నెత్తురుమండే శక్తులు నిండే సైనికులారా రారండి' అన్న శ్రీశ్రీ 'మరో ప్రపంచం' పిలుపు యువతకు అభ్యుదయ మార్గానికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటుంది. అందువల్ల అటువంటి చచ్చు సలహాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఏమాత్రం ప్రభావితం చేయవు. ఇజ్రాయిల్ దుర్మార్గాలపై ఇటీవల అమెరికా గడ్డ మీద గర్జించిన యువ విజ్ఞాన వేత్త మేఘా వేమూరిని గుర్తు చేసుకోవడం అవసరం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజాలో విశ్వవిద్యాలయాలే లేకుండా పోయాయి' అంటూ తన భవిష్యత్‌ను సైతం పణంగా పెట్టి ప్రశ్నించిన ఆమె తీరు యువతకు స్ఫూర్తిదాయకం. పాలస్తీనాకు అనుకూలంగా మాట్లాడటమే నేరమన్నట్టు ప్రతిష్టాత్మక హార్వర్డ్ సహా పలు యూనివర్సిటీలకు నిధులను నిలిపివేస్తున్న, విద్యార్థులను విచక్షణా రహితంగా అరెస్టులు చేస్తూ, బేడీలు వేసి పంపిస్తున్న మితవాద ట్రంప్ పాలనలో భారత సంతతికి చెందిన మేఘా చూపినపాటి తెగువ చూపలేని మోడీ సర్కారు తీరు సిగ్గుచేటు. మనదేశంలో పెరుగుతున్న ఉన్మాదాన్ని ఆదిలోనే అడ్డుకోవడం ఎంత అత్యవసరమో ఇజ్రాయిల్ పరిణామాలు హెచ్చ రిస్తున్నాయి. దురాక్రమణదారైన ఇజ్రాయిల్ పట్ల సందిగ్ధ, బుజ్జగింపు ధోరణిని ఇప్పటికైనా కేంద్రం విడనాడాలి. అమాయకుల ఊచకోతను, యుద్ధ నేరాలను ఖండించాలి. సైనిక, భద్రతా సహకారాన్ని నిలిపివేయాలి. శతాబ్దానికిపైగా పాలస్తీనాకు అండగా నిలిచిన మనదేశ చారిత్రక వైఖరిని కొనసాగించాలి. కేంద్రంపై ఒత్తిడిని పెంచేందుకు సంఘీభావం కోసం ఇచ్చిన వామపక్షాల పిలుపునకు సమస్త ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు, పార్టీలు, శాంతికాముకులు మద్దతుగా నిలవాలి.

# ప్రజా పాలన ప్రభుత్వం లో పంటలు వేసే కంటే ముందే పంట పెట్టుబడి సహాయం 9 వేల కోట్లు విడదల చేసింది

## మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ 9 రోజుల్లో 70 లక్షల 11 వేల మంది రైతులకు కోటి 49 లక్షల ఎకరాలకు దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడదల అవుతున్నాయి. రోజువారీగా 9 రోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల పూర్తవుతుంది.రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మృగశిర కార్తె రాగానే ఏరువాక ప్రారంభం కావడంతోనే పంటలు వేసే సమయానికి పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా ను అందిస్తుంది.

అర ఎకరా నుండి మొదలు వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ప్రతి రైతుకు రైతు భరోసా నిధులు పడుతున్నాయి.

మొన్న రాజేంద్ర నగర్ వ్యవసాయ యూనివర్సిటీ నుండి కేబినెట్ సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి 2349 కోట్లు విడుదల చేశారు.

మంగళవారం మూడు ఎకరాల లోపు ఉన్న ప్రతి రైతు అకౌంట్ లో మొత్తం 1551.89 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి.

9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల అకౌంట్ లో రైతు భరోసా నిధులు జమ కానున్నాయి.

70,11,481 మంది రైతులకు 1,49,00637 ఎకరాలకు దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల అవుతున్నాయి

ఒక గుంట కూడా బీడు లేకుండా రైతులు వ్యవసాయం చేయాలి.

రైతులకు ప్రజా పాలన ప్రభుత్వం తరుపున శు భాకాంక్షలు

గతంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల రైతు భరోసా ఆలస్యం జరిగింది.

పంట వేసే సరైన సమయానికి ప్రభుత్వం రైతు భరోసా వేస్తుంది

రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ వడ్డీలు తెచ్చే పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది పంటలు వేసే సరైన సమయానికి పంట పెట్టుబడి సహాయం అందించాం

రైతులు వ్యవసాయం పై మంచి మెళుకువలు మార్చుకుని ఆర్థికంగా మంచి ఆదాయం వచ్చే వాణిజ్య పంటలు వేయాలి ముఖ్యమంత్రి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు వేదికల్లో రైతులనుద్దేశ్యించి ప్రసంగించారు.

హుస్నాబాద్ రైతులు వ్యవసాయం లో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్న

మన ప్రాంతంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు కొనసాగుతున్నాయి.

దేవుడి ఆశీర్వాదంతో ఈసారి మంచి వర్షాలు పడి పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలి

వ్యవసాయ పనుల్లో రైతులు చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న.

# కాంగ్రెస్ హయాంలోసెటిల్ మెంట్ లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయి - కేటీఆర్

సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు అరాచకాలు సృష్టిస్తున్నారు

కాంగ్రెస్ నేత భూమి కబ్జా చేయడం,పోలీసులు ఉల్టా కేసు పెట్టి వేధించడంతోనే

బీఆర్ఎస్ నేత కుంటయ్య ఆత్మహత్య

కుంటయ్య చావుకు కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

-న్యాయపోరాటం చేస్తాం

కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు,పెళ్లిల్లు చేయడంతో పాటు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

కుంటయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన కేటీఆర్



కాంగ్రెస్ హయాంలో సెటిల్ మెంట్ లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని విమర్శించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు.తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదుచేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు.సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు సెటిల్మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నేత భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య కుటుంబాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ సిరిసిల్లలో పరామర్శించారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేప్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు కేటీఆర్. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనిపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు.తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్దత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అన్నారు కేటీఆర్. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

ఈరోజు కుంటయ్య కి జరిగింది రేపు మరొకరికి జరగొచ్చన్న కేటీఆర్, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపుచేయాలన్నారు.ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కేటీఆర్ ప్రార్థించారు.

# కాంగ్రెస్ అంటేనే కరెంట్. కరెంట్ అంటే కాంగ్రెస్ భట్టి విక్రమార్క

ఖమ్మంగత వరదల్లో విద్యుత్ సిబ్బంది చాలా కష్టపడ్డారు. ఆ వరదల్లో , చీకట్లో అత్యంత వేగంగా విద్యుత్ పునరుద్ధరించిన విద్యుత్ సిబ్బందికి అభినందనలుని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం అయన విద్యుత్ అంబులెన్స్ లను ప్రారంభించిన తరువాత మాట్లాడారు. విద్యుత్ శాఖలో. పారదర్శకంగా పనిచేసే విధంగా మా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తున్నాం. అంతేకాదు విద్యుత్ సిబ్బందికి సంబంధించిన. అన్ని సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నాం. కరెంట్ కనపడదు. కానీ ముట్టుకుంటే చనిపోతాం .. అందుకే సేఫ్టీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ . రాష్ట్ర అభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడం ముఖ్యం అందుకే మా కాంగ్రెస్ ప్రభుత్వం. ఆటంకాలు లేని నిరంతర విద్యుతూ సరఫరా చేస్తుంది. కొంతమంది సరఫరాలో. కొంత రక్షణ చర్యలు తీసుకోకుండా మరణిస్తున్నారు....అందుకే కొన్ని రక్షణ నిబంధనలు ఏర్పాటు చేసి తప్పకుండా పాటించే విధంగా. చర్యకు తీసుకున్నామని అన్నారు.

దేశంలో ఎక్కడలేని విధంగా, అనుకోని పరిస్థితుల్లో విద్యుత్ సిబ్బంది మరణిస్తే. కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయించిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వంది . కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె కరెంట్ వుండదు అని ప్రతిపక్షం వారు ఆరోపించారు. వారికి నేను చెబుతున్నా కాంగ్రెస్ అంటేనే కరెంట్. కరెంట్ అంటే కాంగ్రెస్ . ముందు ఆది అర్థం చేసుకోవాలి బీఆర్ఎస్ నాయకులు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులు మొత్తం కాంగ్రెస్ ఏర్పాటు చేసినదే. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కటి పెట్టలేదు .మొదలు పెట్టిన వాటినుండి ఉత్పత్తి లేదు. మరి మీరు కరెంట్ ఎలా ఇస్తారు..కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతూ ఏర్పాటు చేసిన విద్యుత్ పాలసీ వల్ల మీరు కరెంట్ ఇవ్వగలిగారు.మరి మీ 10 సంవత్సరాల కాలంలో ఎటువంటి విద్యుత్ పాలసీ తీసుకోకుండా. భవిష్యత్ అంధకారం చేసింది మీరు.అందుకే ఇపుడు సమస్యలు వస్తున్నాయి. అయిన కాంగ్రెస్ విద్యుత్ కు అధిక ప్రాధాన్యత యిచ్చి ఎటువంటి ఆటంకం లేకుండా సరఫరా చేస్తున్నాం.రాబోయే కాలంలో విద్యుత్ వినియోగం పెరుగుతుంది అని దానికి అనుకూలంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. రాబోయే 2029- 30. వరకు గ్రీన్ ఎనర్జీ. ద్వారా 20 వేల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక సిద్ధం చేశాం ..

లక్షకోట్ల ప్రణాళికతో పని మొదలు అవుతుంది . 29 లక్షల పంపు సెట్స్ రైతులు వాడుతున్నారు. రైతుల తరపున 11,500 కోట్లు విద్యుత్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది ఉచిత విద్యుత్ పథకం గృహ జ్యోతి క్రింద కూడా విద్యుత్ శాఖకు 2293 కోట్లు ప్రభుత్వం కట్టింది. విద్యాసంస్థలకు . 198 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. మొత్తం ఉచిత విద్యుత్ పథకాల ద్వారా మొత్తం విద్యుత్ శాఖకు 13,992 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కడుతుంది. భవిష్యత్ లో వచ్చే అవసరాలు గుర్తించి. పక్కా ప్రణాళికలు రూపొందించడం జరిగింది . విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా,1912 టోల్ ఫ్రీ ఏర్పాటు చేసి సరఫరా పునరుద్ధరించడానికి,సంస్థల పరిష్కరించడానికి విద్యుత్ అంబులెన్స్ ఏర్పాటు చేశాం . వీటిలో ఇంజనీర్లు, ట్రాన్స్ఫార్మర్, నిచ్చెన,అన్నిరకాల పరికరాలు కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# మల్లారం గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం మల్లారం -2 గ్రామంలో నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలకు పౌష్టికాహారం, ఆటలు, పాటలు, కథలు, పరిశుభ్రత పై ప్రతిరోజు అవగాహన కల్పించడం, ఇంగ్లీష్, తెలుగు భాషలపై ప్రావీణ్యత కలుగజేయుట, ఆరోగ్య సంరక్షణ చేయుట, పచ్చని చెట్ల మధ్య అంగన్వాడి పాఠశాల ఉన్నందున పిల్లలకు ఆక్సిజన్ అందడం జరుగుతుంది. పిల్లల ఆరోగ్య విషయంలో బాధ్యత అంగన్వాడి నిర్వహిస్తున్న గ్రామాలలోని మూడు సంవత్సరాల పైబడి ఐదు సంవత్సరాలలోబడి ఉన్న ప్రతి పిల్లవాడిని అంగన్వాడీలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే బుధవారం రోజు వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేములవాడ రూరల్ మండల సూపర్వైజర్ సరిత, ప్రధానోపాధ్యాయులు రవి, అంగన్వాడీ టీచర్ కె. వాణిశ్రీ, మల్లారం అంగన్వాడి టీచర్ లక్ష్మ నరసవ్వ, ఆయా, ఆశా వర్కర్, ఏ ఎల్ ఎం ఎస్ సి సభ్యులు జ్యోతి రాణి, గ్రామాలలోని చిన్నపిల్లలు, తల్లులు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అనువంశిక రక్తరుగ్మత 'సికిల్ సెల్ అనీమియా'

తల్లితండ్రుల నుంచి సంక్రమించే జన్యులోప రుగ్మతగా "సికిల్ సెల్ రక్తహీనత" ప్రమాదకరంగా మారుతోంది. శరీర కణజాలానికి ప్రాణవాయువు, ఆక్సీజన్‌ను అందించే రక్తంలోని ఎర్ర రక్త కణాలతో కూడిన హీమోగ్లోబిన్ ఉపకరిస్తుంది. ఆక్సీజన్‌ను సరఫరా చేస్తున్న ఎర్ర రక్త కణాలు గుండ్రంగా, మృదువుగా, ఫ్లెగ్జిబుల్‌గా ఉంటూ రక్త నాళాల గుండా సులభంగా ప్రవహిస్తూ, మన ఆరోగ్యానికి పునాదులు వేస్తున్నాయి. సికిల్ సెల్ రుగ్మత బారిన పడిన వ్యక్తుల ఎర్ర రక్త కణాలు దృఢంగా, గట్టిగా, అంటుకునే గుణంతో, సి–ఆకారంలో కొడవలి లేదా సికిల్ ఆకారంలో ఉంటాయి. ఆ సికిల్ కణాలు రక్తనాళాల్లో సులభంగా ప్రవహించకుండా, త్వరగా చనిపోతూ ఉంటాయి. ఇలాంటి సికిల్ సెల్ రుగ్మత ఉన్న వారిలో దీర్ఘకాలిక రక్తహీనత, నొప్పులు, అవయవాలకు హాని, ఇతర తీవ్రమైన అనారోగ్యాలను కలిగిస్తుంది. దీనినే సికిల్ సెల్ రుగ్మతగా పిలవడం జరుగుతోంది. సికిల్ సెల్ రక్త రుగ్మత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, ముందస్తు పరీక్షలతో గుర్తించడం, వ్యాధిగ్రస్తుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం, రోగుల కుటుంబాల్లో ఆత్మ విశ్వాసం పెంచడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఐరాస ఆమోదంతో ప్రతి ఏట 19 జూన్ రోజున "ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం (వరల్డ్ సికిల్ సెల్ అవేర్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం ఇతివృత్తంగా "స్వీయ అనుకూల వాదంతో పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత గిరిజన తెగల్లో అత్యధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారుతోంది. 2011 వివరాల ప్రకారం 8.6 శాతం గిరిజన జనాభా లేదా 67.8 మిలియన్ల అభాగ్యులు సికిల్ సెల్ రుగ్మత బారిన పడ్డట్లు స్పష్టం అవుతున్నది. భారతదేశంలో యంపీ, ఛత్తీస్‌ఘడ్, ఝార?ండ్, ఒడిసా, గుజరాత్, మహారాష్ట్ర లాంటి 17 రాష్ట్రాలు/యూటీల్లో అధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు కనిపిస్తున్నారు. వ్యాధి తీవ్రతను గుర్తించిన భారత ప్రభుత్వం "జాతీయ సికిల్ సెల్ రక్తహీనత నిర్మూలన మిషన్"ను తీసుకోని 2047 నాటికి ఈ వ్యాధిని నిర్మూలించడానికి పథక రచన చేసి అమలు పరుస్తున్నారు. ఈ మిషన్‌లో భాగంగా 2026 నాటికి 7 కోట్ల గిరిజనులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి కృషి జరుగుతోంది.జన్యువుల్లో మ్యుటేషన్ లేదా ఒకదానితో మరొకటి మార్పు చెందడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తిలో లోపం జరుగుతుంది. తల్లితండ్రులు ఇద్దరిలో ఇలాంటి జన్యు లోపాలు ఉన్నట్లు అయితే వారి సంతానానికి కూడా సికిల్ సెల్ రుగ్మత సంక్రమిస్తుంది.తల్లితండ్రుల్లో ఒక్కరికి మాత్రమే జన్యు లోపం ఉన్నట్లైతే పిల్లల్లో జన్యు లోపాలు కనిపించినప్పటికీ రోగ లక్షణాలు మాత్రం కనిపించకపోవచ్చని తెలుసుకోవాలి.సికిల్ సెల్ వ్యాధులు (హీమోగ్లోబిన్–ఎస్ఎస్, ఎస్ఐ, ఎస్ బీటా–తలసేమియా లాంటివి) పలు రకాలుగా ఉంటాయని, వీటిని త్వరగా గుర్తించడం వల్ల వ్యక్తుల జీవితాల్లో ఆరోగ్యాలను పెంచవచ్చని, ఆరోగ్య సురక్ష గొడుగు పట్టవచ్చని తెలుసుకోవాలి.

# స్థానిక సంస్థల ఎన్నికలు: బీసీ రిజర్వేషన్ల సంక్లిష్టం

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరోసారి సమీపిస్తున్న వేళ, బీసీ రిజర్వేషన్ల అంశం రాజకీయ, న్యాయ, సామాజిక వేదికలన్నింటినీ కలకలం రేపుతోంది. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన "బీసీలకు 42% రిజర్వేషన్" హామీ, ఇప్పుడు కార్యరూపం దాల్చే దశకు వచ్చినపుడు అనేక ప్రశ్నలు, సందేహాలు, అడ్డంకుల మధ్య దూసుకు పోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి సమగ్ర చర్చకు దారి తీసింది. తెలంగాణలో ఇటీవల ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో బీసీలకు స్థానిక సంస్థల స్థాయిలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టంగా ప్రకటించింది. ఈ హామీ సామాజిక న్యాయ పరిరక్షణలో కొత్త ఒరవడి తీసుకు రాగలదా? లేక మరొకసారి రాజకీయ వాగ్దానంగా మిగిలి పోతుందా? అన్న ప్రశ్నలు ప్రజాస్వామ్య పరిరక్షక వర్గాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. భారత రాజ్యాంగం 73వ, 74వ సవరణల ద్వారా దేశంలో ప్రజాపాలన వికేంద్రీకరణ దిశగా పదునెక్కింది. గ్రామ పంచాయతీ నుండి మహానగర పాలక సంస్థల వరకు ఎన్నికల ద్వారా ఏర్పడే స్థానిక సంస్థలకు సముచితంగా ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోవడంలో సామాజిక న్యాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయ ప్రాతినిధ్యాన్ని గట్టి చేయాలనే ఆవశ్యకత రాజ్యాంగమే గుర్తించింది. అయితే ఈ రిజర్వేషన్ల అమలులో అనేక అనిష్టపరిణామాలు, న్యాయ సవాళ్లు, రాజకీయ లబ్దిపరచుకునే ప్రయత్నాలు దర్శనమిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశం అత్యంత సంక్లిష్టంగా రూపాంతరం చెందింది. రాష్ట్రానికి రాష్ట్రానికి బీసీ వర్గీకరణలో భిన్నత ఉంది. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎటువంటి స్థితిలో ఉన్నారన్నదానిపై సమగ్ర అధ్యయనం చేయకుండానే వాటికి కోటాలను ఖరారు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక తీర్పుల్లో బీసీలకు రిజర్వేషన్ అమలులో మూడు ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఒకటి – శాస్త్రీయంగా సేకరించిన డేటా ఆధారంగా బీసీల వెనుకబడిన స్థితిని నిర్ధారించాలి. రెండు –రిజర్వేషన్ల ప్రభావం ప్రజాస్వామ్య సమతుల్యంపై ఎలా ఉంటుందో పరిశీలించాలి. మూడవది – మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. ఈ నిబంధనల మధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ హామీ రాజ్యాంగ బద్ధతకు అనుగుణమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంఖ్య సుమారు 50 శాతం వరకు ఉన్నదని కొన్ని సర్వేలు సూచించినా, రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయంగా ధృవీకరించిన డేటా ఇప్పటికీ అందుబాటులో లేదు. 2010లో సుప్రీంకోర్టు మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఇచ్చిన తీర్పులో, లెక్కించ తగిన డాటా లేకుండా రిజర్వేషన్లు ఇవ్వడం సబబు కాదని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆధారంగా ఇటీవలే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లపై ఎన్నికల ప్రక్రియ నిలిపివేయబడ్డ సందర్భాలు ఉన్నాయి. అదే బాటలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బీసీ రిజర్వేషన్ల గడిచిన అనుసరణలు సైతం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు ముందు ఆయా న్యాయ మార్గదర్శకాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటు బీసీ వర్గాలు మాత్రం 42 శాతం హామీ అమలుపై స్పష్టత కోరుతున్నాయి. దశాబ్దాలుగా స్థానిక సంస్థల రాజకీయాల్లో బీసీ వర్గాల అధికార ప్రాతినిధ్యం పెరిగినప్పటికీ, వాటిలోనూ కొద్ది వర్గాలకే పదేపదే అవకాశాలు లభిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. బీసీల్లోని వివిధ ఉపవర్గాలకు న్యాయం జరగాలంటే, రిజర్వేషన్లలో శ్రేణీకరణ అవసరమని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రోహిణీ కమిషన్ నివేదిక ప్రకారం, బీసీల్లో 15 శాతం వర్గాలే దాదాపు 80 శాతం రిజర్వేషన్‌ను వినియోగిస్తున్నాయని తేలింది. ఈ వాస్తవాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ పెంపునే కాకుండా, ఆ రిజర్వేషన్ పంపిణీ పద్ధతి పట్ల కూడా స్పష్టత అవసరం. ఇంకా మరో సమస్య ఏమిటంటే, బీసీ రిజర్వేషన్ల అమలును స్థానిక రాజకీయ నాయకులు, పార్టీలు నియంత్రిస్తున్న విధానం. వాస్తవంగా సామాజికంగా వెనుకబడిన వారికి అవకాశం రావాల్సిన చోట, పార్టీ అధినేతల బంధువులు, అనుచరులు, అదే వర్గానికి చెందినవారే పదే పదే పదవులను అధిష్టించడ మవుతోంది. దీని వలన అసలు రిజర్వేషన్ ఉద్దేశానికి విరుద్ధంగా సామాజిక సమానత్వం దెబ్బతింటోంది. ఇక కాంగ్రెస్ హామీపై వస్తున్న విమర్శల్లో ఒకటి – ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి స్పష్టమైన అమలుక్రమాలు లేకపోవడమే. బీసీ రిజర్వేషన్ 42 శాతం చట్టంగా అమలవ్వాలంటే అసెంబ్లీలో చట్టం చేయడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న మహిళా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తంగా 50 శాతం మించకుండా ఉండాలన్న రాజ్యాంగ పరిమితిని ఎట్టి పరిస్థితుల్లోనూ మించలేము. అటువంటి పరిస్థితిలో బీసీలకు అదనంగా రిజర్వేషన్ ఇవ్వాలంటే, కేంద్ర రాజ్యాంగ సవరణల సహకారం కూడా అవసరమవుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశం కేవలం సంఖ్యల గణితం కాదనే విషయాన్ని గుర్తించాలి. ఇది శతాబ్దాల నాటి అసమానతల పరిహార యత్నం. ప్రజాస్వామ్యంలో ప్రతినిధిత్వం కేవలం ఓట్ల మీద ఆధారపడి ఉండకూడదు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రిజర్వేషన్ లక్ష్యం. కానీ ఆ లక్ష్యాన్ని ఆచరణలో అమలు చేయాలంటే, సమగ్ర డేటా, శాస్త్రీయ పద్ధతులు, పారదర్శక విధానాలు, రాజకీయ సంకల్పం అవసరం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ బీసీ వర్గాలకు ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చించాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బీసీ జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు – సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవసరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొన గలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బీసీల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బీసీ రిజర్వేషన్ల అంశం పై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజిక న్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి నిర్దేశకంగా నిలవాలి. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయాన్ని సమగ్రమైన నైతికతతో స్థాపించడమే ఈ వ్యవస్థకు గౌరవం తీసుకురావగల మార్గం.

# గణిశాస్త్ర మేధావి బ్లేజ్ పాస్కల్

అన్ని వయసులవారూ నేడు వాడే చిన్ని యంత్రం కాలుక్యులేటరు. కూడికలు, తీసివేతలు, హెచ్చ వేతలు, భాగహారాలు ... ఒకటేమిటి, లెక్కల్లో వచ్చే ప్రతి అంశాన్నీ అతివేగంగా పరిష్కరించి తెరమీద చూపిస్తుంది. ఇది విద్యార్థులకు, వ్యాపార సంస్థలకు, అనేకులకు అనేక విధాలుగా ఉపయోగ పడుతుంది . దీన్ని కనుగొన్నశాస్త్రజ్ఞుడే బ్లెయిస్ పాస్కల్. పాస్కల్ (జూన్ 19, 1623 – ఆగష్టు 19, 1662) పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త. ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రజ్ఞుడు, ఆధ్యాత్మిక తత్వవేత్త. బ్లేజ్ పాస్కల్ జూన్ 19, 1623 న ఫ్రాన్స్ యొక్క దక్షిణ –మధ్య ప్రాంతంలో ఆవర్నే ప్రాంతంలో క్లెర్మాంట్‌లో జన్మించాడు. ఈ ప్రాంతం ఉంది. చిన్న వయసులోనే మరణించిన గణిత మహా మేధావి. ఫ్రాన్స్‌కి చెందిన పాస్కల్ 7 యేండ్ల వయస్సు నుండే జామెట్రీ పట్ల విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్య పరచే వాడట, 12 ఏళ్ళ వయస్సులోనే ఒక త్రిభుజం లోని మూడు కోణాల మొత్తం రెండు లంబకోణాల మొత్తానికి సమానంగా ఉంటుందనే సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టాడు. దీంతో ఈయన తండ్రి పాస్కల్ ను గణితం చదవడానికి ఎక్కువగా ఆసక్తి చూపాడు. అందరూ వేనోళ్ళ కొనియాడుతున్న "యూనివర్సల్ థీరం ఆఫ్ జామెట్రీ" పాస్కల్ రూపొందించినదే. పదహారేళ్ల వయసులో శంఖు పరిచ్ఛేదాల గురించి గొప్ప వ్యాసం రాసి మహామహా గణితవేత్తలే ముక్కున వేలు వేసుకునేట్టు చేశాడు పాస్కల్. ఆ కృషిలో బయట పడ్డదే పాస్కల్ సిద్ధాంతంగా తరువాత పేరు పొందింది. శంఖు పరిచ్ఛేదంలో అంతర్లిఖితమైన ఏదైనా షడ్భుజి యొక్క అభిముఖంగా ఉండే అంచులని కలుసుకునే వరకు పొడిగిస్తే, ఆ మూడు జతల అభిముఖ అంచులూ కలిసే మూడు ఖండన బిందువులూ ఒకే సరళరేఖలో ఉంటాయి. ఈ సిద్ధాంతం ప్రకారం... షడ్భుజి ఆరు భుజాలు (లేదా బాహువులు) గల బహుభుజి. ఆ భుజాలు సమానంగా ఉండనక్కర్లేదు. ఆరు భుజాలు ఉన్నాయి గనుక ఒకటోది, నాలుగోది అభిముఖంగా ఉంటాయి. అలాగే 2–5, 3–6 జతల భుజాలు కూడా అభిముఖంగా ఉంటాయి. ఈ అభిముఖంగా ఉండే భుజాల జతలని పొడిగిస్తే ఎక్కడో అక్కడ కలుస్తాయి. అలా వచ్చిన మూడు ఖండన బిందువులు ఒకే సరళ రేఖ మీద ఉంటాయని సిద్ధాంతం చెప్తుంది. పాస్కల్ సిద్ధాంతం 1639 లో ప్రచురించ బడింది, "ది కోనిక్స్ ఎస్సే". పాస్కల్ యొక్క ఆధ్యాత్మిక షడ్భుజి అని పిలుస్తారు. ఆయనకు 17 ఏళ్ళు వచ్చినప్పుడు ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డెస్ కార్టెస్ ఆయనలో ఒక గొప్ప మేధావిని చూసి ప్రశంసించాడు. అంతటి సమర్ధుడు బ్లెయిసీ పాస్కల్. పాస్కల్ త్రిభుజం గురించి, దాని లక్షణాల గురించి 20ఏళ్ళ వయసుల ఓ పుస్తకం రాశాడు. పాస్కల్ జీవితమంతా ఫ్రాన్స్ లోనే గడిచింది. ఆయన తండ్రి అక్కౌంటెంట్ గా పని చేసేవాడు. రాత్రీ పగలూ లెక్కలు చేసేవాడు. తండ్రి పడుతున్న కష్టం చూచి పాస్కల్ లెక్కలు చేసే యంత్రాన్ని రూపొందించాడు. ఈ కాలిక్యులేటింగ్ మెషిన్ కూడికలు, తీసివేతలు, గుణింతాలు, భాగహారాలు వంటివి చేసిపెట్టేది. ఆ మెషీన్ పాస్కల్ తండ్రికి ఎంతగానో ఉపయోగపడేది. అయితే ఈ యంత్రాన్ని తయారు చేయటానికి ఎవరూ ముందుకు రాలేదు. కారణం దానికయ్యే ఖర్చు ఎక్కువ కావటమే. అయినప్పటికీ చాలా కాలం తరువాత 1892 విల్లియం బరగ్స్ అనే అమెరికన్ పాస్కల్ నమూనాను ఆధారంగా చేసుకునే ఓ కాలిక్యులేటింగ్ మెషీన్ రూపొందించాడు. పాస్కల్ సూత్రం తెలియని విద్యార్థి ఉండరు. ద్రవ పదార్థంలో ఏదైనా ఒక బిందువు వద్ద పీడనాన్ని ఉపయోగించడం జరిగితే ఆ పీడన ప్రభావం ఆ ద్రవ పదార్థం అన్ని పైపులకు సమానంగా విస్తరిస్తుంది. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని సిరెంజ్ ని, హైడ్రాలిక్ ప్రెస్ ను, హైడ్రాలిక్ బ్రేక్ ను రూపొందించటం జరిగింది. పాస్కల్ ఒక త్రిభుజాన్ని కూడా నిర్మించాడు. దీన్ని పాస్కల్ త్రిభుజం అంటారు. ఈ త్రిభుజం సహాయంతో ప్రాబబిలిటీ సమస్యలను సునాయాసంగా చేయవచ్చు. 1643 లో చేసిన గణిత శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త ఎవాంజెలిస్టా టోరిసెల్లి రూపొందించిన ప్రయోగాలను పునరావృతం చేశాడు.1646 నుండి పాస్కల్ శూన్యతను తనిఖీ చేసే ఎంపికలను అధ్యయనం చేయడానికి తనను తాను అంకితం చేసుకున్నాడు. 1653 లో పాస్కల్ వాతావరణ పీడనం గురించి ఒక గ్రంథాన్ని ప్రచురించాడు. హైడ్రో స్టాటిక్స్ అంశం చాలా వివరణాత్మక రీతిలో అభివృద్ధి చేయబడిన మొదటి గ్రంథంగా ఇది పరిగణించ బడుతుంది. పాస్కల్ శాస్త్రవేత్త మాత్రమే కాదు. తత్వవేత్త కూడా. రచయిత కూడ, మతపరమైన పుస్తకాలను ఎన్నింటినో రాసాడు. జామెట్రీ, ప్రాబబిలిటీ, హైడ్రోస్టాటిక్స్, ఎంటగ్రల్ కాలిక్యులస్ ౨ అంశాల మీద ఎన్నో విలువైన పరిశోధనలు చేశాడు. పాస్కల్ ప్రధాన రచనలు పాస్కల్ యొక్క సిద్ధాంతం, పాస్కలిన్, శూన్యత యొక్క ఉనికి లేదా వాతావరణ పీడనంపై ప్రయోగాలు. 1659 లో తీవ్ర అనారోగ్యం పాలై, పాస్కల్ 1662 లో కన్ను మూశాడు. మొదటి కాలిక్యులేటర్ నుండి మొదటి ప్రజా రవాణా సేవ వరకు ఆవిష్కరణలతో అతను చిన్న వయస్సు నుండే ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చాడు. ఆయన వెలువరించిన శాస్త్రీయ వాస్తవాలు మాత్రం ఎంతో మందికి మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

## యోగా డేకు భారీ బందోబస్తు విశాఖ నగర పోలీస్ కమిషనర్

విశాఖపట్నం వరల్డ్ యోగా డే వేడుక కు 5 లక్షలు మంది పాల్గొంటారు. అందుకు తగ్గ ఎర్పాట్లు చేస్తున్నామని విశాఖ నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి అన్నారు. బుధవారం నుంచి 21 వ తేదీ సాయంత్రం వరకు విశాఖలో ట్రాఫిక్ ఆంక్షలున్నాయి. ఎన్ టి ఆర్ సర్కిల్ నుంచి పార్క్ హోటల్ వరకు బీచ్ రోడ్ వాహనాల రాకపోకలు ఆంక్షలు ఉంటాయి. బీచ్ రోడ్ లో నగర వాసులు అల్టర్నేటివ్ మార్గాలు వినియోగించాలని అన్నారు. పార్క్ హోటల్ నుంచి భీమిలి బీచ్ వరకు వాహన రాకపోకలు ఆంక్షలు ఉంటాయి. వేడుకకు విజయనగరం నుంచి వచ్చే బస్ లు బోయపాలెం వైపు రావాలి. వేడుకకు అల్లూరి జిల్లా నుంచి వచ్చే బస్ లు వేపగుంట వైపు నుంచి రావాలి.
20 మధ్యానం నుంచి 21 రాత్రి వరకు వాహనాల మళ్లింపులుంటాయి. శ్రీకాకుళం నుంచి భారీ వాహనాలు తగరపు వలస– ఆనంద పురం వైపు రాకూడదు. అనకాపల్లి నుంచి ఆనందపురం నుంచి శ్రీకాకుళం వైపు వెళ్ళాలి. సుమారు 9500 మంది పోలీసులు విధులు నిర్వహిస్తారు. ఈ నెల 20 న ,21 న ఏ విధమైన డ్రోన్ లు ఎగుర వెయ్యకూడదు. ఐ ఎన్ ఎస్ చోళ, ఆంధ్ర యూనివర్సిటీ మైదానం, కాళీ మాత ఆలయం, ఐ ఎన్ ఎస్ కళింగ సమీపం 5 కిలో మీటర్లు పరిధి లో డ్రోన్ లు నిషేధం అమలు లో వుంటుందని అన్నారు..

## మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి



ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో... బుధవారం రోజు తిమ్మసానిపల్లిలో వ్యవస్థాపకులు బ్రహ్మయ్య చారి అధ్యక్షతన... ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడ్డ మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ కమిటీని ఘనంగా సన్మానించారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత మొదటి సారిగా జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ ప్యానెల్ గా ఘనవిజయం సాధించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నుకోబడ్డ కమిటీని... ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో సభ్యులకు శాలువాలు కప్పి, బొకేలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కందమూరి బ్రహ్మయ్య చారి, బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ... సమాజంలో నాలుగో పిల్లర్ గా కొనసాగుతున్న మీడియా రంగంలో... కొత్తగా ఎన్నుకోబడ్డ ప్రెస్ క్లబ్ కమిటీ పై గురుత బాధ్యత ఉందని, ఆ బాధితులను సమయస్ఫూర్తితో వ్యవహరించి నెరవేర్చాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ చేసిన కృషి ని వారు ఈ సందర్భంగా కొనియాడారు. మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు పడతాయని, ఆ దిశగా కొత్త కమిటీ కృషి చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ గడ్డం రవికుమార్ కు కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్.. ఆంధ్రా నేతలను వదల్లేదు

విజయవాడ, జూన్ 18, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పట్లో ఏపీ నేతల ఫోన్లో కూడా ట్యాప్ చేసినట్లు తాజాగా సమాచారం అందుతోంది.

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసునకు సంబంధించి ఎస్ఐబి మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగు కేసులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లను సైతం అప్పట్లో ట్యాపింగ్ చేసినట్లు తెలియడం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు కొత్త మలుపునకు దారి తీసినట్లు అయ్యింది. అప్పట్లో కెసిఆర్ తో జగన్మోహన్ రెడ్డికి ఉన్న స్నేహం కారణంగానే చంద్రబాబు, లోకేష్ ను అప్పటి తెలంగాణ సర్కార్ టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఫోన్ ట్యాపింగు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ రాజకీయ ప్రత్యర్థులను వెంటాడారని.. అందులో కాంగ్రెస్ తో పాటు బిజెపి నేతలు బాధితులుగా మిగిలారన్న విమర్శలు ఉండేవి. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరపగా ఏపీలో టిడిపి నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. విదేశాల నుంచి కొనుగోలు చేసిన ప్రత్యేక పరికరం ద్వారా వారి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు సమాచారం.అప్పట్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండేవారు. తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండేవారు. వారిద్దరి ఉమ్మడి శత్రువు చంద్రబాబు. 2018లో తెలంగాణలో ఓడించేందుకు చంద్రబాబు ప్రయత్నించారని.. అందుకు రిటర్న్ గిఫ్ట్ తప్పదని హెచ్చరించారు కేసీఆర్. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సహకారం అందించి మరింత దగ్గరయ్యారు. అప్పటినుంచి చంద్రబాబును రాజకీయంగా దెబ్బ కొట్టాలని భావించారు ఇద్దరు నేతలు. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందని.. చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా విచారణలో మాజీ ఓఎస్డి వెల్లడించినట్లు తెలుస్తోంది. కేవలం జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రయోజనం చేకూర్చాలన్న ఉద్దేశంతో అప్పట్లో ఆ పనికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారంఅయితే ఒక్క టీడీపీ నాయకులే కాదు. కెసిఆర్ కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ప్రచారంలో ఉంది. విచారణలో కూడా ఇదే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఓఎస్డి వాంగ్మూలంతో మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ వుచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే తెలంగాణలో ఫోన్ ట్యాపింగు ప్రకంపనలు ఏపీకి కూడా తాకాయి. మరి ఎటువైపునకు దారితీస్తాయో చూడాలి.

నా ఫోన్ ట్యాప్ చేశారు

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ సంచలనం. గత సీఎం కేసీఆర్ ప్రతిపక్ష నేతలు, సినీ నటులుతోపాటు.. తనకు గిట్టని జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఏ1 గా ఉన్న ప్రభాకర్‌రావు ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చారు. ఏసీబీ విచారణ చేస్తోంది.

ఈ క్రమంలో ఏపీ పీసీసీ చీఫ్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తనయ వైఎస్.షర్మిల బాంబు పేల్చారు.తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన ఫోన్లు కూడా ట్యాప్ చేయబడినట్లు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాల వెనుక ఎస్ఐబీ మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు బృందం ఉందని, ఈ విషయంలో గోప్యత కోసం కోడ్ భాషను ఉపయోగించినట్లు షర్మిల ఆరోపించారు. తాను ఎవరితో మాట్లాడుతున్నారన్న సమాచారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికప్పుడు చేరవేయబడినట్లు ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయిఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాలను గుర్తించిన వైఎస్ షర్మిల, తన గోప్యతను కాపాడుకోవడానికి వ్యక్తిగత ఫోన్లను మార్చినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు బృందం, షర్మిల ఫోన్ సంభాషణలను అత్యంత గోప్యంగా ట్యాప్ చేసినట్లు సమాచారం.

ఈ కార్యకలాపాలను కనుగొన్న షర్మిల, తన సంభాషణలు రహస్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విషయం ఆమె అనుచరుల ద్వారా ఒక పోలీసు అధికారి ద్వారా హెచ్చరికగా తెలిసినట్లు కూడా ఆమె పేర్కొన్నారు.ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2023 మధ్య జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కాలంలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు సమాచారం. ప్రభాకర్ రావు నేతృత్వంలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) ఈ కార్యకలాపాలకు కేంద్రంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొనబడిన ప్రభాకర్ రావు, గతంలో అమెరికాకు వెళ్లిపోయి, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2025 జూన్ 9న హైదరాబాద్‌కు తిరిగి వచ్చి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) విచారణకు హాజరయ్యారు.సిట్ విచారణలో ప్రభాకర్ రావు రాజకీయ నిఘా కోసం ప్రత్యేకంగా ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్) విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అంగీకరించినట్లు సమాచారం. ఈ విభాగం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్న ప్రముఖుల ఫోన్లను 'మావోయిస్టు' ముసుగులో ట్యాప్ చేసినట్లు ఆయన విచారణలో తెలిపినట్లు వెల్లడైంది. ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్న, భుజంగరావు వంటి వారు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు వాంగ్మూలం ఇచ్చారు. అయితే, ప్రభాకర్ రావు ఈ ఆదేశాలను ఖండిస్తూ, ఆదేశాలకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను చూపించాలని సిట్ అధికారులకు ఎదురు ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తోంది.షర్మిల ఆరోపణల ప్రకారం, తన ఫోన్ సంభాషణల సమాచారం జగన్‌కు చేరవేయబడినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, షర్మిల మధ్య రాజకీయ, వ్యక్తిగత విభేదాలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. గతంలో షర్మిల, జగన్‌పై వైఎస్ ఆస్తులకు సంబంధించి కేసులు, వ్యక్తిగత ఆరోపణలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఆమె ఆరోపణలకు మరింత బలం చేకూర్చే అంశంగా కనిపిస్తోంది.సిట్ ఈ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రభాకర్ రావు సహా ఇతర నిందితుల సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) ద్వారా డేటాను రికవరీ చేస్తోంది. ఈ రికవరీ డేటా ఆధారంగా హైకోర్టు న్యాయమూర్తులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ప్రొఫైల్స్‌ను రూపొందించి నిఘా పెట్టినట్లు వెల్లడైంది. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి రావొచ్చని సిట్ అధికారులు భావిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది

వైఎస్ షర్మిల ఫోన్లపై నిఘా ఆరోపణలు, జగన్‌కు సమాచారం చేరవేయబడిన అనుమానాలు ఈ కేసుకు కొత్త కోణాన్ని జోడించాయి. సిట్ దర్యాప్తు మరింత లోతుగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ కేసు రాజకీయ, చట్టపరమైన పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# లిక్కర్ లెక్క తేలుతోందా..

తిరుపతి, జూన్ 18, ఏపీ లిక్కర్ కేసులో ఏం జరుగుతోంది? ఇప్పటివరకు అధికారులపై దృష్టి పెట్టిన సిట్.. ఇప్పుడు నేతలపై గురిపెట్టారా? ఈ క్రమంలో చెవిరెడ్డిని అరెస్టు చేశారా? రేపో మాపో వైసీపీ కీలక నేతలు అరెస్టు కానున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీ లిక్కర్ కేసు కేవలం అధికారుల మాత్రమే నడిపించారని నిన్నటివరకు వార్తలు వచ్చాయి. ఇప్పుడు కీలక నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్టు కావడంతో ఆ పార్టీ నేతలు ఖంగుతిన్నారు. అసలు లిక్కర్ కేసుకు ఈయనకున్న లింకేంటని ప్రశ్నిస్తున్నారు. అసలు విషయం ఏంటంటే.. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుంచి తీసుకున్న నగదులో కొంత భాగాన్ని గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు చేరవేయడంలో చెవిరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నట్లు సిట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అన్నింటికి తానై వ్యవహరించారట ఆయన. ఏ క్షణమైనా సిట్ తనను అరెస్టు చేస్తుందని భావించిన ఆయన, శ్రీలంకకు పారిపోయేందుకు ప్లాన్ చేసుకున్నారు. చివరకు బెంగుళూరులో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకోవడం, ఆ విషయాన్ని ఏపీ పోలీసులకు తెలపడం, సిట్ టీమ్ బెంగుళూరు వెళ్లి చెవిరెడ్డిని అరెస్టు చేయడం వంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి.. అంతకుముందు ఈ కేసులో కీలకంగా ఉన్న నేతలపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాకపోతే ఈ విషయం మూడో కంటికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు దర్యాప్తు అధికారులు.వైసీపీ హయంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. మద్యం డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి కలెక్ట్ చేసిన నగదును రాజ్ కసిరెడ్డి అప్పటి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చేరవేసేవారు.

చెవిరెడ్డి చెప్పడంతో ఆయన సిబ్బంది హైదరాబాదు, బెంగళూరులోని పలు ప్రాంతాలకు వెళ్లి ఆ సొమ్మును తీసుకొచ్చేవారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు మొత్తం 250 నుంచి 300 కోట్ల వరకు చెవిరెడ్డి చేతికి చేరాయని సిట్ భావిస్తోంది. చెవిరెడ్డికి చేరిన సొమ్మును ఐదు జిల్లాల్లోని వైసీపీ అభ్యర్థులకు చేరవేశారు. ఆ నగదును వారు ఓటర్లకు పంపిణీ చేసి ప్రభావితం చేశారు. ఆ నగదు వ్యవహారాన్ని తరలించడం దాచడం చేసింది వెంకటేష్ నాయుడు అని' సిట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది.చెవిరెడ్డి సన్నిహితుడు వెంకటేష్ నాయుడు ఏ 34, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ 38, రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి ఏ 39 సహా మొత్తం ఆరుగురిని నిందితులుగా చేర్చింది సిట్. ఈ మేరకు కోర్టులో మంగళవారం మెమో దాఖలు చేశారు. ఏ 35 బాలాజీ యాదవ్ చెవిరెడ్డికి ప్రధానా అనుచరుడు. గతంలో అతడు తుడాలో పనిచేశాడు. ఏ 36 నవీన్ రెడ్డి చెవిరెడ్డి వ్యక్తిగత సహాయకుడు. రాజ్ కసిరెడ్డి నుంచి సొమ్మును చెవిరెడ్డికి చేరవేయడంలో ఇతడికిలకంగా వ్యవహరించాడు. ఏ 37 గా ఉన్న హరీష్ చెవిరెడ్డి డ్రైవర్. నవీన్ తో పాటు వెళ్లి రాజ్ కసిరెడ్డి నుంచి నగదు తీసుకొచ్చాడు అని సిట్ అధికారులు తెలిపారు. చెవిరెడ్డి అరెస్టుతో ఈ కుంభకోణంలో అరెస్టయిన నిందితుల సంఖ్య తొమ్మిదికి చేరింది. రేపో మాపో మరో ఇద్దర్ని అరెస్టు చేస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. ఇంతకీ ఆ ఇద్దరు నేతలు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మద్యం కేసులో నుంచి తన పాత్ర బయట పడగానే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాస్టర్ ప్లాన్ చేశారు. దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులపై బురద జల్లడం, విచారణ ముందుకు వెళ్లకుండా ఆటంకం కలిగించడం చేస్తూనే ఉన్నారు. తనవద్ద గన్‌మన్‌గా పని చేసిన హెడ్‌కానిస్టేబుల్ మదన్‌రెడ్డి, కీలక అనుచరుడు బాలాజీ యాదవ్‌లతో అధికారులపై తీవ్రమైన ఆరోపణలు చేయించారు. చెవిరెడ్డి పీఏ, గన్‌మెన్, డ్రైవర్లు, ఇతరులను విచారణకు పిలవడంతో తాను ఇరుక్కుపోయానని భావించారు చెవిరెడ్డి. అధికారులకు కీలక ఆధారాలు దక్కడంతో అరెస్టు తప్పదని భావించారు చెవిరెడ్డి. చివరకు విదేశాలకు పారిపోయేందుకు స్కెచ్ వేశారు. మూడో కంటికి తెలియకుండా శ్రీలంకకు టూర్ ప్లాన్ చేశారు.

చివరకు బెంగళూరు ఎయిర్‌పోర్టులో చిక్కారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టు. బెంగుళూరు ఎయిర్ పోర్టులో చెవిరెడ్డితో పాటు వెంకటేశ్ నాయుడిని అరెస్టు చేసిన సిట్ అధికారులు.

బెంగళూరు నుంచి కొలంబో వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఎయిర్ పోర్ట్ లో అడ్డుకున్న ఇమిగ్రేషన్ అధికారులు?

# జగన్ చేతికి కొత్త రింగ్...

ఒంగోలు, జూన్ 18, జగన్ చేతికి రింగ్ ఎప్పుడైనా చూశారా. అది బంగారపు ఉంగరం కాదు, ఒక స్మార్ట్ రింగ్. ఆగండాగండి ఈ రింగ్ ఇదివరకు ఎవరైనా పెట్టుకోవడం చూశారా..? చూసే ఉంటార్లెండి పెట్టుకోవడమే కాదు, దాని వల్ల ఉపయోగాలను కూడా సీఎం చంద్రబాబు ఓ సందర్భంలో వివరించారు. సరిగ్గా అలాంటి రింగ్ నే ఇప్పుడు జగన్ పెట్టుకున్నారు. అయితే ఏంటి అంటారా..? అదే ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. దారుణమైన ఓటమి తర్వాత రక్తపోటు పెరిగిపోయి, ప్రతిపక్ష హోదా కూడా లేదని కలవరపడుతూ నిద్ర మధ్యలో లేస్తూ వణికిపోతున్నాడని డాక్టర్కి చెప్తే, ఫ్లవజీశ్రీబిష్ట బితీజీఞని చెయ్యాలి బఎజీతీబి తీతినిణ పెట్టుకున్నారు. చంద్రబాబు రింగ్ స్పెషాలిటీ ఏంటి..? చంద్రబాబు చేతికి ఓ రింగ్ ఉంటుంది. కచ్చితంగా చెప్పాలంటే అది హెల్త్ మానిటర్ ఎక్విప్మెంట్. రింగ్ లాగా వేలికి పెట్టుకుంటారు. మైక్రో చిప్ సాయంతో ఇది పని చేస్తుంది. ఈ చిప్ ద్వారా ఆ రింగ్ పెట్టుకున్న వ్యక్తి రోజుకి ఎన్ని అడుగులు నడిచారు. గుండె వేగం ఎంత, బీపీ ఎంత ఉంది, ఎన్నిగంటలు పనిచేశారు, ఎన్నిగంటలు రెస్ట్ తీసుకున్నారు.. అనే విషయాలను తెలుసుకోచ్చు. చిప్ లో నిక్షిప్తం అయిన సమాచారం అంతా వెంటనే దానికి అనుసంధానమైన కంప్యూటర్ లో స్టోర్ అవుతుంది. ఒకరకంగా ఇప్పుడు కొన్ని స్మార్ట్ వాచ్ లు చేసే పని ఈ రింగ్ చేస్తుందనమాట. అయితే వాచ్ కంటే ఇది మరింత అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో ఉంటుంది. ఈ చిప్ ద్వారా తీసుకున్న డేటాను బట్టి ఎప్పటికప్పుడు వైద్యులు చంద్రబాబుకి ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు ఇస్తారు. ఆరోగ్యం విషయంలో తాను చేసే తప్పిదాలను సరి చేసుకోవడానికే ఈ రింగ్ పెట్టుకున్నానంటూ గతంలో చంద్రబాబు ప్రజలకే వివరించారు. కార్యకర్తలు కూడా ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. టెక్నాలజీ.. పరిపాలనలో నూతన టెక్నాలజీని ప్రవేశ పెట్టే నాయకుడిగా చంద్రబాబుకి పేరుంది. అది కేవలం పాలనకే కాదు, తన వ్యక్తిగత విషయాలలో కూడా ఆయన టెక్నాలజీని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటారు. అందుకే హెల్త్ మానిటర్ రింగ్ పెట్టుకున్నారు. ఇప్పుడు జగన్ కూడా అదే టెక్నాలజీ ఫాలో అవుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల జగన్ పర్యటనల్లో ఆయన చేతికి ఇలాంటి రింగ్ కనిపించింది. అయితే పార్టీ అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు, తనకు తానుగా జగన్ కూడా ఇది హెల్త్ మానిటరింగ్ రింగ్ అని చెప్పలేదు. అయితే దాన్ని చూసిన ఎవరైనా అది హెల్త్ మానిటర్ పరికరం అని ఈజీగా గ్రహించవచ్చు. చంద్రబాబు రింగ్ గురించి ఆయన చెప్పక ముందు కొంతమంది సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. ఇప్పుడు జగన్ విషయంలో కూడా అదే జరుగుతోంది. ప్రతిపక్షంలోకి వచ్చాక జగన్ కి బీపీ పెరిగి ఉంటుందని, ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో ఆయన నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, అందుకే హెల్త్ ట్రాక్ కోసం డాక్టర్లు ఈ రింగ్ పెట్టుకోవాలని సలహాఇచ్చి ఉంటారని టీడీపీ హ్యాండిల్స్ కౌంటర్లిస్తున్నాయి. సెటైర్ల సంగతి పక్కనపెడితే.. హెల్త్ విషయంలో నాయకులు అప్రమత్తంగా ఉండటం అభినందించదగ్గ విషయమే. నిత్యం చంద్రబాబుని విమర్శించే జగన్, ఆయన వయసుపై జోకులు వేసే జగన్.. ఇప్పుడు ఆయన్నే ఫాలో కావడం మాత్రం ఆశ్చర్యకరం.

# మారనున్న రేణిగుంట విమానశ్రయం పేరు

తిరుమల, జూన్ 18, తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయం పేరు మారబోతుందా? అంటే నిజమనిపిస్తుంది. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి పేరు సిఫార్సు చేస్తూ.. కేంద్రానికి లేఖ పంపింది. ఇక నుంచి రేణిగుంటను శ్రీ వేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు మార్చడంపై టీటీడీ ప్రయత్నిస్తోంది. ఈ మేరకు టీటీడీ బోర్డు చర్చించి తీర్మానం చేసింది. కేంద్ర పై ఒత్తిడికి ప్రయత్నిస్తోంది.తిరుమలకు ఐకానిక్‌గా విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చేందుకు కేంద్ర విమానయాన శాఖకు టీటీడీ సిఫార్సు చేసింది. తిరుమల అన్నమయ్య భవన్‌లో జరిగిన టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చైర్మన్ బీ.ఆర్.నాయుడు తన క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించి వివరించారు.కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంల అభ్యర్థన మేరకు బెంగుళూరులోని ముఖ్యమైన ప్రాంతంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ చైర్మన్ తెలిపారు. ఇందుకు కావాల్సిన 47 ఎకరాల స్థలాన్ని కర్ణాటక ప్రభుత్వం కేటాయించగానే ఆలయ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డీ.కుమార స్వామి కేంద్ర ప్రభుత్వం నుండి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించేందుకు ముందుకు వచ్చారన్నారు. త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులను తిరుమల తెచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఇక కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సీఎస్ఐఆర్ ల్యాబ్‌కు లీజు పద్ధతిలో టీటీడీ స్థలాన్ని కేటాయించాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. తద్వారా టీటీడీ వినియోగించే నెయ్యి, నీరు, ఆహార పదార్థాల నాణ్యతను ఉచితంగా తనిఖీ చేసేందుకు అవకాశం ఉంటుందని బీఆర్ నాయుడు వెల్లడించారు.న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక టీటీడీ కళాశాలను ఆధునీకరించాలని నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ చైర్మన్ చెప్పారు. టీటీడీ పరిధిలోని కాలేజీ లెక్చరర్ పోస్టుల భర్తీని నిలిపి వేయాలని ఏపీపీఎస్సీకి సిఫార్సు చేశామన్నారు. ఇప్పటికే పని చేస్తున్న 200 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. ఈ మేరకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశామన్నారు.సమరసతా సేవా ఫౌండేషన్ సహకారంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న అర్చకుల శిక్షణా కార్యక్రమంతో పాటు వివిధ వ్రతాలు, పూజా విధానాలలో కూడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. విద్యార్థుల్లో హైందవ సనాతన ధర్మం నేర్పించి, మానవీయ విలువలను, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వడానికి సద్గమయ కార్యక్రమాన్ని టీటీడీకి చెందిన 7 పాఠశాలల్లోని దాదాపు 1,600 మంది విద్యార్థులకు డే స్కాలర్ విధానంలో శిక్షణ ఇస్తామన్నారు.

టీటీడీ విద్యా సంస్థల్లోని విద్యార్థులకు హిందూ సనాతన ధార్మిక విలువలతో పాటు తెలుగు సాంస్కృతిక వైభవంలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా మన వారసత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ బీ.ఆర్. నాయుడు తెలిపారు. వరలక్ష్మీ వ్రతం పర్వదినాన తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో సౌభాగ్యం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నా మన్నారు.అదేవిధంగా అక్షర గోవిందం, హరికథా వైభవం, భగవద్గీత అనుష్టాన బోధన, భజే శ్రీనివాసం, వన-నిధి, గిరి జనార్దనం, సన్మార్గం వంటి కార్యక్రమాలను నిర్వహించి జన బాహుళ్యంలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చర్యలు చెందుతున్నట్లు చెప్పారు.

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల శ్రీవారిని తెలంగాణ మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అప్పలనాయుడు, ఏపీ ఎన్జీవో ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ విద్యాసాగర్. స్వామివారి సేవలో పాల్గొన్నారు. వీఐపీ ప్రారంభ విరామ సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ సిబ్బంది వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వదించి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కేడర్ లో కన్ఫ్యూజన్

ఏలూరు జూన్ 18, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాతికేళ్లు రాజకీయాలు చేయానికి ప్రజల్లోకి వచ్చారు. పార్టీ పెట్టారు. ఇప్పటికే పార్టీ పెట్టి పదేళ్లు దాటి పోయింది. తొలిసారి జనసేన అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. అయితే దాదాపు పదేళ్ల నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడంతో పార్టీ కార్యకర్తలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. నిజంగా ఒక రాజకీయ పార్టీకి కార్యకర్తలతో పాటు పార్టీ నిర్మాణం ముఖ్యం. కార్యకర్తలు నేరుగా అగ్రనేతలను కలిసే అవకాశముండదు. అందుకే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుంటే ఆ నేతలను సంప్రదించి తమ పనులను చక్కపెట్టుకోవడానికి ఏ పార్టీ కార్యకర్తకయినా వీలుంటుంది.ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, వైసీపీ, బీజేపీలకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. బీజేపీ ఓటు బ్యాంకు తక్కువే అయినప్పటికీ ఆ పార్టీకి గ్రామ స్థాయి నుంచి నేతలున్నారు. వారికి ఒక గుర్తింపు ఉంటుంది. ఇక టీడీపీ, వైసీపీ సంగతి చెప్పాల్సిన పనిలేదు. ఎందుకంటే రెండు పార్టీలు క్షేత్రస్థాయిలో బలమైన పార్టీలు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నుంచి బలం, బలగం ఉన్న పార్టీలవి. జనసేనకు బలగం రాష్ట్రంలో ఉన్నప్పటికీ దానిని లీడ్ చేసే వారు మాత్రం లేరు. ఎందుంకటే ఒక గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తకు కష్టం వచ్చినా, సమస్య చెప్పుకోవాలనుకున్నా ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. పవన్ కల్యాణ్ పార్టీ పెట్టి పదేళ్లవుతున్నా నిర్మాణంపై దృష్టి పెట్టలేదు పదవులను అప్పగిస్తే వాటిని దుర్వినియోగం చేస్తారన్న భయంతో నిర్మాణం చేపట్టలేదన్నవాదనలో కొంత నిజమున్నా పార్టీ మరింత బలోపేతం కావాలంటే ఖచ్చితంగా నిర్మాణం అవసరం. ఒక మాజీ ఎమ్మెల్యే జనసేన పార్టీలో చేరాలనుకున్నా ఎవరిని సంప్రదించాలన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ అందరికీ అందుబాటులో ఉండరు. అదే సమయంలో తర్వాత స్థానంలో ఉన్న నేతలతో సంప్రదించాలన్నా అది సాధ్యపడటం లేదు. ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి తమ గోడు చెప్పుకున్నా కొందరికి మాత్రమే పవన్ తర్వాత నేతల దర్శనమవుతుంది. అందరికీ సాధ్యపడటం లేదు. దీంతో జనసైనికుల్లో నీరసం ఆవహించింది.. మరోవైపు 2024 ఎన్నికలకు ముందున్న ఉత్సాహం కూడా జనసైనికుల్లో కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ బయటకు వచ్చినప్పటికీ ఆయన సినీ అభిమానులు మినహా నిజమైన జనసైనికులు పెద్దగా రావడం లేదన్న వార్తలతోనైనా పవన్ కల్యాణ్ స్పందించాలంటున్నారు. కనీసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ తమకు కావాల్సిన పనులను చేయించుకోవడానికి ఎవరిని సంప్రదించాలో తెలియని అయోమయంలో జనసైనికులు ఉన్నారంటే వారి పరిస్థితులను వేరే చేప్పాల్సిన పనిలేదు.

అందుకే జనసైనికుల్లో ప్రస్తుతం అసంతృప్తి బాగా పేరుకుపోయిందని అనేక సర్వేల్లో వెల్లడవుతుంది. తాము పడిన కష్టాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్న నిరాశ ఎక్కువగా గ్రౌండ్ లెవెల్ లో కనిపిస్తుంది.

పవన్ ఇప్పటికైనా మేలుకోకపోతే.. తర్వాత రాజకీయంగా ఇబ్బందులు తప్పవంటున్నారు

# జగన్ పార్టీకి మంచిరోజులేనా

శ్రీకాకుళం, జూన్ 18, వైసీపీ అధినేత జగన్ ఎక్కడకు పర్యటనకు వెళ్లినా విపరీతంగా జనం వస్తున్నారు. వాళ్లు కార్యకర్తలు కావచ్చు. అభిమానులు కావచ్చు. కూటమి ప్రభుత్వంపై విసుగు చెందని వారు కావచ్చు. ఎవరైనా సరే జగన్ పర్యటనలో జనం మాత్రం విపరీతంగా వస్తుండటంతో పార్టీ నేతల్లో ఉత్సాహం పెరుగుతుంది. జగన్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జరిపిన పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. ప్రాంతాలకు అతీతంగా సక్సెస్ కావడంతో వైసీపీ నేతల్లో తిరిగి ఉత్సాహం ఉరకలేస్తుంది. జగన్ ఏడాది కాలం నుంచి రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర లోని అనేక ప్రాంతాల్లో పర్యటించారు. తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు రాయలసీమలోనూ, విశాఖ, శ్రీకాకుళం ఉత్తరాంధ్రలోనూ, తెనాలి, పొదిలి కోస్తాంధ్ర జిల్లాల్లో పర్యటించారు.. ఇప్పటి వరకూ జగన్ పర్యటించిన అన్ని ప్రాంతాలకు జనం పోటెత్తారు. జనసమీకరణ చేయడానికి పార్టీ ప్రతిపక్షంలో ఉంది. వచ్చే ఎన్నికలలో పోటీ చేయాలనుకునే వారు చేసే బలప్రదర్శన కాదు. చాలా వరకూ జగన్ కోసం వచ్చినవారేనని వైసీపీ నేతలు చెబుతున్నారు. వాహనాలను సమకూర్చకుండానే, ఎలాంటి సదుపాయాలు కల్పించకుండానే జనం తరలి రావడం చూసి నేతల్లో ఒకరమైన విజయదరహాసం కనపడుతుంది. ప్రజల్లో వచ్చిన మార్పునకు సంకేతమని సీనియర్ వైసీపీ నేత ఒకరు వ్యాఖ్యానించారు. జగన్ వస్తున్నారని తెలిసి తాము ఆహ్వానించకుండానే పత్రికలు, టీవీల్లో వార్తలు చూసి వచ్చిన వారే ఎక్కువగా కనిపిస్తున్నారని ఆయన అనడం తాము విజయానికి చేరువలో ఉన్నామని చెప్పకనే చెప్పారు... వైసీపీ అధినేత జగన్ పర్యటనకు స్పందన మామూలుగా లేకపోవడంతో ఇక నేతలు కూడా పార్టీని వీడే ఆలోచన మానుకున్నట్లే కనపడుతుంది. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసీపీదే అధికారం అని మానసికంగా వైసీపీ నేతలు సిద్ధమయ్యారు. ప్రధానంగా గుంటూరు జిల్లాలో ఉన్న తెనాలిలోనూ జనం అంత మేర వచ్చారంటే ఇక చెప్పాల్సిన పనిలేదంటున్నారు. ఇక పొదిలిలో పొగాకు రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు జగన్ హెలికాప్టర్ దిగిన దగ్గర నుంచి యువకులు, మహిళలు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు హాజరవ్వడంతో ఇక తమకు తిరుగులేదన్న అభిప్రాయంలోకి జగన్ పార్టీ నేతలు వచ్చారు. ఇక ఎప్పుడు ఎన్నికలు జరిగినా తమదే విజయం అన్న ధీమా ఫ్యాన్ పార్టీ నేతల్లో పెరిగింది. నాడు చంద్రబాబు సభలకూ... 2024 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అనేక కార్యక్రమాలు పెట్టారు. అనేక నినాదాలతో కార్యక్రమాలను పెట్టి జనం ముందుకు వెళ్లారు. ఒంగోలు నాడు పెట్టిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. అప్పుడే టీడీపీ విజయం ఖాయమయిందని క్యాడర్ లో విశ్వాసం కనిపించింది. కందుకూరు, గుంటూరు వంటి సభల్లో తొక్కిసలాట జరిగి మరణించినా ఎవరూ వెనక్కు తగ్గలేదు. అదే విశ్వాసం ఇప్పుడు వైసీపీ క్యాడర్ లోనూ కనిపిస్తుంది. వైసీపీ సోషల్ మీడియా కూడా రెండు మూడు నెలల కంటే ముందు ఇప్పుడు యాక్టివ్ గా మారింది. జనం రాక చూసిన వైసీపీ నేతలు తమను అరెస్ట్ చేసుకోండి అని సవాళ్లు విసరడం కూడా అధికారంలోకి రావడం గ్యారంటీ అని భావించడం వల్లనేనని అంటున్నారు. మొత్తం మీద ఎన్నికలకు నాలుగేళ్ల ముందే వైసీపీ లో మంచి జోష్ కనిపిస్తుండటం ఆ పార్టీ నేతలను యాక్టివ్ చేసిందనే చెప్పాలి.

# బెట్టింగ్ యాప్స్ సెలబ్రిటీలకు టైమొచ్చింది...

ముంబై, జూన్ 18, (న్యూస్ పల్స్) వెనకటి కాలంలో చీకటి శక్తులు రకరకాల మోసాలకు పాల్పడేవి. దొంగతనాలు, ఇతరత్రా ఆర్థిక అవకతవకలకు పాల్పడేవి. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. వైట్ కలర్ మోసాలకు చీకటి సంస్థలు తెరలేపాయి. ఇందులో భాగంగా జనాలలో స్మార్ట్ ఫోన్ వినియోగం పెరిగిపోయిన నేపథ్యంలో.. దాని ఆధారంగానే ఆర్థిక అక్రమాలకు పాల్పడటం ప్రారంభించాయి. ఇందులో భాగంగానే బెట్టింగ్ యాప్స్ ను తెరపైకి తీసుకొచ్చాయి. ఇవన్నీ కూడా ఇల్లీగల్ వ్యవహారాలు.. మొదట్లో బెట్టింగ్ లో గెలిచే విధంగా ఆ కంపెనీలు పావులు కదుపుతాయి. డబ్బులు కూడా ఇస్తాయి. ఆ తర్వాత జనాలకు మరింత డబ్బు సంపాదించాలి అనే కోరికతో ఇంకా ఎక్కువ ఆడటం మొదలుపెడతారు. ఆ తర్వాతే ఈ కంపెనీలు అసలైన మోసానికి తెర లేపుతాయి. అంతే అప్పటిదాకా డబ్బులు గెలిచినవారు కోల్పోవడం మొదలవుతుంది. ఆ తర్వాత వారికి అది ఒక వ్యసనం లాగా మారుతుంది. చివరికి అప్పులు చేసేదాకా పరిస్థితి దిగజారుతుంది. ఆ తర్వాత వారి ప్రాణమే పోతుంది. బెట్టింగ్ యాప్స్ కు బానిసలై తెలుగు రాష్ట్రాల్లోనే వందలాది మంది చనిపోయారు. వందల కోట్లల్లో నష్టపోయారు.కొన్ని మినహా మిగతా అన్నింటికీ అనుమతులు లేవు. అటువంటి బెట్టింగ్ యాప్స్ కు సెలబ్రిటీలు ప్రచారం నిర్వహించడం అత్యంత విషాదం. సెలబ్రిటీలు ప్రచారం నిర్వహించడం వల్లే బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులకు కాసుల పంట పండుతోంది. తెరపైన వారు కనిపించకపోయినప్పటికీ.. తెర వెనుక చేసే వ్యవహారాలతో కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. అయితే ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ పై ఉక్కు పాదం మోపింది. సెలబ్రిటీలపై కఠిన చర్యలకు ఉపక్రమించింది. పోలీసులు కూడా కేసులు నమోదు చేయడంతో దెబ్బకు సెలబ్రిటీలు దిగివచ్చారు. ఇక ఇప్పుడు జాతీయస్థాయిలో బెట్టింగ్ యాప్స్ పై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దృష్టిసారించింది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ నిర్వహిస్తున్న సెలబ్రిటీలకు తాఖీదులు ఇచ్చింది. దీంతో వారు కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణకు హాజరైన వారిలో క్రికెటర్లు హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్, సురేష్ రైనా ఉన్నారు. ఇక బాలీవుడ్ ప్రముఖులలో ఊర్వశి రౌతేలా, సోనూ సూద్ ఉన్నారు. వీరంతా కూడా ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ నిర్వహించారని.. అందుకుగానూ భారీగా పారితోషికం స్వీకరించారని కేంద్ర దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఇందులో భాగంగానే వారు విచారణకు హాజరయ్యారు.ఉదయం ప్రారంభమైన విచారణ మధ్యాహ్నం వరకు గాని ముగియలేదు. హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్, సురేష్ రైనా, సోను సూద్, ఊర్వశి వేర్వేరుగా విచారణకు హాజరయ్యారు. వీరందరినీ కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారుల బృందం వేరువేరుగా విచారించింది. వారి వద్ద నుంచి స్టేట్మెంట్లు రికార్డు చేసింది.. అక్రమంగా వీరు ఏమైనా సంపాదించారా? బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు వీరికి ఏం మార్గాలలో నగదు అందజేశారు? వచ్చిన నగదు వీరు ఏ రూపాలలో మార్చారు? మీరు ఏ ఏ కంపెనీలకు ప్రమోషన్ నిర్వహించారు? ఆ కంపెనీల చరిత్ర ఏమిటి? కోణాలలో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు విచారణ నిర్వహించినట్టు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు తదుపరి అడుగులు ఎలా వేస్తారు అనేది చూడాల్సి ఉంది.

# పాక్ ఆర్మీ ఛీఫ్ కు అడగడుగునా అవమానం

న్యూయార్క్, జూన్ 18, (న్యూస్ పల్స్) పాకిస్తాన్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్‌కు అమెరికాలో చుక్కలు కనిపించాయి. అడుగడుగునా వ్యతిరేక నినాదాలతో జనం హోరెత్తించారు. అదీ స్వంత దేశం పాకిస్తానీయులే కావడం విశేషం. 'పాకిస్తానీయుల హంతకుడు', 'నియంత సిగ్గుపడాలి', ఈ నినాదాలను అమెరికాలో నివసిస్తున్న పాకిస్తానీలు జనరల్ అసిమ్ మునీర్‌కు వ్యతిరేకంగా నినదించారు.ఐదు రోజుల అధికారిక పర్యటన కోసం వాషింగ్టన్ డిసికి చేరుకున్న అసిమ్ మునీర్‌కు ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. అతని స్వంత దేశ ప్రజలు వీధుల్లో అతన్ని నియంత, పిరికివాడు అని బహిరంగంగా పిలుస్తున్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీలో అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయి. అందులో అసిమ్ మునీర్ హోటల్ వెలుపల అమెరికాలో నివసిస్తున్న ప్రజలు, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌నకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. హోటల్ వెలుపల ఒక కారు ఆగింది. అసిమ్ మునీర్ హోటల్ నుండి బయటకు వచ్చి కారులో కూర్చోవడం ప్రారంభించినప్పుడు, జనం అతన్ని చూసిన వెంటనే కేకలు వేయడం ప్రారంభించారు. నిరసనకారులు హోటల్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. కానీ హోటల్ సిబ్బంది వారిని అడ్డుకున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియోలో, జన సమూహం "అసిమ్ మునీర్, నువ్వు పిరికివాడివి", "నీకు సిగ్గు లేదు, హంతకుడు", "సిగ్గు సిగ్గు, నియంత", "ఇస్లామాబాద్ హంతకుడు" అని నినాదాలతో ఆప్రాంతమంతా హోరెత్తించారు. అయితే అసిమ్ మునీర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసింది ఏ ఇతర దేశస్తులు కాదు.. స్వంత దేశం పాకిస్తాన్ వాసులే కావడం విశేషం.మరో వీడియోలో, అసిమ్ మునీర్ హోటల్ దగ్గర మొబైల్ ఎలక్ట్రానిక్ బిల్ బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిపై అసిమ్ మునీర్ కు వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్నాయి. వాటిలో ? 'అసిమ్ మునీర్, హంతకుడు', 'తుపాకులు మాట్లాడినప్పుడు, ప్రజాస్వామ్యం ముగుస్తుంది' అని రాసి ఉంది అసిమ్ మునీర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న వ్యక్తులు పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ (పిటిఐ) మద్దతుదారులుగా భావిస్తున్నారు. అసిమ్ మునీర్ అమెరికా పర్యటన ప్రకటించినప్పుడు, పిటిఐ మద్దతుదారులు వాషింగ్టన్ రాయబార కార్యాలయం వెలుపల భారీగా ప్రదర్శనలు నిర్వహించారు.పాకిస్తాన్ వార్తాపత్రిక ది డాన్ నివేదిక ప్రకారం, అసిమ్ మునీర్ ఐదు రోజుల పర్యటన కోసం ఆదివారం వాషింగ్టన్ చేరుకున్నారు.

అమెరికాతో సైనిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఆయన అమెరికాకు వెళ్లినట్లు ది డాన్ పేర్కొంది. అంతకుముందు అసిమ్ మునీర్ పర్యటనకు ముందు, అమెరికా 250వ ఆర్మీ దినోత్సవ వేడుకలకు హాజరు కావడానికి ఆయనకు ఆహ్వానం అందిందని వార్తలు వచ్చాయి. అయితే, ఆసిమ్ మునీర్ పర్యటనకు యుఎస్ ఆర్మీ దినోత్సవంతో ఎటువంటి సంబంధం లేదని అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. అయితే రెండూ ఒకే తేదీన జరగాల్సి ఉన్నప్పటికీ, యుఎస్ ఆర్మీ ఆర్మీ దినోత్సవం జూన్ 14న జరిగింది.

# స్లో గన్ కోసం మధనం...

విజయవాడ, జూన్ 18, ఆంధ్రప్రదేశ్ లో ఒక ఎన్నికలకు పనిచేసిన నినాదం మరొక ఎన్నికల్లో పనిచేయదు. 2014 నుంచి ఇప్పటి వరకూ మూడు ఎన్నికలు జరిగాయి. ఈ మూడు ఎన్నికల్లోనూ ఒకసారి పనిచేసిన స్లోగన్ మరొకసారి పనిచేయలేదు. అందుకే నినాదాలతో పాటు రాజకీయ పార్టీలు కూడా స్ట్రాటజీలను మార్చుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఇప్పటి వరకూ జరిగిన మూడు ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. అదే సమయంలో మూడు ఎన్నికల్లో మార్పును ప్రజలు కోరుకోవడం కనిపించింది. అవే పార్టీలు అయినప్పటికీ ఒకసారి గెలిచిన వారు మరుసటి ఎన్నికల్లో గెలవలేకపోవడం విశేషం. అదే సమయంలో అవినీతి, సంక్షేమ పథకాలను కూడా ప్రజలు పెద్దగా పట్టించకోకపోవడమూ ఏపీ ఎన్నికల ప్రత్యేకం. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కలసి పొత్తుతో పోటీ చేశాయి. నాడు జనసేన బయట నుంచి కూటమికి మద్దతు తెలిపింది. రాష్ట్ర విభజన జరగడం, చంద్రబాబుపై అపార నమ్మకంతో పాటు జగన్ పై అవినీతి ఆరోపణలు కూడా పనిచేశాయి. మూడు పార్టీలు కలవడం వల్ల కొంత ఇంపాక్ట్ ఎన్నికల ఫలితాలపై కనిపించింది. అయినా నాడు వైసీపీ ప్రతిపక్షంలోకి వచ్చినప్పటికీ అరవై సీట్లకు పైగానే వచ్చి బలమైన పక్షంగా నిలబడింది. ప్రజలు జగన్ పై చేసిన అవినీతి ఆరోపణలను నాడు నమ్మారో లేదో తెలియదు కానీ, మొత్తం మీద 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. నాడు కాంగ్రెస్ కు ఒక్కస్థానం కూడా దక్కలేదు.పోలవరం, అమరావతి... 2019 ఎన్నికల్లోనూ చంద్రబాబు అమరావతి, పోలవరం నినాదం అందుకున్నారు. జగన్ పై లక్షకోట్ల అవినీతి అంటూ నాడు నినాదాలు అందుకున్నారు. జగన్ తనకు ఒకే ఒక్క ఛాన్స్ ఇవ్వాలని జనాలను కోరారు. అమరావతి రాజధాని పోలవరం నిర్మాణం నినాదాలు చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో పనిచేయలేదు. సంక్షేమం, అభివృద్ధి అన్నది కూడా పెద్దగా పట్టించుకోలేదు. జగన్ పాదయాత్ర కారణమో, ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలన్న నినాదమో తెలియదు కానీ వైసీపీకి భారీ మెజారిటీని కట్టబెట్టారు. 151స్థానాలతో వైసీపీ అధికారంలోకి రాగా, 23 స్థానాలకే టీడీపీ పరిమితమయింది. అయితే అప్పుడు టీడీపీ ఒక్కటే పోటీ చేసింది. బీజేపీ, జనసేనలు విడివిడిగా పోటీ చేశాయి. .. 2024 ఎన్నికల్లో జగన్ సంక్షేమ పథకాల నినాదంతోనే ఎన్నికలకు వెళ్లారు. దాదాపు 2.40 లక్షల కోట్లు బటన్ నొక్కానని, లక్షల మంది ఖాతాల్లో నగదును వివిధ పథకాల రూపంలో అందచేశామని జగన్ ఎన్నికలకు వెళ్లారు. అయితే 2024లో 2014 కూటమి రిపీట్ అయింది.

ఈసారి బీజేపీ, టీడీపీలతో కలసి జనసేన పోటీ చేసింది. జగన్ కుమించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ అంటూ, బాబాయ్ హత్య అంటూ ప్రజల ముందుకు వెళ్లడంతో టీడీపీ చరిత్రలోనే ఎన్నడూ రాని స్థానాలు వచ్చాయి. జగన్ పార్టీకి కేవలం 11 సీట్లు మాత్రమే పరిమితమయ్యాయి. అయితే ఈసారి ఈ నినాదాలేవీ కనిపించే అవకాశాలు మళ్లీ లేవు. కొత్త నినాదాలతో వెళ్లాల్సిన అవసరం ఇటు కూటమికి, అటు వైసీపీకి ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## 200 కొత్త రైళ్లు వచ్చేస్తున్నాయ్- తెలంగాణలోనే తయారీ

హైదరాబాద్, జూన్ 18, పట్టాలపై పరిగెత్తడానికి కొత్తగా 200 రైళ్లు తయారవుతున్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. వీటిలో చాలావరకు తెలంగాణలోనే తయారవుతుడం విశేషం. వీటిలో అధునాతన ట్రైన్స్ ఉన్నాయి. ఇటీవలే రైల్వే ట్రాక్లు మార్చడంతో పాటు వాటి స్పీడ్ లిమిట్ కూడా పెంచడంతో దానికి తగ్గట్టుగా మోడ్రన్ రైళ్లను అందుబాటులోకి తెస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోను రైల్వే మంత్రి తన సోషల్ మీడియా హ్యాండిల్ లో పోస్ట్ చేసారు. లేటెస్ట్ గా తయారైన రైళ్లలో 50 నమో భారత్ ట్రైన్స్ ఉన్నాయి. ఇవి పూర్తిగా ఏసీతో ఉండే ప్యాసింజర్ ట్రైన్స్. ప్రయోగాత్మకంగా గుజరాత్‌లో అహ్మదాబాద్ నుంచి భుజ్, బిహార్‌లో పాట్నా నుంచి జయ్‌నగర్ వరకూ నడిపారు. వీటికి ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో మరో 50 నమో భారత్ ఏసీ రైళ్లను దేశవ్యాప్తంగా నడపడానికి రెడీ చేసారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దగ్గర దూరాలకు వెళ్లే ప్యాసింజర్ రైళ్ళ కొరత విపరీతంగా ఉంది. దాన్ని అధిగమించడం కోసం రైల్వే శాఖ 100 ఓఇఓజ రైళ్లను రెడీ చేసింది. ఇవన్నీ తెలంగాణలోని కాజీపేట రైల్వే ఫ్యాక్టరీలో తయారయ్యాయి. సాధారణంగా మెమూ రైళ్లకు 8-12 బోగీలు ఉంటాయి. కానీ కొత్తగా ప్రవేశపడుతున్న ఓఇఓజ లకు 16-20 బోగీలు ఉండనున్నాయి. వీటితో ప్యాసింజర్ రైళ్ళ కొరత చాలా వరకూ తీరనున్నట్టు రైల్వే మంత్రి తెలిపారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించే సామాన్యుల కోసం ప్రవేశపెట్టిన నాన్-ఏసీ అమృత్ భారత్ రైళ్లు ప్రస్తుతం మూడు ఉన్నాయి. అవికాక 6రైళ్లు రెడీ అయ్యాయి. ఇప్పుడు మరొక 50 అమృత్ భారత్ ట్రైన్లను తయారు చేస్తున్నట్టు అశ్విని వైష్ణవి ప్రకటించారు. ఈ అమృత్ భారత్ రైళ్ళ లో కేవలం జనరల్, స్లీపర్ క్లాసులు మాత్రమే ఉంయి. ఈ ప్రకటనతో మొత్తం మీద సామాన్యుల కష్టాలను ఇన్నాళ్లకు రైల్వే గుర్తించింది అన్న కామెంట్స్ వినపడుతున్నాయి

# చేపలకు కోళ్ల వ్యర్థాలు?.

## కంపు తో అల్లాడుతున్న సమీప గ్రామాల ప్రజలు

## పోలీసుల అదుపులో కోళ్ల వ్యర్థాలు వాహనం

కోవూరు బుచ్చిరెడ్డిపాళెం మండలంలో కోళ్ల వ్యర్థాల రవాణా జోరుగా సాగుతుంది. రాత్రుల్లో విచ్చలవిడిగా చేపలగుంటలకు అక్రమంగా కుళ్ళిన కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్నారు. ఓవైపు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోళ్ల వ్యర్థాలు తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న ఆక్వా రైతులు మాత్రం ఆమె మాటలను విస్మరిస్తున్నారు. మండలంలోని పంచేడు గ్రామంలో చేపల గుంటలకు కుళ్ళిన కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని మంగళవారం తెల్లవారుజామున గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ గ్రామం గుండ వాహనాలు వెళ్లడం వల్ల దుర్గంధం వెదజలుతుందని చిన్నారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ మేరకు వారు పోలీసులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వాహనాన్ని స్టేషన్ కు తరలించారు. కోళ్ల వ్యర్థాల తరలింపును పూర్తిస్థాయిలో నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# హైదర్ నగర్ లో ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర

శేరిలింగంపల్లి హైదర్నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి నేడు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్కు వివరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ.. ఎల్లమ్మబండ నుంచి భాగ్యనగర్ ఉషా ముల్లపూడి కమాన్ వరకు తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని అన్ని సంబంధిత శాఖలతో ఎలక్ట్రికల్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలతో కలిసి పరిశీలన చేశామని తెలిపారు. తక్షణమే రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రేవంత్ కు మరో ఐదు నెలల బోనస్...



హైదరాబాద్, జూన్ 18, భారత ప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'వ్యూహాన్ని అమలు చేయడానికి కసరత్తు చేస్తోంది. పార్లమెంటుతోపాటు అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేలా చర్యలు చేపడుతోంది. ఈ వ్యూహంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2029లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలతో కలిసి నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మార్పు దేశీయ రాజకీయాలను, విధాన నిర్ణయాలను, ఎన్నికల ప్రక్రియను గణనీయంగా ప్రభావితం చేయవచ్చు.ఒకే దేశం, ఒకే ఎన్నిక' వ్యూహం దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి లక్ష్యం వెళ్తోంది కేంద్రం. ఇది ఎన్నికల ఖర్చులను తగ్గించి, ప్రభుత్వాలపై ఎన్నికల భారాన్ని తగ్గించడానికి ఉద్దేశించబడింది. ఈ వ్యూహం పార్లమెంటు ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలను కలిపి నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది, ఇది 2029 మరియు 2034లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలతో కలిపి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించడానికి లక్ష్యం వెళ్తోంది.కేంద్ర ప్రభుత్వం ఈ వ్యూహాన్ని రెండు దశల్లో అమలు చేయాలని భావిస్తోంది, ఇది ప్రక్రియను సులభతరం చేస్తుంది. మొదటి దశలో, 2029లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలతో కలిసి దాదాపు సగం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ప్రణాళిక. ఇందులో తెలంగాణ కూడా ఉండవచ్చు. రెండవ దశలో, 2034లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలతో మిగతా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కలిపి నిర్వహించాలని యోచిస్తోంది. ఈ విధానం ప్రస్తుతం రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల షెడ్యూల్‌ను బట్టి రూపొందించబడింది, ఇది ప్రతి రాష్ట్రంలోనూ విభిన్నమైనది.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2014లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతో కలిసి నిర్వహించబడ్డాయి. అయితే, 2018లో, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతో కలిపి నిర్వహించలేదు. 2018లో, కేసీఆర్ ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికలకు సుమారు ఐదు నెలల ముందుగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించింది, ఇది పార్టీకి ప్రయోజనం చేకూర్చేందుకు వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయంగా పరిగణించబడింది. 2023లో కూడా ఇదే ప్రక్రియ అనుసరించబడింది. ఈ నేపథ్యంలో, 2029లో లోక్‌సభతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం తెలంగాణలో రాజకీయ ఉద్రిక్తతలను పెంచవచ్చు.పార్లమెంటు ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం సులభం కాదు, ఎందుకంటే ప్రస్తుతం రాష్ట్రాల్లో ఎన్నికలు విభిన్న సమయాల్లో జరుగుతున్నాయి. ఉదాహరణకు, 2024 లోక్‌సభ ఎన్నికలతో కలిసి కేవలం నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు (ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం) మాత్రమే నిర్వహించబడ్డాయి. మిగతా రాష్ట్రాల్లో ఎన్నికలు మూడేళ్ల ముందు, ఏడాది ముందు, లేదా ఏడాది తర్వాత జరిగాయి. ఈ విభిన్న షెడ్యూల్‌ను ఒకే సమయానికి తీసుకురావడం కోసం, కేంద్ర ప్రభుత్వం రెండు దశల వ్యూహాన్ని అనుసరించాలని భావిస్తోంది. ఇది 2029లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలతో కలిసి కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను, 2034లో మిగతా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించడానికి అనుమతిస్తుంది.'ఒకే దేశం, ఒకే ఎన్నిక' వ్యూహాన్ని అమలు చేయడానికి సంబంధించిన 128వ రాజ్యాంగ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ ) ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, జనసేన, వైసీపీ, ఇతర పార్టీల ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో పర్యటించి, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, మాజీ న్యాయమూర్తుల అభిప్రాయాలను సేకరించింది. ఈ పర్యటనలు ఎన్నికల ప్రక్రియపై ఉన్న ప్రభావాలను, సవాళ్లను, ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి.'ఒకే దేశం, ఒకే ఎన్నిక' వ్యూహం భారత ఎన్నికల ప్రక్రియలో ఒక పెద్ద మార్పును తీసుకురావచ్చు. తెలంగాణలో 2029లో లోక్‌సభతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం ఈ మార్పు మొదటి అడుగుగా కనిపిస్తోంది. అయితే, ఈ వ్యూహం అమలు చేయడానికి ఉన్న సవాళ్లను పరిష్కరించడం ముఖ్యం. ఈ మార్పు ద్వారా ఎన్నికల ప్రక్రియను సులభతరం చేయడం, ఖర్చులను తగ్గించడం, ప్రజాస్వామ్య ప్రక్రియలను బలోపేతం చేయడం కావచ్చు.

# రివర్స్ కౌంటర్ లో చైనా

శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం ఎలాగో, ఆంధ్రా ఒడిశా బోర్డర్ విశాఖ ప్రాంతంలో పండే గంజాయి ఎలాగో.. చైనా భూభాగంలోని అరుదైన లోహాలు కూడా అలాగ. అలాంటి అరుదైన చైనా లోహాల ఎగుమతులు ఆగిపోతే. అదే ప్రస్తుతం ఈ ప్రపంచాన్ని ఆందోళన పరుస్తోంది. ఎర్త్ మేగ్నట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు. అరుదైన ఎర్త్ మాగ్నెట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. దీంతో ఒక సప్లయ్ చైన్ కి అంతరాయం కలుగుతోంది. ఈ ఆంక్షల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ రంగంలోని పలు కీలక పరిశ్రమలను ఇవి ప్రభావితం చేసేలా తెలుస్తోంది. అమెరికా, భారత్, జపాన్ వంటి దేశాల్లో ఈ అరుదైన లోహాలపై ఆధారపడి నడుస్తున్న పరిశ్రమలు చాలానే ఉన్నాయి. ఇప్పుడీ లోహాల సరఫరా నిలిచి పోతే పరిస్థితి ఏంటన్నది ఎవ్వరికీ అర్థం కావడం లేదు. వీటి ప్రత్యామ్నయ మార్గాల అన్వేషణ జరుగుతోంది. కానీ అది అంత తేలిగ్గా సాధ్యపడుతుందా? ప్రపంచ దేశాలన్నిటికీ ఈ అరుదైన లోహం 90 శాతం మేర సప్లయ్ అవుతోంది చైనా నుంచే. కార్లు, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, వెపన్స్ తయారీ వరకూ అన్ని కంపెనీలకూ చైనా సరఫరా చేసే ఈ అరుదైన లోహమే దిక్కు. అందుకే భారత్ లో వాహన ప్రియులను ఆకట్టుకుంటోన్న స్విఫ్ట్ ప్రొడక్షన్ ఆపేస్తున్నామంటోంది సుజుకి.. స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకే ఎగుమతులు. ఇకపై స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకు మాత్రమే ఎగుమతులు చేసేలా చైనా ప్లాన్ చేస్తోంది. కొత్త విధానం రూపొందించే వరకూ ఈ మేగ్నెట్ల ఎగుమతి నిలిపేసింది డ్రాగన్ దేశం. ఏప్రిల్ 2 నుంచే ఈ నిషేధం అమల్లో ఉందని అంటోంది న్యూయార్క్ టైమ్స్. ఇప్పటికే చైనాలోని అనేక పోర్టుల దగ్గర ఈ ముడి పదార్థాల షిప్మెంట్లు ఆగిపోయినట్టు తెలుస్తోంది. చైనా ఈ లోహాలు, మేగ్నెట్లను ఆపేస్తే.. అమెరికాలోని చాలా కంపెనీలకు కష్టకాలం తప్పదు. అమెరికన్ డిఫెన్స్ మినిస్ట్రీతో కాంట్రాక్టులు కుదుర్చుకుని వెపన్స్ తయారు చేస్తోన్న లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ వంటి కంపెనీలపై నా తీవ్ర ప్రభావం చూపుతుంది. లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ పై తీవ్ర ప్రభావం. భూమిలోంచి తవ్వి తీసే అరుదైన మూలకాలు, లోహాలతో పాటు మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనా ఎప్పటి నుంచో ఫస్ట్ ప్లేస్ లో ఉంటోంది. ఇక్కడి నుంచే వివిధ రంగాలకు అవసరమయ్యే లోహాలు సరఫరా అవుతున్నాయి. మయన్మార్, లావోస్ నుంచి కూడా ఇవి సరఫరా అవుతున్నా.. ఆ సప్లై చైన్ లోనూ చైనా పాత్ర ఎంతో కీలకం. దీంతో ఈ అరుదైన మూలకాలు, లోహాల కోసం ప్రపంచ దేశాలన్నీ డ్రాగన్ కంట్రీపై ఆధారపడక తప్పని స్థితి. చైనా నుంచి 17 అరుదైన మూలకాల సరఫరా. చైనా నుంచి సప్లై జరిగే 17 అరుదైన మూలకాలను ఎలక్ట్రిక్ కార్లు, మోటార్లు, డ్రోన్లు, రోబోలు, జెట్ ఇంజిన్లు, లేజర్ పరికరాలు, కార్ల హెడ్ లైట్లు, స్పార్క్ ప్లగ్ లు, కెపాసిటర్లు, కంప్యూటర్ చిప్ లు, ఏఐ సర్వర్లు, స్మార్ట్ ఫోన్ల తయారీలోనూ ఈ లోహాలు, మూలకాలతో పాటు మేగ్నెట్లను వాడుతుంటారు. సమారియం, గాడోలినియం, టెర్బియం డిస్ప్రోసియం. చైనా సప్లై చేసే ఈ లోహాల్లో సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, ఎట్రియం వంటి కీలక మూలకాల ఎగుమతులు ఎప్పుడు నిలిచిపోతాయో.. ఎన్నో రంగాలకిది భారీగా షాకిచ్చేలా తెలుస్తోంది. అమెరికాలో ఒకే ఒక్క అరుదైన లోహాల గని. అమెరికాలో కూడా ఇలాంటి లోహాల గనులున్నాయి. కానీ అది ఒకే ఒక్కటిగా ఉంది. దాన్నుంచి తీసే ముడి సరుకులు.. అక్కడి అవసరాలను తీర్చేలా లేదు. అందుకే ఇంత యుద్ధంలోనూ ఉక్రెయిన్ తో యూఎస్ భారీ మినరల్ డీల్ కుదుర్చుకుంది. ఉక్రెయిన్ కాబట్టి దానికంటూ నాటో బలగాలతో పనుంది కాబట్టి.. ఒప్పుకుంది. అదే చైనాకు అలాంటి అవసరమే లేదు. మరి డ్రాగన్ని ఎలా దారికి తేవాన్నది అతి పెద్ద టాస్క్ గా మారింది ట్రంప్ సర్కార్ కి. ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? అంత పెద్ద అమెరికా భూభాగంలో అరుదైన ఖనిజాలు ఎందుకు లేవు? ఉన్నా వాటి తవ్వకాలకు అక్కడొస్తున్న తలనొప్పులేంటి? ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? ఇటు సర్వీస్ పరంగా చూస్తే భారత్, ప్రొడక్షన్ పరంగా చూస్తే చైనా, చాకిరీ పరంగా చూస్తూ ఆఫ్రికా, ఫుడ్డు పరంగా చూస్తే మెక్సికో.. మార్కెట్ పరంగా చూస్తే రకరకాల దేశాలు.. ఏంటీ అమెరికా దుస్థితి? అమెరికా చైనా గొడవ ఈనాటిది కాదు. కేవలం ట్రంపు సుంకాలే కారణం కాదు. అధునాతన చిప్ ల అమ్మకాలను నిషేధించేలా గత బైడెన్ గవర్నమెంట్ లోనూ డెసిషన్ తీస్కుంది చైనా. గాలియం, జెర్మేనియం, యాంటీమోని వంటి సూపర్ హార్డ్ ఖనిజాల అమ్మకాలపై నిషేధం విధించింది డ్రాగన్ కంట్రీ. అరుదైన లోహాలకు రక్షణ రంగానికి లింకు. ఇప్పుడు చైనా లోహాల నిలిపివేత ద్వారా వచ్చే చిక్కేంటంటే.. రక్షణ రంగంలో వీటి పాత్ర పెద్ద ఎత్తున ఉంటుంది. ఆయుధ తయారీలో ఈ లోహాలనే వాడాల్సి ఉంటుంది. మరి అమెరికాలో ఇలాంటి అరుదైన లోహాలుండవా? అని చూస్తే.. ఉంటాయి కానీ.. ఇక్కడి చట్టాలు, ప్రభుత్వ విధానాల కారణంగా తవ్వకాలు కష్టతరం అవుతోంది. ఇదే అదనుగా భావించిన చైనా చెలరేగిపోతోంది. అంత పెద్ద అమెరికాను అన్నిటికీ తనపై ఆధారపడేలా చేసి ఆడిస్తోంది. దీన్నే కట్టడి చేయాలంటారు ట్రంప్. కానీ అది చూస్తే ఏదో ఒక విధంగా సాధ్యం కాని దుస్థితి. ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. ప్రపంచ ఖనిజ ఉత్పత్తిలో.. చైనా ఆధిపత్యానికి గండి కొట్టాలంటే.. గనుల తవ్వకాల్లో ఆదేశ విధానాలను పునః పరిశీలించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ అమెరికా ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. అక్కడేదీ ఒరిజినల్ అమెరికన్ మేడ్ ఉండదు. పెట్రోల్ నుంచి పిన్నీసు వరకూ ప్రతిదీ ఇతరులపై ఆధారపడక తప్పదు. దీంతో సర్వీస్ సెక్టార్లో భారత్, ప్రొడక్షన్లో చైనాను మించి పోవడం ఈ దేశానికి సాధ్య పడటం లేదు. దానికి తోడు ఇక్కడి ఖనిజ వనరులను తవ్వడానికి అనుమతించదు అమెరికన్ అధికార యంత్రాంగం.

యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం చైనా ప్రస్తుతం అమెరికా జర్మేనియం అవసరాల్లో 54 శాతం మేర అందిస్తుంది. ఇక సెమికండక్టర్లలో వాడే గాలియంను 1987 నుంచి యూఎస్ లో తవ్వడం లేదు. జపాన్, జర్మనీ, చైనా నుంచి దిగుమతి చేసుకుంటోంది. చిన్నమొత్తంలో ఇక్కడ ఖనిజ లోహాలున్నా వాటిని కావాలనే తవ్వనివ్వడం లేదు. పర్యావరణ పరంగా మన దేశం బాగుండాలన్న కోణంలో అన్నిటికీ ఇతరుల మీద ఆధారపడ్డమే అధికం. పర్యావరణ పరంగా అనేక ఆంక్షలు విధించే అమెరికా. బేసిగ్గా అమెరికన్ సైకాలజీ ఎలాంటిదంటే.. ఆ దేశ పౌరులకు అన్నీ సమయానికి అందజేయడమే. ఇదే ఆ దేశ పరిపాలన ముఖ్య ఉద్దేశం. అందుకే యూఎస్ తన దగ్గరున్న ఆయుధాలతో పెద్దన్న పాత్ర పోషిస్తూ.. నయానా భయానా ఇతర దేశాల నుంచి తమకు కావల్సిన అవసరాలను తీర్చుకుంటుంది.

ఇంపోర్ట్ పైనే ఎక్కువ ఫోకస్ పెడుతుంది. ఒక రకంగా చెబితే.. తమ దేశం మాత్రం పర్యావరణ పరంగా పుష్కలంగా ఉండాలి. తమకు కావల్సిన వస్తువులు ఇతర దేశాలు ఏమై పోయినా.. తవ్వేసి.. లాక్కోవాలి. ఇదే బేసిక్ అమెరికన్ థియరీ. వెస్ట్ వర్జీనియాలోని పాత బొగ్గు గని, నార్త్ డకోటాలోని లిగ్నైట్ గని.. అప్పటికీ అమెరికాలో కొన్ని సంస్థలు.. ఖనిజాలను వెలికితీసే మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఉదాహరణకు వెస్ట్ వర్జీనియాలోని పాత బొగ్గు గని, నార్త్ డకోటాలోని లిగ్నైట్ వంటి మూలకాలను తవ్వడానికి ట్రై చేస్తున్నారు.

ఇడాహోలో యాంటిమోనీ గనిని సైతం ఇలాగే తవ్వే యత్నం చేస్తున్నారు. ఇందుకుగానూ రక్షణ శాఖ నుంచి 5 లక్షల డాలర్ల గ్రాంటును తీసుకుందీ కంపెనీ. ప్రస్తుతం ఈ యాంటిమోనీ సరఫరా.. 90 శాతం వరకూ చైనా, రష్యా, తజకిస్తాన్ దేశాల నుంచే జరుగుతోంది. తవ్వకాలు తిరిగి ప్రారంభించిన అమెరికా. చైనాను ఎలాగైనా సరే దారికి తేవడంలో భాగంగా ట్రంప్ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అది బెడిసి కొడుతోంది. ట్రంప్ డెసిషన్స్ కారణంగా.. మస్క్ లాంటి అమెరికన్ బిజినెస్ మెన్ కి తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది. ఏ విభాగంలో చూసినా అమెరికా కన్నా బలమైన దేశం చైనానే. ఇటు జనాభా పరంగా, అటు ఆర్థికంగా, ఖనిజాల పరంగా.. చైనాను ఢీ కొట్టి ముందుకెళ్లడం యూఎస్ కి సాధ్యం కాదు. కానీ అమెరికన్ బ్లడ్ గ్రూప్ లో అలా తలొంచుకుని కూర్చోవడమే తెలీదు. ఏదో ఒక రకంగా దారికి తెచ్చుకోవడంలో అనుక్షణం పావులు కదుపుతూనే ఉంటుంది యూఎస్ అడ్మినిస్ట్రేషన్. ఇక్కడ ట్రంప్, బైడెన్ తేడా లేదు. అధ్యక్షుడు ఎవరైనా.. సరే ఇదే తరహా పాలన కొనసాగుతుంది. అదంత తేలిగ్గా ఒప్పుకోని అమెరికా.

ఇరుగు పొరుగున ఉన్న కెనెడా, మెక్సికోలతోనే యూఎస్ ఎడమొహం పెడమొహంగా ఉంటోంది. 25 శాతం సుంకాల దెబ్బకు కెనడియన్లు అమెరికాలో అడుగు పెట్టకూడదంటూ ఒట్టేసుకున్నారు.

దీంతో అమెరికన్ టూరిజం పడకేసింది. మెక్సికన్లు దేశంలోకి చొరబడకుండా ఉండేలా.. గోడ కడతానంటారు ట్రంప్. ఒక వేళ అలాంటిదే జరిగితే అమెరికాలోని పారిశుధ్యం ముక్కు పుటాలను అదరగొడుతుంది. అంతేనా రుచికరమైన వంటలకు కూడా అలమటించాల్సి వస్తుంది. ఒక పక్క చూస్తే మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అంటోన్న ట్రంప్ ఉద్దేశమేంటి? ఇతరులను తమ దేశానికి రానివ్వకుండా చేసి.. వారు చేసే పనులు స్థానిక అమెరికన్లు దక్కించుకోవాలనే. కానీ ఇప్పటికే ప్రపంచ భోగాలన్నిటినీ అప్పనంగా అనుభవించిన అమెరికన్లు.. కాయకష్టం చేసి తమకు అవసరమయ్యే ఉత్పత్తుల తయారీ సాధ్యమయ్యే పనేనా? అన్నదొక ప్రశ్న. ఖనిజ యుద్ధంగా మారనున్న వాణిజ్య యుద్ధం. చైనాను ఎలాగైనా సరే బీట్ చేయాలని భావించింది యూఎస్.. ఆ దేశ ఆధిపత్యాన్ని సహించేది లేదంటూ తెగేసి చెబుతోంది..

యూరోపియన్ కంట్రీస్ తో కలసి ట్రంప్ చేస్తోన్న ఈ వాణిజ్య యుద్ధం ఇప్పుడు ఖనిజ యుద్ధంగానూ మారుతోంది.

# సింగరేణిలో బంగారం

హైదరాబాద్, జూన్ 18,జాగా సంస్థకు చెందిన బొగ్గు గనుల మట్టి, విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడుతున్న బూడిదలో అరుదైన భూ మూలకాల ఉనికిని గుర్తించింది. ఈ అరుదైన మూలకాలు అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్‌తో ఉండడం, వాటిని వాణిజ్య ఉత్పత్తులుగా మార్చే అవకాశం సింగరేణికి ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలను అందించనుంది.తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి. నల్ల బంగారంగా పిలిచే బొగ్గును ఉత్పత్తి చేస్తున్న సింగరేణి.. ప్రస్తుతం ఇతర రంగాలపైనా దృష్టిపెట్టింది. ఇప్పటికే థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. తాజాగా సంస్థకు చెందిన బొగ్గు గనుల మట్టి, విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడుతున్న బూడిదలో అరుదైన భూ మూలకాల ఉనికిని గుర్తించింది.

ఈ అరుదైన మూలకాలు అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్‌తో ఉండడం, వాటిని వాణిజ్య ఉత్పత్తులుగా మార్చే అవకాశం సింగరేణికి ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలను అందించనుంది.సింగరేణి బొగ్గు గనుల మట్టి, మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని 1,200 మెగావాట్ల సింగరేణి థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడే ఫ్లై యాష్‌లో సిరియం, లాంథనం, నియోడిమియం, ప్రసియోడిమియం, గాడోలినియం, డిస్ప్రోసియం, లుటీషియం వంటి 14 రకాల అరుదైన ఖనిజాలు ఉన్నట్లు భువనేశ్వర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ పరీక్షల్లో తేలింది. అలాగే, రామగుండం రెండో ఉపరితల గని, ఖమ్మం జిల్లా కల్లూరు అటవీ ప్రాంతంలోని మట్టిలో వెనేడియం, స్ట్రాంటియం, జిర్కోనియం వంటి కీలక ఖనిజాలు ఉన్నట్లు జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ఆవిష్కరణ సింగరేణిని ఖనిజ అన్వేషణలో కీలకంగా మారనుంది.అరుదైన భూ మూలకాలు సిరామిక్, వైద్య పరికరాలు, గాజు, రంగులు, ఐరన్ పరిశ్రమ, రాకెట్ సైన్స్, అణు రియాక్టర్లు వంటి విభిన్న రంగాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. స్మార్ట్‌ఫోన్‌ల నుంచి గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీల వరకు, ఈ మూలకాల డిమాండ్ అంతర్జాతీయ మార్కెట్లో నిరంతరం పెరుగుతోంది. సింగరేణి ఈ మూలకాలను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చగలిగితే, ఆదాయ వృద్ధితోపాటు భారత ఖనిజ రంగానికి గణనీయమైన ఊతం లభిస్తుంది. అంతర్జాతీయంగా చైనా ఈ రంగంలో ఆధిపత్యం కలిగి ఉండగా, సింగరేణి ఈ ఆవిష్కరణ ద్వారా భారత్‌ను ప్రత్యామ్నాయ సరఫరాదారుగా స్థాపించే అవకాశం ఉంది.అరుతైన మూలకాలను వాణిజ్య స్థాయిలో వెలికితీయడం సాంకేతికంగా, ఆర్థికంగా సవాలుతో కూడుకున్న ప్రక్రియ. సింగరేణి ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్‌కు అధ్యయన బాధ్యతలను అప్పగించింది. ఈ అధ్యయనం సాంకేతిక విధానాలు, ఖర్చు?ప్రయోజన విశ్లేషణ, అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని మూలకాల వెలికితీతకు రోడ్‌మ్యాప్ రూపొందిస్తుంది. అలాగే, సింగరేణి జియో సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు చేయడం ద్వారా గనుల మట్టి, ఫ్లై యాష్‌లో ఖనిజాల ఉనికిని విశ్లేషించే సామర్థ్యాన్ని పెంచుకోనుంది.సింగరేణి ఈ రంగంలో అడుగు పెట్టేందుకు జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియా క్వీన్స్‌లాండ్ ప్రభుత్వంతో సహకార చర్చలు జరుపుతోంది. ఆస్ట్రేలియా ఖనిజ రంగంలో అనుభవం, సాంకేతిక నైపుణ్యం సింగరేణికి ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే, ప్రభుత్వ?ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా జాయింట్ వెంచర్‌ల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కీలక ఖనిజ గనుల వేలంలో పాల్గొనేందుకు సింగరేణి సన్నద్ధమవుతోంది. ఈ చర్యలు సింగరేణిని అంతర్జాతీయ ఖనిజ రంగంలో పోటీదారుగా నిలపనున్నాయి.అరుదైన మూలకాల వెలికితీత, వాణిజ్యీకరణ సింగరేణి ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే కాకుండా, భారత్‌ను కీలక ఖనిజ సరఫరా గొలుసులో బలమైన ఆటగాడిగా స్థాపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రక్రియకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం ద్వారా స్థానిక ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టికి దోహదపడుతుంది.

వ్యూహాత్మకంగా, ఈ ఆవిష్కరణ భారత్‌ను చైనాపై ఆధారపడకుండా సరఫరాలో స్వావలంబన సాధించే దిశగా నడిపిస్తుంది. ఇది జాతీయ భద్రతకు కూడా కీలకం.సింగరేణి బొగ్గు గనుల్లో అరుదైన భూ మూలకాల ఆవిష్కరణ భారత ఖనిజ రంగంలో కొత్త అధ్యాయం. సాంకేతిక అధ్యయనాలు, అంతర్జాతీయ సహకారం, ప్రభుత్వ మద్దతు ద్వారా సింగరేణి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలిగితే, ఆర్థిక వృద్ధితోపాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత్ ఖనిజ రంగం ఆధిపత్యాన్ని సాధించవచ్చు.

## నిండా ముంచేస్తున్న సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్, జూన్ 18,ఇన్‌స్టా.. స్నాప్‌చాట్.. ఫేస్‌బుక్.. వాట్సాప్.. ఇలా అన్ని రకాల సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి కొంతమంది సైబర్ నేరగాళ్లు నిలువునా దోచేస్తున్నారు. రోజూ కొన్ని వేల మంది అమాయకులు సైబర్ చీటర్స్ చేతిలో మోసపోయి.. లక్షలాది రూపాయల డబ్బు పోగొట్టుకుంటున్నారు. అలాంటి బాధితులు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు పోలీసులు. సైబర్ క్రైమ్స్ కేసుల ఎఫ్ఐఆర్ విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సూచనలు చేశారు.అయితే ఈ ఏడాదిలో ఇప్పటివరకు సైబర్ మోసాలపై జనాభా ఎక్కువ పైగా కేసులో ఒక్క బంజర హిల్స్ పోలీస్ స్టేషన్లో మాత్రమే నమోదు అయ్యాయి అంటే పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు ఫోన్ లోకి వచ్చే లింకులను నొక్కడంతో అక్కడ మొదలయ్యే మాటలు చివరకు డబ్బులు పోగొట్టే పరిస్థితులకు దారితీస్తోంది. గత కొంతకాలం నుంచి సైబర్ మాసాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రధాన కూడళ్ల వద్ద, హాస్పిటల్స్ వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు పోలీసులు.మీరు కరెంటు బిల్లు చెల్లించలేదంటూ మీ కరెంటు మీటర్ కట్ చేస్తామని ఓ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కు ఫోన్ చేశారు సైబర్ కేటుగాళ్లు. తాను డబ్బులు చెల్లించినట్లు చెప్పినప్పటికీ వినకుండా ఓ లింకును పంపించి అందులో చెల్లించాల్సిందిగా బురిడీ కొట్టించారు. ఆ తర్వాత లింకును ఓపెన్ చేసి డబ్బులు చెల్లించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తాను మోసపోయినట్లు గ్రహించి బంజారా హిల్స్ పోలీసులను ఆశ్రయించారు. మరోవైపు ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చిన పార్సెల్‌లో డ్రగ్స్ ఉన్నాయని, నకిలీ డాక్యుమెంట్ సైతం మీరు తీసుకెళ్తున్నారు అంటూ భయభ్రాంతులను గురిచేసి డబ్బులను దోచుకుంటున్నారు సైబర్ కేటుగాళ్లు.ఈ విధంగా రకరకాల మోసాలకు పాల్పడుతున్న సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మధురానగర్, పంజాగుట్ట, బోరబండ, మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచూ సిబ్బంది తోపాటు అధికారులు అవగాహన కార్యక్రమాలు ఇస్తున్నారు. ఇక మోసపూరితమైన ఆన్‌లైన్ యాప్స్ లో పెట్టుబడులు పెట్టిన నష్టపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలని ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే డయల్ హండ్రెడ్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాల్సిందిగా కోరుతున్నారు. కస్టమర్ కేర్‌కు సంబంధించిన నెంబర్లను ఫోన్ లింక్స్ ను ఓపెన్ చేసి తమ అకౌంటు డీటెయిల్స్ ను అపరిచిత వ్యక్తులకు తెలియకుండా జాగ్రత్త పడాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్పామ్ లింక్‌లు, ఫ్రాడ్ అప్లికేషన్లను క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు పోలీసులు.

# వానొస్తే... హైడర్ బాద్...

హైదరాబాద్, జూన్ 18, హైదరాబాద్ నగరం పేరుకు విశ్వనగరం..వానొస్తే నరకం. కొద్దిపాటి వానస్తే చాలు మెయిన్ రోడ్డలలో నీరు నిలిచిపోతుంది. దీనితో వాహనదారులు నానా యాతన పడుతున్నారు. గత ప్రభుత్వాలు ఈ సమస్యపై ఏనాడూ దృష్టి పెట్టకపోవడంతో వానాకాలంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతన్నాయి. ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో ఖరీదైన వస్తువులన్నీ పాడైపోతున్నాయని జనం గగ్గోలు పెడుతున్నారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇకపై ఈ సమస్యలకు పరిష్కారం లభించనుంది. జీహెచ్ఎంసీ అధికారులు దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెల రోజుల వ్యవధిలో దీనికి సంబంధించిన పనులను పురపాలక శాఖ ఆధ్వర్యంలో బల్దియా అధికారులు మొదలు పెట్టి పూర్తి చేయబోతున్నారు. వర్షాలతో చెరువులుగా మారే ప్రాంతాల్లో దానికి సమాంతరంగా పెద్ద సంపు తవ్వి అందులోకి మళ్లించే ఏర్పాటు చేయనున్నారు. ఈ సంప్ నుంచి నీటిని మోటార్లు ద్వారా సమీపంలోని అతిపెద్ద నాలాలకు తరలిస్తారు.ఏకధాటిగా 2సెం.మీ.ల వర్షం పడితే చాలు దాదాపు 50చోట్ల చెరువుల్లా మారుతున్నాయి. ఇందులో 20 వరకు ప్రధాన ప్రాంతాల్లో మోకాలి లోతు నీరు నిలుస్తోంది. మొదటి దశలో 12 చోట్ల సంపులు నిర్మించాలని నిర్ణయించారు. పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఈ నెలాఖరుకే పనులు పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్ నుంచి శంషాబాద్ వెళ్లే మార్గంలో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 264 శివరాంపల్లి దగ్గర భారీ వర్షం పడితే ఈ ప్రాంతం చెరువుగా మారుతోంది. రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా దీనికి సమీపంలోని ప్రభుత్వ స్థలంలో 1.50లక్షల లీటర్ల సామర్థ్యంతో సంపును నిర్మించనున్నారు. ఈ నీటిని వెంటవెంటనే మోటార్ల ద్వారా బుల్కాపూర్ నాలాలోకి తరలిస్తారు.హుస్సేన్‌సాగర్ చుట్టూ నీరు నిల్చే ప్రాంతాల్లోనూ ఇలాగే సంపుల నుంచి సాగర్‌లోకి పంపించనున్నారు.రాజ్‌భవన్ రోడ్డులోని లేక్ వ్యూ అతిథి గృహం దగ్గర సంపును తవ్వబోతున్నారు. మొదటి దశ పనులు పూర్తయిన తరువాత రెండో దశలో మరికొన్నిచోట్ల నిర్మించాలని నిర్ణయించారు

సిటీలో 25 వేలకుపైగా మ్యాన్ హోల్స్

హైదరాబాద్ లోని రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. ప్రతీరోజూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదువుతూనే ఉంటాయి. ఇక వర్షం కురిసిందంటే కిలో మీటర్ దూరం వెళ్లాలంటే గంటల సమయం పడుతుంది. దీనికితోడు ఎక్కడ మ్యాన్ హోళ్లు ఉంటాయోనన్న ఆందోళన. పలువురు వాహనదారులు మ్యాన్ హోళ్లలో పడి మరణించిన సందర్భాలు ఉన్నాయి. అయితే, గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న లోతైన మ్యాన్ హోళ్లను ప్రజలు గుర్తించేలా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. అవి అత్యంత ప్రమాదకరమని చెప్పేలా వాటికి ఎరుపు రంగును అద్దుతోంది.గ్రేటర్ పరిధిలో మొత్తం 25వేలకుపైగా లోతైన మ్యాన్ హోళ్లు ఉన్నాయి. వీటిపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, వాటిని ప్రజలు తేలికగా గుర్తించేందుకు ఎరుపు రంగు పూస్తున్నారు. తద్వారా వానా కాలంలో, వర్షాలు పడిన సమయంలో మ్యాన్ హోళ్లలో పడకుండా ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇదిలాఉంటే.. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసినప్పుడు రహదారులపైకి భారీగా వర్షపు నీరు చేరుతుంది. ఆ నీరు వెళ్లుందుకు కొందరు మ్యాన్ హోళ్లను తెరుస్తుంటారు. తద్వారా వాహనదారులకు ప్రమాదం పొంచిఉంటుంది. అలాంటి పరిస్థితి లేకుండా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. దీనికితోడు మ్యాన్ హోళ్లను ఎవరైనా తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. జలమండలి చట్టం 1989 సెక్షన్ 74 ప్రకారం అక్రమంగా మ్యాన్ హోళ్లు తెరిస్తే క్రిమినల్ కేసులు పెట్టే అధికారం జలమండలికి ఉంది. దీంతో ఎవరైనా తమ ఇష్టానుసారంగా ఎరుపు రంగువేసిన మ్యాన్ హోల్స్ తెరిస్తే ఇక నుంచి జైలు ఊచలు లెక్కించాల్సిందే. నగర వాసులు ఎరువు రంగు వేసిన మ్యాన్ హోల్స్ జోలికి ఎట్టిపరిస్థితుల్లో వెళ్లకండి. మరోవైపు సీవరేజ్ సమస్యలు ఉంటే ప్రజలు లమండలి వినియోగదారుల సేవా కేంద్రం 155313కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

## సాగులో టెక్నాలజీ

అదిలాబాద్,జూన్ 18, ఒకప్పుడు దుక్కి దున్నాలన్నా, విత్తనాలు వేయాలన్నా, ఎరువులు చల్లాలన్నా, కలుపు తొలగించాలన్న ప్రతి పని ని రైతులు కూలీలు చేసుకునేవారు. లేదా ఒకరికొకరు పరస్పరం అవగాహనతో పనులు కానిచ్చేవారు. కానీ ప్రస్తుతం ట్రెండు మారింది. ప్రతి పనిని సమయం, డబ్బు వృథా చేయకుండా రైతులు వినూత్న రీతిలో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ, యాంత్రికరణతో ముందుకు సాగుతున్నారు. రాను రాను హైటెక్ కాలంలో కూలీల కొరత కారణంగా సకాలంలో ఎరువులు, విత్తనాలు అలకడానికి యంత్రాలను ఉపయోగిస్తూ డబ్బును సమయాన్ని ఆదా చేసుకుంటున్నారు.వానకాలం సాగు మొదలైంది. అడపాదడప వర్షాలు పడుతుండడంతో రైతులు పొలం బాట పడుతున్నారు. దుక్కి దున్నడం మొదలుకొని విత్తనాలు వేయడం, ఎరువులు వేయడం, కలుపులు తీయడం వరకు గతంలో కూలీలతో చేసే పనిని యంత్రాలతో చేస్తున్నారు. కూలి రేట్లు పెరగడంతో రైతులు యంత్రాల పైన దృష్టి సారిస్తున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో యాంత్రీకరణ క్రమక్రమంగా పెరుగుతోంది. యాంత్రీకరణ లేక ముందు రైతులు ఎవరు ఎద్దులతో వారు అరకతోనే అన్ని రకాల విత్తనాలు వేసేవారు. ఎకరం పొలంలో విత్తనాలు నాటడానికి కనీసం ముగ్గురు నుంచి నలుగురు కూలీలు, అరక అవసరమయ్యేది. అయితే కూలి రేట్లు పెరగడంతో రైతులు యంత్రాలతో పనులు చేయిస్తున్నారు. ఒక్కో కూలీకి రోజుకు విత్తనాలు వేయడానికి రూ. 300 నుంచి రూ. 400, అరక మనిషికి రూ. 1000, ఎద్దులకు రోజుకు 3000 కిరాయి ఉంది. మొక్కజొన్న సాగుకు ఎకరానికి విత్తనాలు వేయడానికి రూ. 4,000 నుంచి రూ. 5,000 వరకు అవుతున్నాయి. అదేవిధంగా పసుపుకు రూ. 5000 నుంచి రూ. 7,000 వరకు అవుతున్నాయి. కానీ అదే ఎకరం మొక్కజొన్న విత్తనాలు ట్రాక్టర్ తో వేయడానికి రూ. 2000, పసుపు వేయడానికి రూ. 3500 ఖర్చు మాత్రమే అవుతున్నాయి. దీంతో సమయం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు కూడా సగానికి తగ్గుతున్నాయని రైతులు చెబుతున్నారు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మినహా మైదానంలో రైతులంతా ట్రాక్టర్లు డ్రోన్లు,తదితర యంత్రాలపైనే వ్యవసాయం చేస్తున్నారు. అన్ని రకాల విత్తనాలు యంత్రాలతోనే నాటుతున్నారు.పంట పొలాల్లో పురుగుల మందుల పిచికారి, ఎరువులు చల్లడం, విత్తనాలను వేయడం వంటి తదితర పనులకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. సేద్యానికి కూలీల కొరత ప్రధాన సమస్యగా మారిన తరుణంలో దాన్ని అధిగమించేందుకు అన్నదాతలు డ్రోన్లు ఉపయోగిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలో కొందరు యువకులు వ్యవసాయంపై అవగాహన కోసం హైదరాబాదు లాంటి పట్టణ ప్రాంతాల్లో శిక్షణ పొంది డ్రోన్లు కొనుగోలు చేసుకుని ఆయా గ్రామాల్లో రైతులకు సేద్యం అందిస్తూ ఉపాధి పొందుతున్నారు. రోజుల శిక్షణ తీసుకున్న అనంతరం ఐదు లక్షలతో డ్రోన్లు కొనుగోలు చేసి పంట పొలాల యజమానులకు సంప్రదించి పురుగు మందు పిచికారి కోసం కిరాయిలకు ఇస్తున్నారు. డ్రోన్ల ద్వారా సమయంతో పాటు పురుగుమందులు వృధా కాకుండా ఉంటాయని రైతు గంగారెడ్డి చెప్పారు.చేతి పంపు ద్వారా పిచికారి చేస్తే ఎకరానికి అయ్యే ఖర్చులలో డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే సుమారు రూ. 1000 ఆదా అవుతాయని, 20 నిమిషాలలో ఎకరం పొలానికి పురుగుమందు పిచికారి చేయవచ్చు అని అన్నారు. జామ, నిమ్మ, దానిమ్మ, మామిడి, మునగ తదితర ఎత్తయిన పంటలకు డ్రోన్లు చాలా ఉపయోగపడతాయని రైతులు చెబుతున్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత.. భరించేది ఎలా

హైదరాబాద్, జూన్ 18, ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు. ఎన్ని కష్టాలు భరించైనా సరే యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్నారు. ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ వీరి దూకుడుకు కళ్లెం వేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయి. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ఇరుకైన భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 90 శాతం స్కూళ్ల పరిస్థితి ఇలాగే ఉంది. ఇరుకైన గదుల్లోనే తరగతులు జరుగుతున్నాయి. అందులోనూ సెక్షన్ వారీగా విభజిస్తూ? భవనమంతా పిల్లలతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహధారుడ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ? పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉంటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి. ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగాత్మక (సైన్స్) పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు. తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి. అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకోవాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. కానీ చాలా ప్రైవేటు బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ బడులు ముందంజలో ఉంటున్నాయి. ప్రతి బడిలోనూ గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామమాత్రంగా సింగిల్ రూమ్ లోనే ఏర్పాటు చేస్తూ? లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్నింటిలో వాటి జాడే ఉండటం లేదు. ప్రైవేటు బడుల్లో అతిపెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం! వందలాది మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికీ వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇవి ఏ మాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్యలను ఫేస్ చేస్తున్నారుచాలా ప్రైవేటు పాఠశాలలకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయి. కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ సర్టిఫికెట్ లు కూడా ఉండటం లేదు. ప్రైవేట్/ కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా డొనేషన్ పేరుతో రాబడుతున్నారు. దీనికి సంబంధించి ఏ ఒక్క కాగితం కూడా ఉండదు. కేవలం స్కూల్ ఫీజుకు మాత్రం రశీదులు ఇస్తున్నారు. చట్ట ప్రకారం? డొనేషన్ లు తీసుకోవటం నిషేధం. కానీ దాదాపు అన్ని ప్రైవేటు బడులు? డొనేషన్ల పేరుతో కోట్ల రూపాయలను వెనక్కి వేసుకుంటున్నాయి. ఓవైపు డొనేషన్లు.. మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. ప్రైమరీ, హై స్కూల్ కు భోదించే టీచర్లకు రూ. 15 నుంచి రూ. 30 వేల లోపే చెల్లిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం? రూ. 30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి. చాలా బడుల యాజమాన్యాలు సకాలంలోనే విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పది రోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేటు బడుల్లో పని చేసే చాలా మంది టీచర్లకు పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కూడా ఉండటం లేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించటం లేదు. ఇక వేసవి సెలవులు వస్తే పూర్తిగా జీతాలు ఉండవు. ఈ టైంలో టీచర్ల చెప్పలేనన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ బ్రాంచ్ ఒక చోట ఉంటే? ఆ క్యాంపస్ కు అనుగుణంగా మరికొన్ని బడులు ఉంటున్నాయి. వీటిని ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్‌నేషనల్, ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో నడిపిస్తున్నారు. ఒక్కో క్యాంపస్ లో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. చట్టప్రకారం? ఇలాంటి తోక పేర్లతో పాఠశాలలను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు? పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళు_న్నాయి. పేరేంట్స్ కమిటీలు పేరుకే అన్న చందంగా మిగిలిపోతున్నాయి. ప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదు. ఫీజుల నియంత్రణ నుంచి బడుల్లో మౌలిక వసతులు, టీచర్ల నియాకం వరకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం దశలోనే తనిఖీలు కాకుండా? నిరంతరం జరిపేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేటు బడులపై నిఘా వ్యవస్థ ఉండాలని? యథేచ్ఛగా ఫీజులు వసూలు చేసే బడులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రైవేటు బడుల్లో మౌలిక వసతుల కల్పనపై హిందుస్థాన్ టైమ్స్ తెలుగుతో ఉస్మానియా వర్శిటీ విద్యార్థి సంఘ నాయకుడు చటారి దశరథ్ మాట్లాడారు. ప్రైవేటు బడులు ఇష్టారాజ్యాంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. డొనేషన్లపై నిషేధం ఉన్నప్పటికీ. భారీ స్థాయిలో తీసుకుంటున్నారని చెప్పారు.

ప్రైవేటు బడుల ప్రాంగణంలో బుక్స్, స్టేషనరీ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ చాలా బడులు ఈ తంతును కొనసాగిస్తున్నాయని తెలిపారు. "హైదరాబాద్ నగరంలో ప్రైవేటు బడుల నిర్వహణ దారుణంగా ఉంటోంది. ఇరుకైన భవనాల్లో తరగతులు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించటం లేదు. టెట్ అర్హత సాధించిన వారినే టీచర్లుగా రిక్రూట్ చేసుకోవాలి. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేటు టీచర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు.

వారికి పే స్కేల్ అమలు చేయాలి. ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కల్పించాలి. నిబంధనలు పాటించని స్కూళ్ల అనుమతులను రద్దు చేయాలి. ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు సమగ్రమైన చట్టం తీసుకురావాలి" అని దశరథ్ అభిప్రాయపడ్డారు.

# ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి

హైదరాబాద్ తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వెయ్యి మంది నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఈ విచారణలో గుర్తించారు. తెలంగాణలో 650 మంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కనుగోన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి.. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన చేరి వేసినట్లు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహరంలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వెయ్యి మంది ఫోన్లు ట్యాపింగ్.. వెలుగులోకి సంచలన విషయాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వెయ్యి మంది నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఈ విచారణలో గుర్తించారు. తెలంగాణలో 650 మంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కనుగోన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌కు చేరవేసినట్లు సమాచారం

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో బాధితుల నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నారు. అందులోభాగంగా టీపీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ అధికారుల ముందు హాజరయ్యారు. ఈ ట్యాపింగ్ వల్ల తాము ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామో సిట్ అధికారులకు ఆయన వివరించారు.

ముచ్చటగా మూడోసారి అధికారాన్ని అందుకోవాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ క్రమంలో రాష్ట్రంలోని విపక్ష నేతలతోపాటు స్వపక్షంలోనే వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేతలు.. అలాగే పక్క రాష్ట్రంలో పలువురి నేతల దృష్టి సారించింది. అందులో భాగంగా వారి ఫోన్లను ట్యాప్ చేసింది. అయితే 2023 ఏడాది చివర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది.

మరోవైపు ఈ వ్యవహారం వెలుగులోకి రాగానే ఈ ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు యూఎస్ వెళ్లిపోయారు. దీంతో ఆ అంశంలో మిగిలిన అధికారుల ప్రమేయాన్ని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఈ విధంగా వ్యవహరించామని సిట్ అధికారుల ఎదుట వారు స్పష్టం చేశారు.

దీంతో యూఎస్‌లోని ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించే ప్రయత్నం చేశారు. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలతో ఆయన హైదరాబాద్ తిరిగి వచ్చి, సిట్ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సిట్ అధికారుల విచారణలో తొలుత ఆయన ప్రశ్నలను దాట వేసినట్లు సమాచారం. అనంతరం వరుసగా జరిగిన విచారణలో ఆయన నుంచి సిట్ అధికారులు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది

# ఈనెల 18 నుండి 23 వరకు వైభవంగా ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

బద్వేలు బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు ఫైర్ ఆఫీస్ వెనుక వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయస్వామి దేవాలయం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 18,వ తారీకు బుధవారం నుండి 23,వ తారీకు సోమవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు వల్లనీ కొండు వెంకటరమణ, అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, గౌరవ సలహాదారులు సీనియర్ అడ్వకేట్ జి, త్రివిక్రమ్ సింగ్, సెక్రటరీ గొడిశిపాటి అంకయ్య, వల్లంకొండు శివకుమార్, మెంటా వెంకట నాగేంద్ర, సల్ల గొలుసుల శ్రీనివాసులు, ఆలయ అర్చకులు నడిగట్ల వీరేశాచార్యులు తోపాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 18,వ తారీఖు బుధవారం సాయంత్రం విశ్వకేశాన ఆరాధన పుణ్యాహ వచనం రక్షాబంధనం మృత్సం గ్రహణం యాగశాల ప్రవేశం అంకురార్పణ గరుడ పట ఆదివాసము తీర్థప్రసాద వినియోగం అలాగే గురువారం ధ్వజారోహణం దేవతాహ్వానము మహా కుంభ ఆరాధన చతుస్థానార్చన తీర్థప్రసాద వినియోగమని సంతాన ప్రాప్తి కొరకు గరుడ ప్రసాదం అనంతరం సాయంత్రం శేష వాహన లో స్వామివారు భక్తులకు దర్శనం కలదు, అలాగే శుక్రవారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీనారాయణ హోమం వేద స్వస్తి సాయంత్రం హనుమాన్ వాహనం పైన భక్తులకు దర్శనం, అలాగే 21వ తారీకు శనివారం ఉదయం 9 గంటల నుండి అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం కార్యక్రమం కలదు, అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం తదుపరి సాయంత్రం గరుడవాహన సేవలో పురవీధులలో భక్తులకు స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు, స్వామివారి గ్రామోత్సవం వెంబడి వల్లేరవారి పల్లెకు చెందిన శ్రీకృష్ణ కోలాటం మాస్టర్ వెంకీ వారి బృందంకి కోలాటం కలదు, ఆదివారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీ హయగ్రీవ హోమము వేద స్వస్తి సాయంత్రం తిరుచ్చి వాహన సేవలు భక్తులకు స్వామివారి దర్శనం 23 సోమవారం ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజారోహణం, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ మరియు వైభవంగా స్వామి వారికి పుష్పయాగం మహాదాశీర్వచనం కలదు, కావున స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామి వారి కార్యక్రమాలు తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు తెలియజేయడమైనది

# ఈ నెల 19న స్టేట్ గెస్ట్ హౌస్ లో "పాత్రికేయులకు యోగా శిక్షణ"..

## పాత్రికేయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప(



బ్రహ్మంగారిమఠం) కడప లోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఈ నెల 19వ తేదీన ప్రత్యేకించి ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై .. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు పాల్గొని పాత్రికేయుల యోగ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చెయ్యాలి



సిద్దిపేట భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చెయ్యాలనిజిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. బుదవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని తడకపల్లి గ్రామపంచాయతీలో నూతన అర్ ఓ అర్ చట్టం-భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

రేవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర భూమి పూర్తి వివరాలతో విలేజ్ ప్రొఫైల్ తయారు చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిరణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర విజయవంతం చేయాలి

## డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు యోగాంధ్ర 2025 విజయవంతం చేయాలని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు ఈనెల 21వ తేదీ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని నిపుణుల పర్యవేక్షణలో భారీ స్థాయిలో నిర్వహించాలని ఆయన కోరారు యోగ కోసం అందరికీ అనువైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని కోరారు యోగ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని సూర్యనారాయణ రెడ్డి అన్నారు ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 21వ తేదీ విశాఖపట్నం వస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు కాగా రాష్ట్ర రాజకీయాల గురించి ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి జీరో సిట్లు వస్తాయన్నారు కేవలం ఉనికి కోసం జగన్మోహన్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు 2024 ఎన్నికల్లో వైసిపి పార్టీకి 11 సీట్లు మాత్రమే వచ్చాయని 2029 ఎన్నికల్లో అవి కూడా రావన్నారు కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు అమలు చేస్తుంటే వైసిపి నాయకులకు నిద్ర రావడం లేదన్నారు ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తున్న విషయాన్ని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గుర్తు చేశారు

# బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

## ఫేక్ కాల్ అని నిర్ధారించిన అధికారులు

సికింద్రాబాద్.. బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో బేగంపేట పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే బాంబు డాగ్ స్క్వాడ్ తో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. గుర్తుతెలియని ఆగంతకుడు ఫోన్ కాల్, ఈ మెయిల్ చేసి బాంబు పెట్టినట్లు బెదిరించడంతో పోలీసులు హుటాహుటిన బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.విమానాశ్రయ ప్రాంగణంతోపాటు లోపల తనిఖీలు చేపట్టారు. బాంబు పెట్టారన్న సమాచారం రావడంతో సిబ్బంది అత్యవసర పరిస్థితులలో ఉండే డిజాస్టర్ సిబ్బంది కూడా విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం విమానాశ్రయంలో ఎయిర్పోర్ట్ అథారిటీ చెందిన ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం జరిగింది

# ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మంత్రి లోకేష్ భేటీ

న్యూఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కర్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కర్ వాకబు చేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు. ఈనెల 21వతేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కర్ అన్నారు. ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఏపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా రేషన్ డీలర్ల ప్రెసిడెంట్ ఆధ్వర్యంలోఉచిత కంటి పరీక్షలు.

కాకినాడ సిటీ జూన్ 18 కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక జగన్నాధపురం మేకావారి వీధి నందు అరుణ నేత్రాలయ కాకినాడ వారి నిర్వహణలో ఉచిత కంటి పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు శ్రీ సీతారామాలయం ప్రాంగణము, మేకావారి వీధి, జగన్నాధపురం, నందు ఉచిత కంటి శిబిరం డాక్టర్ టి అరుణ , దుర్గాదేవి, డి రమేష్ నాయుడు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించినారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లారి యూనియన్ అధ్యక్షుడు దుగ్గన బాబ్జీ ,వరదా దొరబాబు జనసేన కాకినాడ సిటీ సెక్రటరీ మరియు కాకినాడ జిల్లా రేషన్ డీలర్ల ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు.

ఈ శిబిరము నందు ఉచితంగా కంటి పరీక్షలు,అవసరమైనవారికి కళ్ళజోళ్ళు తక్కువ ధరకు ఇచ్చినారు. కళ్ళజోడు కొరకు అడ్వాన్స్ కూడా కట్టించుకున్నారు.తలనొప్పి, చత్వారము మొదలగువాటికి కంటి పరీక్షలు చేయబడినివి.40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొనుట చాలా అవసరము.అని అరుణ నేత్రాలయ వారు తెలిపారు.ఈ సదావకాశాన్ని మేకావారి వీధి ప్రజలు సద్వినియోగం చేసుకోన్నారని పేర్కొన్నారు.ఉచిత కంటి శుక్లం ఆపరేషన్లు చేయించబడుననీ,ఈ శిబిరం నందు బి.పి., షుగర్ పరీక్షలు కూడా చేసి తగు సూచనలు చేయబడినదనీ శిబిరం నిర్వహించు దాతలు సహకారంతో సీతారామాలయం ప్రాంగణము మేకావారి వీధి, జగన్నాధపురం, కాకినాడ.నందు ఉచిత కంటి పరీక్షలు జరిగినవననీ సుమారు 300 మంది ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారని వరదా దొరబాబు జనసేన కాకినాడ సిటీ సెక్రటరీ మరియు కాకినాడ జిల్లా రేషన్ డీలర్ల ప్రెసిడెంట్ పత్రిక పూర్వకంగా మాట్లాడుతూ తెలిపారు. శిరీష మాట్లాడుతూ వరద దొరబాబు 23వ వార్డులో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి ప్రజలు వైద్య నిమిత్తం సుమారుగా 300 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు ఈ కూటమి ప్రభుత్వంలో వరద దొరబాబు గారి ఆధ్వర్యంలో జరగాలని మాట్లాడుతూ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దారపు శిరీషా జనసేన వీర మహిళా,గబ్బర్ టి.డి.పీ. సీనియర్ నాయకులు , పూర్ణ టిడిపి ఇన్చార్జ్ 23వ వార్డు, అనిల్ కుమార్ జనసేన నాయకుడు, బండి నరేంద్ర, సిహెచ్ శ్రీరామచంద్రమూర్తి 23వ వార్డు ఇంచార్జ్ జనసేన నాయకుడు, కే కాశీ విశ్వనాథం, బిజెపి నాయకులు శాఖ వెంకట్ ,గుబ్బల బుజ్జి, కృష్ణ ,అద్దంకి వీరబాబు రూరల్ తూరంగి నాయకులు, మద్దు శ్రీనివాస్ టీడీపీ రూరల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్ట్ ట్యాగ్ పై కేంద్రం సంచలన నిర్ణయం..

## రూ.3వేలకే ఏడాది పాటు ట్రిప్స్

కేంద్ర రోడ్డు రవాణా అండ్ హైవేల మంత్రిత్వ శాఖ ఫాస్టాగ్ పై కీలక ప్రకటన చేసింది. కేంద్ర ప్రకటించిన వార్షిక పాస్ ప్రజలపై భారాన్ని తగ్గించటంతో పాటు వారికి వేగవంతమైన, సులభతరమైన ప్రయాణాన్ని అందిస్తుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన ఎక్స్ పోస్టులో స్పష్టం చేశారు. ఆగస్టు 15, 2025 నుంచి వార్షికంగా ఫాస్టాగ్ పాస్ కోసం రూ.3వేలు చెల్లిస్తే 200 ట్రిప్స్ ప్రయాణించవచ్చని గడ్కరీ వెల్లడించారు. ఫాస్టాగ్ నాన్ కమర్షియల్ వానహాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు కేంద్ర మంత్రి. దీని కింద జీపులు, కార్లు, వ్యాన్ల యజమానులు తమ ప్రయాణాల కోసం వార్షిక పాస్ సౌకర్యాన్ని తక్కువ ఖర్చులో వినియోగించుకోవచ్చు. దీని వ్యాలిడిటీ కొన్నప్పటి నుంచి ఏడాది లేదా 200 ట్రిప్స్ ఏది ముందుగా పూర్తయితే దానిని రవాణా శాఖ పరిగణలోకి తీసుకుంటుందని గడ్కరీ చెప్పారు.

# అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం

## లగచర్ల రైతులకు బేడీలు వేసినట్టే.. రాజోలి రైతులకు కూడా సంకెళ్లు

మహబూబ్నగర్ జూన్ 18అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంది. లగచర్ల రైతులకు బేడీలు వేసినట్టే.. రాజోలి రైతులకు కూడా సంకెళ్లు వేశారు. రైతన్నల పట్ల రేవంత్ సర్కార్ క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. మహబూబ్నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు రైతులకు బేడీలు వేసి తరలించారు. ఈ దృశ్యాలు మీడియాకు చిక్కాయి. ప్రస్తుతం ఆ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పోలీసుల తీరును ఎండగడుతున్నారు ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు.పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన 12 మంది అన్నదాతలపై పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్కు తరలించిన విషయం తెలిసిందే. ఇవాళ రిమాండ్ ముగియడంతో.. వారిని మహబూబ్నగర్ కోర్టు నుంచి అలంపూర్ కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు తీసుకెళ్లారు. అయితే రాజోలి రైతులకు సంకెళ్లు వేసి అలంపూర్ కోర్టులో హాజరు పరచడం.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నేరస్తుల లాగా రైతులకు బేడీలు వేసి కోర్టులో హాజరుపరచడాన్ని అన్నదాతలు తప్పుబడుతున్నారు.ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లిన 12మంది రైతులకు నిన్ననే బెయిల్ మంజూరైంది. జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయొద్దని పోరాటం చేసిన ఘటనలో 12 మంది రైతులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 4న జైలుకెళ్లిన వీరికి 14 రోజుల తర్వాత కండీషన్ బెయిల్ మంజూరైంది. బెయిల్ వచ్చాక కూడా రైతులకు బేడీలు వేయడం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ నేతలు మండి పడుతున్నారు.

## బద్దలైన అగ్నిపర్వతం.. 11 కి.మీ పైకి ఎగిసిపడిన బూడిద

బాలి ఇండోనేషియాలోని అగ్నిపర్వతం మౌంట్ లెవోటోబి బద్దలైంది. దీంతో సముద్రమట్టం నుంచి 11 కిమీ పైకి బూడిద, రాతి శకలాలు ఎగిసిపడ్డాయి. ముందు జాగ్రత్తగా అధికారులు 8 కిమీ పరిధిలోని ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని వెల్లడించారు. మరోవైపు భారీగా లావా ఎగిసిపడే అవకాశం ఉందని హెచ్చరించారు. మే నెలలోనూ ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది.

# ఈ నెల 21న జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

### ప్రతి కుటుంబం యోగాతో ఆరోగ్య భాగ్యాన్ని పొందండి

### గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలి

### ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరూ యోగాంధ్ర లో భాగస్వామ్యం కావాలి

### జిల్లా లో 5,750 మంది శిక్షకుల ద్వారా 5.60 లక్షల మందికి శిక్షణ

### ఇప్పటి వరకు జిల్లా లో 9 లక్షల పైగా యోగాంధ్ర యాప్ లో పేర్ల నమోదు.

### ఈ నెల 20న అన్నిచోట్లా మాక్ డ్రిల్ నిర్వహించాలి జిల్లా కలెక్టర్

కడప (బ్రహ్మంగారిమఠం) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని సభా భవన్ లో 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 21 న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందనన్నారు. ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ విశిష్టతను ప్రజలకు చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యత గా తీసుకొని నిర్వహించడం జరుగు తోందనన్నారు.జిల్లా లో యోగా మాసోత్సవాల్లో భాగంగా ఇది వరకే అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, పర్యాటక కేంద్రాలైన ఒంటిమిట్ట,సిద్ధవటం శిల్పారామం లలో కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ నెల 18న గండి కోట పర్యాటక ప్రాంతంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 5 వేల నుండి 6 వేల మందితో యోగా నిర్వహించడం జరుగు తోందన్నారు.

జిల్లా వ్యాప్తంగా 5,750 మంది యోగా శిక్షకుల ద్వారా ఇప్పటివరకు 5 లక్షల 60 వేల మందికి యోగ పై శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందనన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని వర్గాల ప్రజల నుండి యోగ పై ఆసక్తి ఉన్నవారు దాదాపు తొమ్మిది లక్షల మంది వరకు వారి వారి పేర్లను యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా జూన్ 21వ తేదీన.. విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు పాల్గొననున్నారన్నారు. జిల్లా లో ఈనెల 21న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగాంధ్ర కార్యక్రమాలను ఉదయం ఏడు గంటలకల్లా కచ్చితంగా ప్రారంభించి 8 గంటలలోపు పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు యోగ విశిష్టతను వివరించే యోగా గురువులచే పలు రకాల ప్రసంగాలు తదితర కార్యక్రమాలను ఉదయం 8 గంటల లోపే పూర్తి చేయాలన్నారు. ప్రతి పౌరుడు వారి ఆరోగ్య సంరక్షణకు వారి కుటుంబంతో సహా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం తో పాటు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ట్రేడ్ అసోసియేషన్లు భాగస్వామ్యంఅయ్యేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నారు.

జిల్లా కేంద్రం కడప నగరానికి సంబంధించి.. ప్రధాన వేదికగా వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా నగరంలోని మున్సిపల్ మైదానం, ఆర్ట్స్ కళాశాల మైదానం, మరికొన్ని ప్రధాన రహదారుల్లో నిర్వహించాలని, అలాగే అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో, ప్రధాన పట్టణాల్లోని ప్రధాన ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలీసు వారు ప్రధాన కూడలి లలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ యోగా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించే యోగా కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రత్యేకించి వైద్యశాఖ నుండి వైద్యుల నుండి ఏఎన్ఎంల వరకు అలాగే ఐసిడిఎస్, డిఆర్డీఏ, మెప్మా, శాఖల వారీగా వారి పరిధిలో ఉన్న వారితో యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులతో పాటు వారి సిబ్బంది కూడా యోగ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచే దిశగా మీడియా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ రాష్ట్రంలో భారీ వర్షాలు.. 22 మంది మృతి



గాంధీనగర్ జూన్ 18 గుజరాత్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కాలువలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కుండపోత వర్షాలు, వరదలతో రాష్ట్రవ్యాప్తంగా గత 48 గంటల్లోనే 22 మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలకు సంబంధించిన వివిధ సంఘటనలలో 18 మంది చనిపోయారు. బుధవారం బోటాడ్ జిల్లాలో తొమ్మిది మంది ప్రయాణికులతో వెళ్తున్న ఎకో కారు నదిలో కొట్టుకుపోవడంతో నలుగురు మరణించగా.. ముగ్గురు గల్లంతయ్యారని జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఔఆఖీఈ) అధికారి తెలిపారు. ఇద్దరు ప్రయాణికులను రక్షించామని.. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఆయన చెప్పారు.సౌరాష్ట్ర, సమీప ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా భారీగా వరదలు సంభవించాయి. వరదల్లో పలువురు నివాసితులు కొట్టుకుపోతున్నట్లు దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈక్రమంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్తగా గుజరాత్లోని భావ్నగర్ జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

# భూటకపు ఎన్కౌంటర్లతో మోడికి ఘనస్వాగతమా?

### ఈ నెల 21 న విశాఖ లో జరిగే యోగానీద్రా కార్యక్రమానికి ప్రదాని నరేంద్రమోదీ విచ్చేస్తున్న క్రమంలో చంద్రబాబు కుట్రలో బాగమే జరిగిన మారేడు మిల్లీ అడవిలో రాజకీయ హత్యలు

### సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్.

హైదరాబాద్ జూన్ 18 మోడీ యోగాంధ్రా కార్యక్రమానికి విచ్చేస్తున్న క్రమంలో, ఆయన మెప్పుకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ, అల్లూరి జిల్లా రంపా చోడవరం, మారేడు మిల్లీ, అడవిలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో బాగమే చంద్రబాబు జరిపిన రాజకీయ హత్యలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ స్పష్టం చేశారు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుధవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో ప్రకటించారు. దీనిపై హైకోర్టు ప్రదాన న్యామూర్తిచే విచారణ జరిపించాలని మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.గత నెలా ఇదే ప్రాంతంలో ఎన్కౌంటర్ పేరుతో ఇద్దర్ని కాల్చి చంపారని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు ఏజెంట్, పారిశ్రామిక వెతలకు నమ్మిన ఏజెంట్ మరియు ఆపరేషన్ కాగార్ ను ప్రవేశ పెట్టి వేలాది మందిని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హతమార్చిన మోడీకి అతి సన్నితుడు ఆయిన చంద్రబాబు ఈనెల 21 న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగేంద్ర కారేక్రమానికి ముఖ్య అతిదిగా వస్తున్న మోడీకి రక్తపు ఏరులతో ఘనస్వాగతం పలికిన చంద్రబాబు ప్రజా అక్షత్రంలో నిలువవలసి ఉంటుందని హెచ్చరించారు.మన్యం అడవులను దోచుకునేందుకు ఈ ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల మౌలిక సమస్యలను పక్కదారి పట్టించే అసమర్థ ప్రభుత్వల విధానాలను ఎండగట్టారు. పౌర ప్రజాస్వామిక హక్కులలో బాగంగా పేదల పక్షాన పోరాడే సంస్థలను అన్ని రకాల హింసలకు గురిచేస్తూ, బూటకపు ఎన్కౌంటర్ పేర్లతో కాల్చి చంపుతున్నారని మండిపడ్డారు.ఈ దళారి దోపిడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాల ద్వారా కలసి పోరాడాల్సిన అవసరాన్ని నొక్కి వ్యాఖ్యానించారు.

## వేములవాడలో 4 వ రోజు కొనసాగుతున్న కూల్చివేతలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మూల వాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం వరకు నాలుగవ రోజు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి.

కోర్టు స్టే లో ఉన్న భవనాలను కాకుండా ఇప్పటికే సుమారు 200 నిర్మాణాలను తొలగించిన అధికారులు. రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న 144వ సెక్షన్. రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన శిధిలాలను, మట్టి దిబ్బలను తొలగిస్తున్న సిబ్బంది.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పర్యవేక్షణలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు.

ఇప్పటికే 170 మందికి పైగా భూ నిర్వాసితులు నష్టపరిహారం చెక్కులు తీసుకున్నరు.

## 19 న గుట్టలో రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగులు సమావేశం

### × ఉద్యోగుల కీలక సమస్యలపై చర్చ

### × జేఏసీ చైర్మన్ గజవెల్లి రమేష్ బాబు వెల్లడి

యాదగిరిగుట్ట, జూన్ 18 ఈ నెల 19 వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు యాదగిరిగుట్ట లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పాత గోవుశాల లో గల ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసి చైర్మన్ గజవెల్లి రమేష్ బాబు తెలిపారు. బదిలీలు, బదిలీలపై వెళ్లిన వారి సమస్యలు, ఎదురవుతున్న అనారోగ్య సమస్యలు, త్వరలో పదవీ విరమణ చేయనున్న వారి సమస్యల వంటి అంశాలను చర్చించి తీర్మానాలు చేస్తామని రమేష్ బాబు తెలిపారు.యాదగిరిగుట్ట, వేముల వాడ, భద్రాచలం, కొండగట్టు, కొమురవెల్లి, బాసర దేవస్థాన ఉద్యోగుల ( మతపర , మినిస్టీరియల్, నాల్గవ తరగతి సిబ్బంది) జేఏసి సమావేశానికి భారీ సంఖ్యలో ఉద్యోగులు హాజరవుతారని రమేశ్ బాబు తెలిపారు. ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ తో సహా రాష్ట్ర నాయకులు పాల్గొంటారని గజవెల్లి రమేష్ బాబు వివరించారు.

## నిజ్జర్ హత్యతో మళ్లీ బలపడుతున్న భారత్–కెనడా మధ్య సంబంధాలు

న్యూ డిల్లీ జూన్ 18 నిజ్జర్ హత్యతో దెబ్బతిన్న భారత్–కెనడా మధ్య సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇటీవలే జరిగిన కెనడా ఎన్నికల్లో అధికార మార్పు జరగడం.. తాజాగా ప్రధాని మోదీ కెనడా పర్యటనతో మొత్తం మారిపోయింది. ట్రూడో పాలనలో తెగిపోయిన సంబంధాలు ఇప్పుడు మళ్లీ బలపడుతున్నాయి.రెండు దేశాల మధ్య పూర్తి దౌత్య సేవలను తిరిగి ఇరు దేశాలూ తాజాగా అంగీకారానికి వచ్చాయి. కెనడాలో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ తో మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలపై ఇరువురూ చర్చించారు. ఈ సందర్భంగా దౌత్యవేతలను తిరిగి నియమించడంపై ఏకాభిప్రాయం కుదిరింది. ఇరుదేశాల పౌరులు, వ్యాపారాలకు సాధారణ సేవలను పునరుద్ధరించే లక్ష్యంతో కొత్త హై కమిషనర్లను నియమించడానికి అంగీకరించినట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ తెలిపారు. ఈ సమావేశం ముఖ్యమైనదని భావిస్తున్నానని అన్నారు.

## రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించండి

### కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ తో లోకేష్ భేటీ

న్యూఢిల్లీ: పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలకు లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఏపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటిలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఏపీకి వస్తున్నాను. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే
క్షేత్ర స్థాయిలో పర్యటించి
ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు మోడీజీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేష్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై పోరుకు బీఆర్ఎస్ రెడీ

### రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్న గులాబీ పార్టీ

### భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ సారథ్యంలో త్వరలో బీఆర్ఎస్ ఉన్నత స్థాయి సమావేశం

కాళేశ్వరంపై నిర్లక్ష్యం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల తో పాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అలసత్వం, ప్రాజెక్టుల నిర్వహణ వైఫల్యంపై ప్రధానంగా చర్చ

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు.

రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపద్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు.

## బ్రహ్మోస్ ఏరోస్ఊస్ ను విస్తరించండి

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను మరింతగా విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు అనుకూలమైన ప్రాంతంగా ముఖ్యమంత్రి వివరించారు.

బ్రహ్మోస్ మిస్సైల్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ, సీఈఓ డాక్టర్ జైతీర్థ్ ఆర్. జోషి , బ్రహ్మోస్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్ , డీఆర్డీఎల్ జీఏ శ్రీనివాస మూర్తి గారితో పాటు పలువురు ముఖ్యమంత్రి ని కలిశారు.

దేశంలో తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమైన ప్రదేశమని ముఖ్యమంత్రి గారు ఆ ప్రతినిధి బృందానికి వివరిస్తూ, బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ కోసం తెలంగాణ, హైదరాబాద్ను ఎంచుకోవాలని కోరారు. అందుకు ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది.

## కడప రైతుల ఇరుకారు పంట కలను సాకారం చేసేందుకు ప్రయత్నాలు

### ముమ్మరం చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..

### ముఖ్యమంత్రి నీ కలసి 36 కోట్ల మంజూరుకు వినతి

### సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )కడప జిల్లా రైతులకు రెండు కార్లు పంటలు పండే కలను సాకారం చేసేందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టారు ఇందులో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి మైదుకూరు నియోజకవర్గం లోని పలు సమస్యల పట్ల అలాగే అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులకు 36 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోరగా అందుకు ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

రైతు బాంధవుడు రైతు పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ పట్టు వదల నీ విక్రమార్కుల్లా దూసుకెళుతున్నాడు అనడంలో అతిశయోక్తి లేదు.అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సందర్శన అనంతరం రెండు రోజులకే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సీఎం చంద్రబాబును కలిసి వినతి పత్రము అందించడం నియోజకవర్గం లోని నవోదయ పాఠశాల తో పాటు పలు ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది అంతేకాకుండా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తయితే కడప జిల్లాలోని కేసీ కెనాల్ కింద 92,000 ఎకరాల ఆయకట్టుకు తాగునీరు సాగునీరు అందుతుందని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలుస్తుంది.అయితే గతంలో సీఎం చంద్రబాబు మైదుకూరు వచ్చినప్పుడు రాజోలి ఆనకట్ట నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన విషయం ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే గుర్తు గుర్తు చేసినట్లు తెలుస్తోంది రాజోలు అన కట్ట పూర్తి చేయాలంటే 1300 కోట్ల రూపాయల వ్యయం కావాల్సి ఉంటుందని ఎమ్మెల్యే చెప్పినట్లు వినిపిస్తోంది.

రాజోలి నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారని ఆయన దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది అయితే రాజోలు ఆనకట్టను పూర్తి చేయడం చాలా వ్యయంతో కూడుకున్న పని అని ఆర్థికంగా భారంతో కూడిన పని కాబట్టి రాజోలుకు ప్రత్యామ్నాయంగా పరిష్కారంలో భాగంగా అలగనూరు రిజర్వాయర్ ను గుర్తించామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకున్నారు తద్వారా2.965 టిఎంసిల సామర్థ్యం గల అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వైఎస్ఆర్ కడప జిల్లాకు త్రాగు,సాగునీరును అందిస్తుందని తెలిపారన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటి నిల్వ చేయడానికి మాత్రమే ఉపయోగపడే ప్రాజెక్ట్ అని 2019లో భారీ వర్షాల కారణంగా కట్ట తెగి తీవ్ర నష్టం వాటిల్లడంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు మధ్యలో పూర్తిగా ఆగిపోయిందన్నారు.ఈ రిజర్వాయర్ మరమ్మతులు పూర్తయితే మైదుకూరు నియోజ కవర్గం మరియు కడప జిల్లాలో 92 వేల ఎకరాల ఆయకట్టు ఇరుకారు పండించేందుకు అవకాశం ఉంటుందనిముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయినట్లుతెలుస్తోంది.తద్వారా రైతులకు సంవత్సరానికి ?250 కోట్ల రూపాయల లాభం వచ్చే అవకాశం ఉందన్నారునీటిపారుదల శాఖకు 36 కోట్ల రూపాయలతో మరమ్మత్తు అంచనా తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు.నిధులు మంజూరు చేసి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తయ్యాలా ఆదేశాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు గారిని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కోరినట్లు తెలిసింది.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నకిలీ పట్టాలు పోలీసుల అదుపులో నలుగురు

సికింద్రాబాద్.. గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపును కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం పక్కదారి పట్టించి నకిలీ పట్టాలు సృష్టించి అమ్మేందుకు ప్రయత్నించి అడ్డంగా బుక్కయ్యారు. రెండు పడక గదుల ఇల్లు ఇప్పిస్తామని సొంత బంధువులనే మోసం చేసిన ముఠాను ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ బండ్లగూడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు.నలుగురు వ్యక్తుల ముఠాను అరెస్టు చేసి వారి నుండి 5 లక్షల 50 వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, 6 స్టాంపులు, 11 పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ డిసిపి సుధేంద్ర తెలిపారు.30 మందిని మోసగించి 42 లక్షల వరకు డబ్బులు వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

సొంత కుటుంబీకులు,బంధువులకు తక్కువ ధరకే రెండు పడక గదుల ఇళ్లను ఇప్పిస్తామని నమ్మించి నకిలీ పట్టాలను సృష్టించి మోసం చేశారు.పిక్ సార్ట్ యాప్ ద్వారా నకిలీ ఇళ్ల పట్టాలను తయారుచేసిన ముఠా సభ్యులు 11 మందికి పట్టాలను అందజేశారు. బండ్లగూడ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అహ్మద్, అంజాద్, కౌసర్ అలీ, రాజశేఖర్ లు ఒక ముఠాగా ఏర్పడి రెండు పడక గదుల ఇల్లు ఇప్పిస్తామని బంధువులకు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. తక్కువ ధరకే రెండు పడక గదుల ఇల్లు వస్తున్నాయన్న ఆశతో వారి బంధువులతో పాటు మరికొంతమంది బండ్లగూడలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల కోసం ఒక్కొక్కరి నుండి 1,50,000 రూపాయల నుండి 2 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. బండ్లగూడ లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను చూపించి ఇక్కడే నివాసం ఉండే విధంగా కేటాయింపులు జరిపి పట్టాలను అందజేస్తామని చెప్పి వారి నుండి డబ్బులు తీసుకుని నకిలీ పట్టాలను ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రెవెన్యూ అధికారుల స్టాంపులు సంతకాలను సైతం ఫోర్జరీ చేసి పట్టాలను పిక్ సార్ట్ యాప్ ఉపయోగించి సృష్టించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వారి బంధువులను నమ్మించే ప్రయత్నంలో భాగంగా బండ్లగూడలో నిర్మించిన ఇళ్లను కూడా వారికి చూపించినట్లు పోలీసులు పేర్కొన్నారు. రెండు పడక గదుల ఇల్లు వచ్చాయని నమ్మిన వాళ్లు అక్కడికి వెళ్లి ఆరా తీయగా నకిలీ పట్టాలని సృష్టించి మోసం చేసినట్లు బాధితులు గ్రహించి మంగళహాట్ బండ్లగూడ తదితర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ పోలీసుల సహకారంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## నేనూ ట్యాపింగ్ బాధితురాలినే..

### ఫోన్ ట్యాపింగ్ పై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక కామెంట్స్




అమరావతి ;తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ పై ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక కామెంట్స్ చేశారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని ఆమె చెప్పారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు.. సుప్రీం ఆదేశాల మేరకు భారత్ కు వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు ఆయనను మూడుసార్లు విచారించిన అధికారులు.. ఈ కేసులో దూకుడు పెంచారు. మరోసారి ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు వంటి వారిని మళ్లీ విచారిస్తూ కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ పై స్పందించారు.బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ నిజమేనని చెప్పారు. "బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్నా? ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమే. నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గర వాళ్ల ఫోన్‌లు ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తా. ఫోన్ ట్యాపింగ్‌పై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు విచారణ వేగవంతం చేయాలి. తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్, జగన్ సంబంధం ముందు.. రక్తసంబంధం కూడా చిన్నబోయింది" అని షర్మిల పేర్కొన్నారు.

## భూ నిర్వాసితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

నల్గొండ దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. "ఏకేబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు" భూనిర్వాసితులకు, "పెండ్లిపాకల ఓపెన్ కెనాల్" భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను లబ్ధిదారులకు అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు.ఏకేబీఆర్ ప్రాజెక్టు.. ఏఎంఆర్పీ ఎస్ఎల్బీసీ కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామానికి చెందిన రైతులు ఏకేబీఆర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన 12మందికి గాను 68లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేసారు.అదేవిధంగా పిఏ పల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన రైతులు ఏఎంఆర్ ఎస్ఎల్ బీసీ అ కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన 45 మందికి గాను 11.6 కోట్ల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేసారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పిఏ పల్లి, గుడిపల్లి మండలం సస్యశ్యామలం అవుతాయని తెలిపారు.రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు.

## సర్వే నంబరుల సవరణ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 జూన్ 2025** హైడ్రా మరియు హెచ్.ఎం.డి.ఏ వారు చేపట్టిన మణికొండ మునిసిపాలిటి పుప్పాలగూడ పరిధి లోని ముష్కిన్ చెరువు అభివృద్ధి పనులు కేవలం సర్వే నెంబర్ 258, 259 మరియు 260 లకే పరిమిత మైనదని జతచేసిన మ్యాప్ ద్వారా తెలియడమైనది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన మాదిరి ఇతర సర్వే నెంబర్ 376, 255, 257 లకు సంబంధం లేదని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తెలియ జేసినారు.

## తొలకరి కంటె తొందరగా రైతు భరోస

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 18:**తొలకరి కంటె తొందరగా రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు.

బుధవారం రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4291 మంది రైతుల ఖాతాల్లో 2.57 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రెవెన్యూ,సదస్సులో రైతులకు

## భూ సమస్యల పరిష్కారం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 18 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల పరిధిలో గల కేరూరు, గ్రామంలో ఉప తాసిల్దార్ చంద్రశేఖర్, భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రైతుల వద్ద నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది, రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా కూడా, రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు తీసుకొని, వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు, భూ భారతి ద్వారా రైతులకు ఎక్కడా కూడా, అవకతవకలు జరగకుండా ఈ చట్టం పనిచేస్తుందని అన్నారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భూసమస్యలు ఏవైనా పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ పాపయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు కార్తీక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవీన్ కుమార్,పిఎసిఎస్, చైర్మన్ వినోద్ గౌడ్, కార్యకర్తలు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు....

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 18:** కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులకు బోధించారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా జిల్లాలోని బాచుపల్లి, బౌరంపేట్ లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు నేరుగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ స్కూల్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కలెక్టరుకు బదులిస్తూ స్కూల్ లో స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎగుడుదిగుడుగా ఉన్న గ్రౌండును లెవల్ చేయించాలని అడిగారు. విద్యార్థులు అడిగిన అంశాలను తప్పకుండా పూర్తి చేస్తామని కలెక్టరు తెలిపారు. స్కూలుకు అవసరమైన అంశాలతో నివేదిక తయారు చేసి తనకు అందించాలని స్కూలు ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. గతంలోనే అదనపు గదుల కొరకు నివేదిక పంపామని ప్రిన్సిపల్ తెలుపగా మళ్లీ నోటు పెట్టండి అవసరమైన వసతులను కల్పిస్తామని కలెక్టరు తెలిపారు.

## జోగిపేటలో 12 గంటల వరకు పూర్తిస్థాయిలో

## వ్యాపార సంస్థలు బంద్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్19 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట ప్రముఖ వ్యాపార కేంద్రంలో, గత కొన్ని సంవత్సరాలుగా రాజస్థాన్ కు చెందిన వ్యాపారులు, దుకాణాలు పెట్టడం వల్ల, ఇక్కడి నుండి వారిని, తరలించాలని, మంగళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు, జోగిపేట, పట్టణంలోని అన్ని రకాల వ్యాపార సంస్థలను మూసివేశారు, స్థానికేతరులు రావడం వల్ల, దుకాణాల హద్దెలు, విపరీతంగా పెరిగాయని, జాతీయ రహదారి ఏర్పడడం వల్ల, జోగిపేట, పట్టణంలోకి, పలు గ్రామాలకు చెందిన ప్రజలు, రాకుండా నేరుగా వెళ్లడం వల్ల, వ్యాపారం పూర్తిస్థాయిలో తగ్గిపోయిందని, వారిని ఇక్కడ నుండి తరలించాలని, జోగిపేట ఆర్డీవో కు,మున్సిపల్ కమిషనర్ కు, స్థానిక తహసిల్దార్ కు , జోగిపేట పోలీస్ స్టేషన్లో, వినతి పత్రాలు అందజేసి,వ్యాపార సంస్థలు మూసివేశారు, వ్యాపారస్తులు క్లాక్ టవర్ నుంచి ర్యాలీ తీయడానికి పోలీసుల, అనుమతి కోరగా, వారు నిరాకరించడంతో, శాంతియుతంగా బందు నిర్వహించినట్లు వ్యాపారులు తెలిపారు.....

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

### భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 18:**భూ భారతి సంబందించిన సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం తీసుకవచ్చిందని, ఈ ప్రక్రియలో లైసెన్స్ సర్వేయర్లు కీలక పాత్రవహిస్తారని అదనపు కలెక్టర్ విజేయేందర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని శామీర్ పేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్ల కు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై అనుభవం కలిగిన నిపుణులైన వారిచే శిక్షణా కార్యక్రమాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. సైసెన్స్ సర్వేయర్లు భూ భారతి చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లైసెన్స్ సర్వేయర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతలు 45 రోజులు పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సర్వేయర్లు లు శ్రద్ధగా విని, శిక్షణను సద్వినియోగం పర్చుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులలో మీ మీ నైపుణ్యాన్ని పెంపొందించుకొని భూ భారతి చట్టం అమలులో మీ సేవలను అందించాలన్నారు. భూ భారతి చట్టం అమలులో మీ సేవల ద్వారా ప్రజల, రైతుల సమస్యలను తొలగించడంలో ముందుండి అంకితభావంతో పని చేయాలన్నారు. మీరు చేసే పనులతో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి రెడ్డి, డిఐఓ బలరాం,సైసెన్స్ సర్వయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం నేపధ్యంలో దాడి

సంగారెడ్డి బీడీఎల్ బానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలిమెల గ్రామానికి చెందిన యాదయ్య భార్య అరుణ (32) రుద్రారం గ్రామంలోని తన పుట్టింటికి వెళ్ళింది. రుద్రారం గ్రామంలో అరుణకు శ్రీనివాస్(34) అనే వ్యక్తి తో పరిచయం ఏర్పడింది. వ్యవహారం శ్రీనివాస్ భార్యకు తెలియడంతో వెలిమలలో వున్న అరుణ ఇంటికి వెళ్లి బెదిరించింది. దీంతో అరుణ పటాన్ చెరు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడంతో పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచర్చారు. కౌన్సెలింగ్ అనంతరం శ్రీనివాస్ , అరుణ ను వెలిమెల గ్రామానికి తీసుకొని వెళ్లాడు. వారిని అక్కడ ఉన్న ఆలయం వద్ద అశోక్, వినయ్, రజిని లు పై విచక్షణంగా కరళతో దాడి చేశారు. గాయపడిన వారిని పటాన్ చెరు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్.హెచ్.జి ఉత్పత్తుల అమ్మకాలు ప్రారంభం





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 18:**మున్సిపల్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ ఆవరణలో మెప్మా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాలను మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెప్మా స్వయం సహాయక సంఘాలు స్వయంగా తయారు చేసినటువంటి దేశీ నెయ్యి, పచ్చళ్ళు, స్వీట్స్, బుట్టలు, మగ్గం వర్క్ మెటీరియల్, గోవుపేడతో చేసిన ఉత్పత్తులు, వేస్ట్ మెటీరియల్ తో చేసిన ఉత్పత్తులు, వెదురు బుట్టలు, వైరు బుట్టలను అమ్మకాలు చేపట్టారు. ఈ కార్యమానికి పట్టణంలో ఉన్న బ్యాంకు మేనేజర్లు హాజరై భవిష్యత్తులో వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్ మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, మెప్మా టి.ఎం.సి ఏనుగు రఘురాం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోపికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజు, జూనియర్ అసిస్టెంట్ వసంత్, రాజ్ కుమార్, వార్డ్ ఆఫీసర్స్ మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డికి ఘన సన్మానం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 18:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం జరగనున్న కార్యవర్గ సమావేశం పర్యటనలో భాగంగా పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు మహంత్ అర్జున్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక టోల్ గేట్ ఆయనను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తు యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసర్ల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి, శ్రీరామోజు సాయి తేజ, నరేంద్ర, శ్రావణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 18:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరి, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం, అంతాయపల్లి ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయంలో, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవితో కలిసి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ఉమా గౌరి జూన్ 21, 2025న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాలలో విస్తృతంగా నిర్వహించాలని,

మరియు యోగా యొక్క ప్రయోజనాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత వైద్య అధికారులు మరియు సిబ్బందికి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో., జిల్లా ఆయుష్ కార్యక్రమ పరివీక్షకులు డా శ్రీవల్లి, ఆయుర్వేద సీనియర్ వైద్య అధికారి డా జంగయ్య,ఆయుర్వేద వైద్య అధికారి డా శ్రీదేవి,ఆయుర్వేద ఫార్మసిస్ట్ భిక్షపతి,డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వాతి పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 18 :** భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఉత్కూర్ చౌరస్తాలోని ప్రభుత్వ భవనంలో తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి,వెంకట్రావుపేట గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్,ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి,మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో



పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు,రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉటుందని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినీ,విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలని తెలిపారు. పాఠశాలలో తరగతి గదులు,వంటశాల, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని,విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటితో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారని,ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని,వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో జగన్ టూర్ రచ్చ

గుంటూరు బుధవారం సత్తెనపల్లి నియోజకవర్గంలో జగన్ పర్యటన వివాదస్పదమయింది. జగన్ కాన్వాయ్ ను అడ్డుకునేందుకు సత్తెనపల్లి టీడీపీ నేతలు సిద్ధమయ్యారు. అమరావతి ద్రోహి అంటూ ఫ్లెక్సీలతో నిరసనకు దిగారు. గత ఏడాది మృతి చెందిన రెంటపాళ్ల మాజీ ఉప సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. అధినేత పర్యటన కు వైకాపా భారీగా కార్యకర్తలను సమీకరించింది. జగన్ 30 కార్లతో బయల్దేరారు, అయితే పోలీసులు మూడు కార్లకు మాత్రమే అనుమతిచ్చారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. రెంటపాళ్లలోకి జగన్ తో పాటు కొద్ది మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. ముందస్తు చర్యల్లో భాగంగా రెంటపాళ్లలో భారీగా పోలీసులు మోహరించారు.

# రైతు భరోసా కొరకు దరఖాస్తుల స్వీకరణ జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 18 :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకం కొరకు అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.రైతు భరోసా వానాకాలం -2025 కొరకు 5 జూన్ 2025 నాటికి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ వానాకాలం రైతు భరోసాలో నమోదు చేసుకునేందుకు అర్హులు అని,గత సంవత్సరం దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఇందు కొరకుదరఖాస్తు ఫారం,పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు ప్రతులతో ఆయా గ్రామాలకు సంబంధించిన, వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు వేదికలో సంప్రదించి ఈ నెల 20వ తేదీలోగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్ష 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1లక్ష 37 వేల 604 మంది రైతులకు సంబంధించిన142 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని,1లక్ష 13 వేల 886 మంది రైతుల ఖాతాలలో 86 కోట్ల 42 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల రైతులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రైతుభరోసా పథకం ఫలాలు పొందాలని తెలిపారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిలో పేరు కోసం మాత్రమే తహతహ.

ముందుగా గజానికి నిర్వాసితులకు ఎంత ఇస్తున్నారో చెప్పండి.

వేములవాడ పట్టణ అభివృద్ధికి వ్యతిరేకం కాదు, నిర్వాసితులకు న్యాయం చేయండి.

పశుగ్రాసం లేకనే కోడెల మృత్యువాత.

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ రాజన్న ఆలయం ముందు 80 ఫీట్ల రోడ్డు విస్తరణలో నిర్వాసితులకు న్యాయం చేయడంలో వేములవాడ స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోయిన నిర్వాసితులకు గజానికి గతంలో బద్ది పోచమ్మ ఆలయ విస్తరణలో భాగంగా 30,000/- రూపాయలు చెల్లించామని, ప్రస్తుతం కూడా అదే విధంగా నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధిలో పేరు కోసం మాత్రమే స్థానిక ఎమ్మెల్యే తహతహలాడుతున్నారని, భూ నిర్వాసితులకు న్యాయం చేయడంలో మాత్రం విఫలమవుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో రాజన్న ఆలయ అభివృద్ధికి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుడితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రమే కొనసాగిస్తుంది అన్నారు. దాని ఫలితం మాత్రం బిఆర్ఎస్ పార్టీకే చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాజన్నకు ఎంతో ప్రీతికరమైనటువంటి కోడెలు ప్రస్తుతం పశుగ్రాసం లేకనే మృత్యువాత పడుతున్నాయని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. కోడెలను రైతులకు పంపిణీ చేసిన తర్వాత కూడా ఇప్పటికీ గోశాలలో కోడెలు మృత్యువాత పడుతున్నట్లు వస్తున్న వార్తలపై ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేకు అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ముందుగా నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పోలాస నరేందర్, నిమ్మ శెట్టి విజయ్, కుమ్మరి శ్రీనివాస్, కొండ కనకయ్య, గుడిసె సదానందం, కందుల క్రాంతి కుమార్, నరాల శేఖర్, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అంజద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ రూరల్ సిఐపై చర్యలు తీసుకోవాలి

తనకు న్యాయం చేస్తానని నమ్మించి లక్షరూపాయలు దండుకున్న సిఐ

తన పేరిట ఐదు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయాలంటూ బెదిరిస్తున్న సిఐ గాంధీ నాయక్

ప్రాణ హాని ఉందని బాధితుడు రవీందర్ రెడ్డి రాష్ట్ర మానవహక్కుల కమిషన్ లో పిర్యాదు




కోర్టు ఆదేశాలను ధిక్కారించి.. కూదారు బకు వత్తాసు పలుకుతూ తనకు న్యాయం చేస్తానని నమ్మించి లక్ష రూపాయలు దండుకున్న మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ ఇన్ని క్టర్ గాంధీ నాయక్

తన ప్రత్యర్థుల నుంచి భారీ ఎత్తున నగదు తీస కుని.. తనను మోసగించడమే కాకుండా అక్రమంగా పలు సెక్షన్ల కింద కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు వట్టిపల్లి రవీందర్ రెడ్డి

గాంధీ నాయక్ తన పేరిట ఐదు ఎకరాల భూమి రెజ ్ రెజిస్ట్రేషన్ చేయనం మీకు కక్ష గట్టి తనను చూసనికంగా, శారీరకంగా వేధించడమే కాకుం నా ఆయననల్ల ప్రాణహాని ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నాంపల్లిలోని రాష్ట్ర మానవ హక్కుల కమిష ్ ఆశ్రయించాడు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమ గోడును వెళ్లబోసుకున్నాడు. గాంధీ నాయక్ అసాంఘిక శక్తులతో కుమ్మక్కై తను తీవ్ర స్థాయిలో టెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. కనాడా రూపాయలు

తెలంగాణ మాస హక్కుల కమీషన్

రులతో లాలూచి పడ్డాడు. తనపై పోలీస్ ఉన్నతాధికారులు, కోర్టులు, మాసదేహ క్కుల కమిషన్, రాజకీయ%దీ% నాయకులకు ఫిర్యాదులు. చేసిన తన తలపై వెంట్రుక కూడా పీకలేదంటూ మూల్ చేస్తున్నాటిని బాధితుడు వాబోయాడు. మహబూబ్నగర్ మండలం ఎదిరే గ్రామ శివారులో సర్వే నెంబర్ 2:36, 236 మొత్తం 13 ఎకరాలు 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. కొందరు తన స్థలాల్లోకి దొడబడి జేసీబీ మిషిన్లు, బుల్డోజర్లు, ట్రాక్టర్లతో పథకం ప్రకారం.. స్థలాన్ని కబ్జా చేసేందుకు తాను 20 ఏళ్ల క్రితం పాలిన ఫెన్సింగ్ వైర్లు, కడ్డీలను కొని గించారు. కరెంట్ పోబ్స, వైర్లను ధ్వంసం చేసి దగ్గర్లో అడవుల్లో పదే శాడు. గత మార్చి 11న రాత్రి వేళ తన భూమిలో కబ్జాదారులు విధ్వం

ని దిగారు. విషయాన్ని సీఐ గాంధీ నాయక్కు ఫిర్యాదు చేశాను. తనకు న్యాయం చేస్తానని నమ్మించి లక్షరూపాయలు దండు కున్నాడని బాధితుడు రవీందర్ రెడ్డి ఆరోపించారు. అంతే కాకుండా నాయర్ తన భూమిలో ఐదు ఎకరాల రిజి స్ట్రేషన్ చేయనుని బలవంతం చేశారు. తన ప్రత్యర్థులను పిలిచి వారినుంచి లక్షలు తీసుకున్నాడు. తన భూమిని సీలకి రాసివ్వలేదని ఆగ్రహానికిగురై తనపై పలు సెక్షన కింద క్రిమినల్ కేసులు నమోదు చేశారని ఆయన వివరించారు. కబ్జా దారులకు పూర్తిగా మద్దతుగా నిలిచి తనను గాంధీ నాయక్ పట్టు రకాల వేధిస్తూ బెదిరిస్తున్నాడని, తనను భౌతికంగా లేకుండా చేస్తానని హెచ్చ దిస్తున్నాడని రవీందర్ రెడ్డి వాపోయాడు. తన భూమికి సంబంధించి ధృవపత్రాలను హైకోర్టుకు సమర్పించగా. తనకు స్టేటస్ ఉత్తర్వు లో ఇచ్చిందని వెల్లడించారు. కోర్టు ఆదేశాలను నీట గాంధీనాయక్ చిన్మ దిస్తూ గూండాయిజానికి దిగుతున్నాడని ఉన స్థాయిలో ఆరోపిం చాడు.. ఆయన హెచ్చరికల భయంతో తాను రహస్యంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని డిందని వాపోయారు. గాంధీ నాయర్ నిర్వాకాలు, రౌడీ యిజం, బెదిరింపుల విషయాన్ని తీవ్రంగా పరిగణించి చట్టరీత్యా చర్య లకు ఉపక్రమించాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి, పోలీస్ ఉన్నతాధి కారులకు వినతి పత్రాలు ఇచ్చారు.

# వేములవాడ పట్టణంలో పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి, బి ఆర్ ఎస్ వి.

## పట్టణంలో మల్లారం రోడ్డులో గల పాఠశాలపై ఎంఈఓ కు ఫిర్యాదు, పోతు అనిల్ కుమార్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ నాయకులు పోతూ అనిల్ కుమార్ వేములవాడ పట్టణంలోని మల్లారం చౌరస్తాలో గల కొన్ని పాఠశాలలు పర్మిషన్ లేకుండా నడుపుతున్నారని వేములవాడ మండల విద్యాధికారి బన్నాజీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో మల్లారం చౌరస్తాలోని కొన్ని పాఠశాలలు పర్మిషన్ లేకుండా విద్యార్థులను అడ్మిషన్ చేసుకొని వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న, అట్టి పాఠశాలలను సీజ్ చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తూ, పుస్తకాలు అమ్ముతూ విద్య మాఫియా చేస్తున్నారని, పర్మిషన్ లేకున్న పాఠశాల పేరుతో బోర్డులు పెట్టి నడిపిస్తుంటే మండల విద్యాధికారి ( ఎం ఈ ఓ ) కు కనిపిస్తలేదని వేములవాడ పట్టణ నడిబొడ్డున కొన్ని పాఠశాలలు డిజిటల్, ప్లే స్కూల్స్ అని పేరు పెట్టుకుని, లక్షలు వసూలు చేస్తున్నాయని, విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల విద్యా అర్హతలు పాఠశాలలలో బోర్డులు పెట్టేలా ఎం ఈ ఓ చర్యలు తీసుకోవాలని, పట్టణంలోని ప్రతి ప్రైవేటు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మౌలిక వసతులు లేని పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్, ఎండి పర్వేజ్ , రాకేష్, శివలు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## తప్పు చేయకుంటే విచారణకు ఎందుకు భయం. తప్పు చేసిన వారికి రాచమర్యాదలా. పైకి మేకపోతు గాంబీర్యం, లోపల వణుకు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో మరింత వేడెక్కిన విషయం, ఈ ఫార్ములా రేస్ కేసు, ఈ వ్యవహారంలో బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన " లొట్ట పీసు కేసు " వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ నాయకులు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ పై నిప్పులు చెరిగారు.

తప్పు చేయకుంటే విచారణకు ఎందుకు భయం –?.

ఆది శ్రీనివాస్ వ్యాఖ్యల ప్రకారం తప్పు చేయనప్పుడు అరెస్టుకు ఎందుకు భయపడుతున్నారని ఆయన కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన గట్టి తీర్పుతో కల్వకుంట్ల కుటుంబం ఫామ్ హౌస్ కే పరిమితమైందని, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు కూడా వరుస కేసులతో ప్రజాసేవను పట్టించుకోవడంలేదని ఆది శ్రీనివాస్ ఆరోపించారు.

రాచ మర్యాదలు తప్పు చేసిన వారికే నా.

ఏసీబీ విచారణకు హాజరై బయటకు వచ్చిన కేటీఆర్, వెంటనే బాణా సంచాలు కాల్చడం, పూలమాలలు వేసి స్వాగతం పలకడం చూడగానే చలించిపోయాం. ఇది ప్రజాస్వామ్యానికి కళంకం. తప్పు చేసిన వారికి రాచ మర్యాదలు ఎందుకు? ఇది చట్టాల మీద గౌరవం లేకపోవడం మాత్రమే కాదు ప్రజలను మూరు?లుగా భావించే ధోరణి. ప్రజలు ఇప్పుడు విజ్ఞత కలిగిన వారు. మీ కుట్రాలను తేలికగా పసిగట్టగలుగుతున్నారు. అరెస్టు చేయనందుకే ఈ సంబరాలు చేసుకుంటున్నారా? అని ఆది శ్రీనివాస్ నిలదీశారు. తప్పు చేసిన వారికి రాచ మర్యాదలు దక్కుతున్నాయని, బావ, బావమరుదులు ఆ లింగనాలు చేసుకుంటున్నారు అంటూ వ్యంగ్యాస్త్రాలు స్పందించారు.

మీదికి మేకపోతు గాంభీర్యం, లోపల వణుకు.

ఫార్ములా ఈ రేస్ కేసును తేలిక చేసి మాట్లాడిన కేటీఆర్, పైకి మేకపోతు గాంబిర్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ, లోపల మాత్రం భయంతో వణికిపోతున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇది రాజ్యాంగ పరిరక్షణ వ్యవస్థను నమ్మిన మనస్తత్వానికి నిదర్శనం అన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎంపిటిసి పార్థివ దేహానికి నివాళులర్పించిన కేటీఆర్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రతినిధి, తంగళ్ళపల్లి,( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకుషాపూర్ బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ కుంటయ్య ఆత్మహత్య చేసుకోగా కుంటయ్య పార్థివ దేహానికి ఘనంగా నివాళు లు అర్పించిన బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని రకాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని ధైర్యం చెప్పిన కేటీఆర్.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నేను ఏసీబీ విచారణలో ఉంటే నాకు ధైర్యం చెప్పాడని, కానీ ఏమైందో తెలియదు రాత్రికి రాత్రే కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన తెలిపారు.

ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వివాహాలు, వారికి ఉన్న అన్ని సమస్యలు నేను చూసుకుంటాను అని కుంటయ్య కుటుంబానికి భరోసా ఇచ్చిన కేటీఆర్.

# స్మశాన వాటిక పరిశుభ్రతపై విఫలమైన గ్రామ కార్యదర్శి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజా బలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్న పేట గ్రామపంచాయతీ పరిధిలో గల స్మశాన వాటిక పరిస్థితి పూర్తి అద్వాన స్థితికి చేరుకుంది. స్మశాన వాటికను పట్టించుకోవలసిన గ్రామపంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విఫలమైనరు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని వారు చనిపోయిన సందర్భంలో వారిని దహనం చేయడానికి సదుద్దేశంతో స్మశాన వాటికలు నిర్మాణం చేయడం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చి 18 నెలలు కావస్తున్న గ్రామాలలో ఉన్న స్మశాన వాటిక ల మీద, అధికార యంత్రాంగం దృష్టి పెట్టడం లేదని, కొన్ని లక్షల రూపాయలతో నిర్మాణం చేసి భూమిలేని పేద ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా స్మశాన వాటికలు నిర్మిస్తే, వాటిని పరిశుభ్రంగా ఉంచవలసిన గ్రామపంచాయతీ అధికార యంత్రాంగం బోయినపల్లి మండలం లో పూర్తిగా విఫలమైనారని, ఇప్పటికైనా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం, గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి కార్యదర్శుల మీద చర్యలు తీసుకొని స్మశాన వాటికల మీద, వాటి పరిశుభ్రత మీద, నిఘ పెట్టాలని మండల పేద ప్రజల పక్షాన మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా ఈ పాలకులకు, ప్రభుత్వ అధికార యంత్రంగానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.



# 5 సంవత్సరాల విరామం తర్వాత కైలాష్ మానసరోవర్ యాత్రను ప్రారంభించిన సదరన్ ట్రావెల్స్




న్యూఢిల్లీ, 17 జూన్ 2025 - భారతీయ పర్యాటక రంగంలో నమ్మకం మరియు శ్రేష్ఠతకు పర్యాయపదంగా ఉన్న సదరన్ ట్రావెల్స్, ఐదు సంవత్సరాల సస్పెన్షన్ తర్వాత 2025 లో కైలాస మానసరోవర్ యాత్రను భారతీయ యాత్రికుల కోసం అధికారికంగా తిరిగి ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. COVID-19 మహమ్మారి మరియు భారతదేశం మరియు చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా 2020 లో తీర్థయాత్ర నిలిపివేయబడింది. జనవరి 2025 లో భారతదేశం మరియు చైనా మధ్య దౌత్యపరమైన ఒప్పందాల తర్వాత, రెండు దేశాలు 2025 వేసవిలో యాత్రను తిరిగి ప్రారంభించాలని అంగీకరించాయి. కైలాస మానసరోవర్ యాత్ర ప్రపంచంలోనే అత్యంత ఆధ్యాత్మికంగా ముఖ్యమైన తీర్థయాత్రలలో ఒకటి. ఈ జాగ్రత్తగా నిర్వహించబడిన ఆధ్యాత్మిక ప్రయాణం శివుని నివాసానికి మరపురాని అనుభవాన్ని ఇస్తుంది, ఇది భూమ్మీద మరియు హెలికాప్టర్ పర్యటన ఎంపికలను అందిస్తుంది.కైలాష్ మానసరోవర్ కోసం సదరన్ ట్రావెల్స్ 3 ప్యాకేజీలను ప్రారంభించింది. ఖాట్మండు నుండి 14 రోజుల ఓవర్ల్యాండ్ ప్యాకేజీ, ఖాట్మండు నుండి హెలికాప్టర్తో 12 రోజుల ప్యాకేజీ, లక్నో నుండి హెలికాప్టర్తో 10 రోజుల ప్యాకేజీ. ఖాట్మండు, కైరోంగ్, సాగా, మానసరోవర్ సరస్సు, డార్చెన్, దిరాఫుక్, జుతుల్ఫుక్ మరియు తిరిగి వంటి పవిత్ర స్థలాలను కవర్ చేస్తూ ఆధ్యాత్మిక మేల్కొలుపు మరియు సురక్షితమైన ప్రయాణాన్ని పరిపూర్ణంగా అందించడానికి ప్రయాణ ప్రణాళిక రూపొందించబడింది. మతపరమైన మరియు విశ్రాంతి పర్యటనలను నిర్వహించడంలో దశాబ్దాల నైపుణ్యంతో, సదరన్ ట్రావెల్స్ ప్రయాణాన్ని సజావుగా మరియు ఆధ్యాత్మికంగా సుసంపన్నం చేయడానికి అసాధారణమైన సేవ, అనుభవజ్ఞులైన గైడ్లు, వైద్య సహాయం మరియు అన్నీ కలిసిన ప్యాకేజీలను నిర్ధారిస్తుంది.

సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణ మోహన్ ఆలపాటి మాట్లాడుతూ,

"భారతదేశం అంతటా వేలాది మంది భక్తులకు కైలాస మానసరోవర్ యాత్రను అందుబాటులోకి తీసుకురావడం మాకు గౌరవంగా ఉంది. ఇది కేవలం ఒక పర్యటన మాత్రమే కాదుబీ ఇది ఒక పరివర్తన కలిగించే అనుభవం. భద్రత, సౌకర్యం మరియు భక్తి ప్రధానాంశంగా, మా సమర్పణ దాని వివరణాత్మక ప్రణాళిక మరియు అంకితభావంతో కూడిన సేవకు నిలుస్తుంది. లక్షలాది మంది యాత్రికులు కైలాస పర్భాత్ పవిత్ర దర్శనం పొందడానికి చైనా ప్రభుత్వంతో మధ్యవర్తిత్వం వహించడం ద్వారా సహాయం చేసినందుకు భారత ప్రభుత్వానికి కూడా మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము. యాత్ర పునఃప్రారంభం ప్రయాణాన్ని సులభతరం చేయడంలో పాల్గొన్న స్థానిక సమాజాలపై సానుకూల ఆర్థిక మరియు సామాజిక ప్రభావాన్ని చూపుతుందని కూడా భావిస్తున్నారు."

ప్యాకేజీలోని ముఖ్యాంశాలు:

ప్రయాణం అంతా సౌకర్యవంతమైన వసతి మరియు రవాణా

శిక్షణ పొందిన సహాయక సిబ్బంది మరియు వైద్య బృందంతో పాటు

శాఖాహార భోజనం మరియు రోజువారీ ఆధ్యాత్మిక సెషన్లు

అనుమతి సహాయం మరియు ఇబ్బంది లేని డాక్యుమెంటేషన్

యాత్రికులకు సౌకర్యవంతమైన %జువీ×% ఎంపికలు

ఈ కొత్త చేరికతో, సదరన్ ట్రావెల్స్ ప్రముఖ టూర్ ఆపరేటర్గా తన స్థానాన్ని పునరుద్ఘాటించింది. బుకింగ్లు ఇప్పుడు తెరిచి ఉన్నాయి మరియు పరిమిత స్లాట్లు మరియు అధిక డిమాండ్ కారణంగా ముందస్తు రిజిస్ట్రేషన్లను ప్రోత్సహించారు. అదనంగా, సదరన్ ట్రావెల్స్ అమర్నాథ్ యాత్రలో కూడా తమ సేవలను అప్గ్రేడ్ చేసింది. మరిన్ని వివరాలకు మరియు బుకింగ్ కోసం. , visit www.southerntravels.com Ph: 98480 23236

# రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

హైదరాబాద్ కొత్త గోశాల నిర్మించాలనే నిర్ణయం, తల్లి ఆవు గురించి ఆలోచించినందుకు రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవు గాని దుడలు గాని ఎద్దులు గాని ఇల్లీగల్ స్లేటర్ హౌస్ లో సంపుతున్నారు. దాని గురించి మీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ కొద్ది చెప్పాలి రేవంత్ రెడ్డి. మోడల్ గోశాలలు కడుతున్నారు చాలా మంచిది. గో రక్షణ గురించి ఒక గౌరక్షణా గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ తయారు చేయండి దాంట్లో ఒక మెంబర్గా మాకు కూడా పెట్టండని అన్నారు. దేశంలోని ముఖ్యమంత్రులందరిలో గోవులకు సేవ చేసే నిజమైన ముఖ్యమంత్రి ఎవరు అని మనం అడిగితే, గుర్తుకు వచ్చే రెండవ పేరు మీదే, మొదటి పేరు యోగి జీ మరియు రెండవ పేరు రేవంత్ రెడ్డి జీ. ఒక మంచి గుర్తింపు యావత్ భారత దేశంలో మీకు దొరుకుతుంది ఒకవేళ ఈ పనులు మీరు చేస్తే నని అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com